RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తులసి గోల్డ్ లోన్
ఫ్రాంచైజీ ఇవ్వబడును.
మీ సొంత బిజినెస్ కు అద్భుత అవకాశం
9247758597, 9666688146

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:151 THURSDAY, NOVEMBER 12, 2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :151 గురువారం, నవంబర్ 12, 2026 పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

యాసంగిలో తగ్గిన నీటి నిల్వలు

ఆరుతడి పంటల వైపే మొగ్గు చూపుతున్న రైతన్నలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: యాసంగిలో వరిసాగుపై తీవ్ర ప్రభావం ఆరుతడి పంటల వైపే ఆసక్తి చూపుతోన్న రైతన్నలు..!వరి సాగుకు తెలంగాణలో రైతుల నుంచి పెద్దగా ఆసక్తి కనబడటం లేదు. యాసంగిలో ఆరుతడి పంటల వైపే ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. ఎల్‌నినో ప్రభావంతో యాసంగిలో వరిసాగుపై తీవ్ర ప్రభావం పడుతోంది. వర్షాభావ పరిస్థితులు, జలాశయాల్లో అడుగంటిన నిల్వలు, భూగర్భ జలాల మిగతా2లో



ఐవీఎఫ్ సెంటర్ల ముసుగులో అండాల దందా: పేద మహిళలే లక్ష్యంగా అక్రమాలు, రంగాంలోకి దిగి ఉక్కుపాదం మోపిన పోలీసులు..!



తెలంగాణ పత్రిక ప్రతినిధి: సంతానలేమి కేంద్రాల (ఐఖీ) పేరుతో జరుగుతున్న ఘోర అక్రమాలపై పోలీసులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అమాయక మహిళలకు మంచి వేతనాలు ఇస్తామని ఆశచూపి, చట్టవిరుద్ధంగా వారి నుంచి అండాలను సేకరిస్తున్న ఒక పెద్ద నెట్‌వర్క్‌ను అధికారులు బహిర్గతం చేశారు. ఈ వ్యవహారంపై పక్కా సమాచారం అందుకున్న పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి, అక్రమ అండాల సేకరణ దందాను ఛేదించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మహిళల పరిస్థితిని మిగతా2లో



తెలంగాణ విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు: వచ్చే విద్యాసంవత్సరం నుంచి 12వ తరగతి వరకు నూతన విద్యా విధానం..

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్

విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా రాష్ట్రంలో విద్యా సంస్కరణలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. నర్సరీ నుంచి యూనివర్సిటీ వరకు నాణ్యమైన విద్యా బోధన ద్వారా, ఆధునిక ప్రపంచ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో విద్యా శాఖపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చే ఏడాది నుంచి 12వ తరగతి వరకు విధానాన్ని అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. నర్సరీ నుంచి 4వ తరగతి వరకు ప్రాథమిక విద్య, 5 నుంచి 8వ తరగతి వరకు సెకండరీ, 9 నుంచి 12వ తరగతి వరకు సీనియర్ సెకండరీ విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు. 12వ తరగతి వరకు విద్యార్థులను భాషా, సమాచార నైపుణ్యాలపై పూర్తి పట్టు సాధించేలా తీర్చిదిద్దాలన్నారు. 12వ తరగతి తర్వాత తమకు నచ్చిన సబ్జెక్టును ఎంచుకొని అందులో నిపుణులుగా మారేందుకు విద్యార్థులకు అవకాశం ఉండాలన్నారు. 10వ తరగతి తర్వాత ఎక్కువ మంది విద్యార్థులు చదువు మానేస్తున్నారని, అందులో అత్యధికులు బాలికలు, దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు చెందిన పిల్లలే ఉంటున్నారని అన్నారు. 12వ తరగతి వరకు కొనసాగింపు ఉన్న కేంద్రీయ, నవోదయ విద్యాలయాలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో డ్రాపౌట్స్ సంఖ్య చాలా తక్కువగా ఉంటోందన్నారు. మిగతా2లో

కేసీఆర్ తెచ్చిన ప్రగతిని కాంగ్రెస్ నాశనం చేస్తోంది



తెలంగాణ పత్రిక ప్రతినిధి: కృష్ణా, గోదావరి నీటిని ఏపీ ఎత్తిపోస్తుంటే తెలంగాణ ప్రభుత్వం చూస్తూ ఉందని నిర్మల్ రైతు గర్జన సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రైతు సంక్షేమం కన్నా రాజకీయమే ముఖ్యమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. నిర్మల్‌లో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన రైతు గర్జన మహాసభలో కేటీఆర్ ప్రసంగించారు. ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదని పాలకులు తెచ్చిన కరవని ఆరోపించారు. పట్టిసీమ దగ్గర ఏపీ నీళ్లు ఎత్తిపోస్తుంటే, కన్నెపల్లి దగ్గర రేవంత్ ఎందుకు ఎత్తిపోయడం లేదన్నారు. ఆంధ్రాకు నీళ్లు, తెలంగాణకు ఎక్కిళ్లు ఎందుకని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డికి రైతులు, నీళ్లపై పట్టింపు లేదన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ రైతుల కోసం కేసీఆర్ సదర్మాట్ డ్యాం కట్టినా కాంగ్రెస్‌కు, దాన్ని వినియోగించుకోవడం రావడం లేదని కేటీఆర్ విమర్శించారు. కాళేశ్వరం నుంచి నీళ్లు నిజాంసాగర్‌కు ఎత్తిపోస్తే, ఎల్‌నినో వచ్చినా ఇన్ని తిప్పలు వచ్చేవి కాదన్నారు. రైతుల కన్నీళ్ల కన్నా తన గడ్డంమీదే ముఖ్యమంత్రికి మిగతా2లో



తమ్మిడికుంట చెరువుకు పూర్వవైభవం: హైడ్రా చర్యలపై సినీ నటుడు నాగార్జున ప్రశంసలు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: హైదరాబాద్‌లో చెరువుల పునరుద్ధరణ, జలవనరుల పరిరక్షణకు ప్రజా ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున గారు ప్రశంసించారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో హైడ్రా పునరుద్ధరించిన తమ్మిడికుంట చెరువు ప్రారంభోత్సవంలో విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. హైడ్రా చర్యలను స్వాగతిస్తూ, తనకు సుపరిచిత మైన తమ్మిడికుంట మళ్లీ జీవం పోసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మూసీ పునరుజ్జీవనం కూడా విజయవంతం కావాలని, మూసీ రివర్ ఫ్రంట్ ప్రారంభోత్సవానికి కూడా హాజరవుతానని తెలిపారు



స్వచ్ఛ సర్వేక్షణ్‌లో తెలంగాణలోనే తొలి స్వచ్ఛ నగరంగా హైదరాబాద్ అధికారులను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..

తెలంగాణ పత్రిక ప్రతినిధి: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26లో తెలంగాణ రాష్ట్రంలో తొలి స్వచ్ఛ నగరంగా గుర్తింపు పొందిన సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు అధికారులకు అభినందనలు తెలిపారు.స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా కేంద్ర గృహనిర్మాణం, పట్టణాభివృద్ధి వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్‌లో హైదరాబాద్‌కు ఈ జాతీయ గుర్తింపు లభించింది. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణ, ఘన వ్యర్థాల శుద్ధి, మురుగునీటి నిర్వహణ, మిగతా2లో

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు ఎవరికి.?



రేవంత్ మనసులో ఏముంది? మూడు సీట్లు... వందలాది ఆశలు.!

తెలంగాణ రాజకీయంలో కాకరేపుతున్న నామినేటెడ్ స్థానాలు

తెలంగాణ పత్రిక రాజకీయ విశ్లేషణాత్మకమైన స్పెషల్ స్టోరీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ శాసనమండలిలో గవర్నర్ కోటాలోని మూడు స్థానాలు త్వరలో ఖాళీ కానున్నాయి. ప్రభుత్వం నామినేట్ చేసిన ముగ్గురు ఎమ్మెల్సీల పదవీకాలం నవంబర్ రెండో వారంలో ముగియ నుండటంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పేరుకు ఇవి గవర్నర్ నామినేషన్ ద్వారా భర్తీ అయ్యే సీట్లే అయినప్పటికీ, ఆచరణలో మాత్రం ముఖ్యమంత్రి నిర్ణయించే కీలక రాజకీయ ఎంపికలు. అందుకే ఈ మూడు స్థానాల కోసం కాంగ్రెస్ పార్టీలో తీవ్రస్థాయిలో పైరవీలు, కసరత్తులు జోరందుకున్నాయి. సామాజిక సమీకరణాలే కీలకంరాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిస్థితుల మిగతా2లో



నరకానికి నమూనాలాంటి వంటగదులు, ప్లేటు బిర్యానీలో రంగుల విషం తింటే ప్రాణాలు తీసే బిర్యానీ మాయాజాలం..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి:కృష్ణా, గోదావరి నీటిని ఏపీ ఎత్తిపోస్తుంటే తెలంగాణ ప్రభుత్వ ం చూస్తూ ఉందని నిర్మల్? రైతు గర్జన సభలో బీఆర్ఎస్? వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతు సంక్షేమం కన్నా రాజకీయమే ముఖ్యమైందని బీఆర్?ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్? విమర్శించారు. నిర్మల్?లో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన రైతు గర్జన మహాసభలో కేటీఆర్ ప్రసంగించారు. ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదని పాలకులు తెచ్చిన కరవని



ఎమ్మెల్సీ బరిలో వామపక్షాల చెరోదారి..!

కాంగ్రెస్‌కు మద్దతుపై తేల్చని సీపీఐ.. కొత్త ఫ్రంట్ వైపు ఇతర లెఫ్ట్ పార్టీల చూపు

డివైడ్ కానున్న గ్రాడ్యుయేట్ ఓట్లు.. కాంగ్రెస్ అభ్యర్థి విజయావకాశాలపై ఉత్కంఠ..

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్రంలో త్వరలో జరగనున్న పట్టభద్రుల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీల్లో ముందస్తు సమీకరణలు వేగవంతమయ్యాయి. ఈ ఎన్నికల్లో వామపక్షాల వైఖరి అత్యంత ఆసక్తికరంగా మారింది. గతంలో వలే ఈసారి వామపక్ష పార్టీలన్నీ ఒకే తాటిపైకి రాకుండా మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బాస్

కేసీఆర్ తెచ్చిన ప్రగతిని కాంగ్రెస్ నాశనం చేస్తోంది

ఎల్నినో గురించి సీఎం రైతులకు ధైర్యం చెప్పడం లేదని, కరోనా సమయంలో కేసీఆర్ అందరికీ అండగా నిలిచారని వ్యాఖ్యానించారు. ప్రజల దృష్టి మళ్లించేందుకే ఊళ్లో నాటకాలు వేయాలని ముఖ్య మంత్రి చెప్తున్నారని, నాటకాలు, ఉపన్యాసాలతో రైతు ల కడుపు నిండదన్నారు.

'కాంగ్రెస్ మూడేళ్ల పాలనలో నాలుగున్నర లక్షల కోట్ల అప్పు'

ఆదిలాబాద్ జిల్లాలోని గూడేలను కేసీఆర్ గ్రామపంచాయతీలు చేశారని కేటీఆర్ అన్నారు. ఆదిలాబాద్‌లోని 4.5 లక్షల ఎకరాలకు కేసీఆర్ పోడు పట్టాలిచ్చారన్నారు. తాము ప్రతి గ్రామానికో ట్రాక్టర్ కొనిస్తే, వాటికి డీజిల్ పోయడానికి కూడా కాంగ్రెస్‌కు చేతకావడం లేదన్నారు. మూడేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.4.5 లక్షల కోట్ల అప్పుచేసిందని ఆరోపించారు. అమ్మఒడి వాహనాలు, గర్భిణులు, బాలింతలకు ప్రసూతి సహాయం ఆపేశారని మండి పడ్డారు. అధికారంలోకి వస్తే విద్యా భరోసా ఇస్తామ ని, ఇప్పుడు రూ.12 వేల కోట్లు ఫీజు రియంబర్స్?మెంట్ బాకీలుపెట్టారని ఆరోపించారు.

మిగిలిన రైతు రుణమాఫీ పూర్తి చేయాలి

ఉద్యోగ ప్రకటనలు ఇవ్వకుండా, నిరుద్యోగ భృతి చెల్లించకుండా యువతను రేవంత్ ప్రభుత్వం ఆగం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు పీఆర్సీ, డీఏలు, రిటైర్డ్? ఉద్యోగుల పింఛన్లు ఇవ్వడం లేదని ఆరోపించారు. సంక్షేమాలన్నీ ఆపేశారని, ఆ డబ్బులన్నీ ఎక్కడికి వెళ్లాయని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్ మాయమైందని, కేసీఆర్ కిట్ ఆగమైందన్నారు. బ్యాంకు రుణాలు వెంటనే రీ షెడ్యూల్ చేయాలని సభా వేదికగా డిమాండ్?



చేస్తున్నట్లు తెలిపారు. మిగిలిన రైతు రుణమాఫీ కూడా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నిర్మల్?కు బీజేపీ ఎమ్మెల్యే ఏమీ చేయలేదని కేటీఆర్ ఆరోపించారు. మన్యం ప్రజలను అభివృద్ధి చేసేందు కు,కేసీఆర్? నిర్మల్?ను జిల్లా చేశారన్నారు. రాష్ట్రం లో 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలు, 8 ఎంపీలు అష్ట గ్రహాల్లా మారారని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు దొందూ దొందే అని ధ్వజమెత్తారు..

తెలంగాణ విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు

దేశంలో 18 రాష్ట్రాల్లో 12వ తరగతి వరకు విధానమే అమలు చేస్తున్నారని, విద్యార్థుల ప్రయోజ నాలే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. జూనియర్ కళాశాలల్లోని లెక్చరర్లు, బోధనేతర సిబ్బంది ఉద్యోగ, రిటైర్మెంట్ బెనిఫిట్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూల్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ అద్దె భవనాల్లో కొనసా గడానికి వీల్లేదని, అవసరమైన భవనాలను పూర్తి వసతులతో నిర్మించడానికి కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వాటి కోసం అవసర మైన నిధులు విడుదల చేస్తామన్నారు. యంగ్ ఇండి యా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణ పురోగతి పై ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సమీక్షించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, నిర్దేశిత సమయంలో నిర్మాణాలు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. క్యూర్ పరిధిలో నిర్మిస్తున్న స్కూళ్ల నిర్మాణ ప్రగతిపైనా సమీక్షించారు. ఆయా స్కూళ్ల నిర్మాణాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా ఎక్కడైనా నిర్మాణాలు చేపట్టాల్సి ఉంటే వెంటనే ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేసిన తర్వాత విద్యార్థుల నమోదు పెరగడంతో పాటు వాటిలో శిక్షణ పొందిన వారందరికీ ఉద్యోగాలు లభించాయని తెలిపారు. పాలిటెక్నిక్‌ల అప్‌డేట్‌కు అవసరమైన నిధుల విడుదలను వేగవంతం చేయాలని ఆదేశించారు. యూనివర్సిటీల్లో అసిస్టెంట్, అసోసియేట్, ఇతర ప్రొఫెసర్ల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. నియామక ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ఈ విషయం లో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, పి. సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మొలుగరం కుమార్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, విద్యా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో తెలంగాణలోనే తొలి స్వచ్ఛ నగరంగా హైదరాబాద్ అధికారులను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..

తెలంగాణ పత్రిక ప్రతినిధి: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26లో తెలంగాణ రాష్ట్రంలో తొలి స్వచ్ఛ నగరంగా గుర్తింపు పొందిన సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు అధికారులకు అభినందనలు తెలిపారు.స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా కేంద్ర గృహనిర్మాణం, పట్టణాభివృద్ధి వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్‌లో హైదరాబాద్‌కు ఈ జాతీయ గుర్తింపు లభించింది. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణ, ఘన వ్యర్థాల శుద్ధి, మురుగునీటి నిర్వహణ, పరిశుభ్రత, ప్రజల భాగస్వామ్యం వంటి ప్రధాన అంశాల ప్రాతిపదికన జీహెచ్ఎంసీ ఈ పురస్కారానికి ఎంపికైంది. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో గౌరవ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారి చేతుల మీదుగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ గారు, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ గారు పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి గారు వారికి సిటీగా, నెట్‌జీరో సిటీగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో వివిధ ప్రమాణాల ఆధారంగా హైదరాబాద్‌కు ఈ గుర్తింపు లభించడం నగరానికి, రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. ఈ పురస్కారం సాధించడంలో జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం అంకితభావంతో చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. వారి సమష్టి కృషికి లభించిన గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అభివర్ణించారు. హైదరాబాద్‌లో పారిశుద్ధ్య ప్రమాణాలను మరింత మెరుగుపరచడం, పట్టణ పరిశుభ్రతను పెంపొందించడం, పచ్చదనాన్ని విస్తరించడం ద్వారా నగరాన్ని పరిశుభ్రమైన, పర్యావరణహితమైన, సుస్థిర నగరంగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఈ గుర్తింపు మరింత ప్రోత్సాహాన్నిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు ఎవరికి.?

తెలంగాణ శాసనమండలిలో గవర్నర్ కోటాలోని మూడు స్థానాలు త్వరలో ఖాళీ కానున్నాయి. ప్రభుత్వం నామినేట్ చేసిన ముగ్గురు ఎమ్మెల్సీల పదవీకాలం నవంబర్ రెండో వారంలో ముగియనుం డటంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పేరుకు ఇవి గవర్నర్ నామినేషన్ ద్వారా భర్తీ అయ్యే సీట్లే అయినప్పటికీ, ఆచరణలో మాత్రం ముఖ్యమంత్రి నిర్ణయించే కీలక రాజకీయ ఎంపికలు. అందుకే ఈ మూడు స్థానాల కోసం కాంగ్రెస్ పార్టీలో తీవ్రస్థాయిలో పైరవీలు, కసరత్తులు జోరందు కున్నాయి.

సామాజిక సమీకరణాలే కీలకం

రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యం లో కులం, ప్రాతినిధ్యం ప్రాతిపదికన ఈ ఎంపికలు జరగనున్నాయి. ముగ్గురిలో ఒక సీటును పద్మశాలీ సామాజిక వర్గానికి ఇస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే హామీ ఇచ్చారు. టీపీసీసీ ముఅధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా కనీసం రెండు సీట్లు బీసీలకే కేటాయిస్తామని స్పష్టం చేశారు. మరొక సీటు ముదిరాజ్ వర్గానికి వెళ్లే అవకాశం ఉందనే సంకేతా లు వెలువడుతుండటంతో, ఇప్పుడు అందరి దృష్టి ఇంకా తేలని ఆ మూడో సీటుపైనే నెలకొంది.

రేసులో ప్రధాన నాయకులు

పద్మశాలీ కోటాలో గుడ్ల జ్యోతి కిరణ్ ఈరవత్రి అనిల్, సంగిశెట్టి జగదీశ్వరరావు, గూడూరు శ్రీనివాస్, పున్న కైలాశ్ నేత, జక్కని అనిత తదితర నేతల పేర్లు బలం గా వినిపిస్తున్నాయి. శాసనమండలిలో మొదటి మాది గ ప్రతినిధి అనే నినాదంతో మాదిగ సామాజిక వర్గానికి చెందిన నేతలు తమకు ప్రాతినిధ్యం కల్పిం చాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఇక కరీంనగర్ జిల్లా నుంచి మున్నూరుకాపు కోటాలో సత్తు మల్లేశం, ఎస్సీ కోటాలో ఆరెపల్లి మోహన్, బ్రాహ్మణ కోటాలో హర్కర వేణుగోపాలరావు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగి ంచిన తర్వాత మున్నూరుకాపు సామాజిక వర్గానికి సరైన ప్రాతినిధ్యం లేదనే అసంతృప్తి ఉండటంతో ఆ వర్గం ఈ సీటుపై ఆశలు పెట్టుకుంది.

రేవంత్ రాజకీయ లెక్కలు – వ్యూహాలు

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ల లెక్కింపు నేపథ్యంలో బీసీ వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి అత్యంత ఆవశ్యకంగా మారింది. పద్మశాలీలకు ముందే హామీ ఇవ్వడం కూడా ఈ వ్యూహంలో భాగమే. గ్రాడ్యుయేట్ స్థానాల్లో రెడ్డి నేతలు ఖరారైనట్లు ప్రచారం జరుగుతున్నందున, గవర్నర్ కోటాలో ఇతర బీసీ, ఎస్సీ, మైనారిటీ వర్గాలకు చోటు కల్పించడం పార్టీకి సులభమవుతుంది. గతంలో మాల వర్గానికి చెందిన అద్దంకి దయాకర్‌కు అవకాశం ఇచ్చినందున, ఈసారి మాదిగ వర్గానికి అవకాశం ఇవ్వాలనే డిమాండ్ పెరుగుతోంది. ఎస్సీ వర్గీకరణ అంశం తెరపైకి వచ్చిన నేపథ్యంలో ఇది అత్యంత సున్నితమైన అంశంగా మారింది. మరోవైపు యువతకు అవకాశాలు ఇవ్వాలని సీఎం భావిస్తుంటే, పదవుల కోసం సీనియర్లు గట్టి పోటీ ఇస్తున్నారు. పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవుల కోసం నిరీక్షిస్తున్న నేతలు కూడా ఇప్పుడు ఈ ఎమ్మెల్సీ సీట్లపై కన్నేశారు.

ఢిల్లీ ముద్ర తప్పనిసరి

కాంగ్రెస్ అధిష్ఠానంతో ఢిల్లీలో క్షుణ్ణంగా చర్చించిన తర్వాతే రేవంత్ రెడ్డి తుది జాబితాను ఖరారు చేస్తారని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. కాబట్టి ఇది కేవలం సీఎం ఒక్కరి నిర్ణయమే కాకుండా, అధిష్ఠానం అభిప్రాయం మరియు పార్టీలో ఆయనకున్న పట్టు ఆధారంగా రూపుదిద్దుకోనుంది.

గవర్నర్ ఆమోదం మరో కీలక ఘట్టం

రాష్ట్ర ప్రభుత్వం జాబితాను పంపినా, గవర్నర్ ఆమోదం ముద్ర వేయడం మరో ముఖ్యమైన అడ్డంకి. గతంలో నామినేటెడ్ ఎమ్మెల్సీల ప్రక్రియ రెండేళ్లకు పైగా వివాదాల్లో నలిగింది. ఇద్దరు ముఖ్యమంత్రులు, ముగ్గురు గవర్నర్ల కాలంలో నాన్చిన తర్వాత, ఎట్టకేలకు గత ఏప్రిల్‌లో అజారుద్దీన్, ప్రొఫెసర్ కోదండరామ్‌ల నియామకానికి ఆమోదం లభించింది. కాబట్టి ఈసారి పేర్లను ఎంపిక చేయడమే కాకుండా, రాజ్ భవన్ ఆమోదం పొందడం కూడా ప్రభుత్వానికి పెద్ద పరీక్షే. మొత్తం మూడు సీట్లలో ఒకటి పద్మశాలీలకు, మరొకటి బీసీ వర్గానికి దక్కడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. మిగిలిన మూడో సీటు ఎస్సీ, ఎస్టీ, బ్రాహ్మణ లేదా మైనారిటీ వర్గాల్లో ఎవరిని వరిస్తుందనేదే ఆసక్తికరంగా మారింది. అధికారిక ప్రకటన వచ్చే వరకు ఇవన్నీ ఊహాగానాలే అయినప్పటికీ... ఈ సీట్ల ఎంపిక రేవంత్ రెడ్డి సామాజిక న్యాయ వ్యూహానికి, పార్టీలో ఆయన నాయకత్వానికి మరియు రాజ్ భవన్‌తో ఉన్న సంబంధాలకు అసలైన పరీక్షగా నిలవనుంది..?

ఎమ్మెల్సీ బరిలో వామపక్షాల చెరోదారి..!

ఈ ఎన్నికల్లో వామపక్షాల వైఖరి అత్యంత ఆసక్తికరంగా మారింది. గతంలో వలే ఈసారి వామపక్ష పార్టీలన్నీ ఒకే తాటిపైకి రాకుండా 'ఎవరి దారి వారిదే' అన్నట్లుగా వ్యవహరిస్తుండటంతో అధికార కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో కలవరం మొదలైంది.

కాంగ్రెస్‌కు మద్దతుపై సీపీఐ మౌనం

కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చే అంశంపై సీపీఐ నాయకత్వం ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. క్షేత్రస్థాయిలో సీపీఐ వైఖరి కాంగ్రెస్‌కు సానుకూలంగానే ఉన్నప్పటికీ, నిర్ణయాన్ని ప్రకటించడంలో జరుగుతున్న ఆలస్యం రాజకీయ వర్గాల్లో పలు అనుమానాలకు తావిస్తోంది. గతం కంటే భిన్నంగా ఈసారి మద్దతు ఇచ్చే క్రమంలో సీపీఐ కొన్ని స్పష్టమైన హామీలను ఆశిస్తోందా? లేక అంతర్గత చర్చల వల్లనే ఆలస్యమవుతుందా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

కొత్త ఫ్రంట్ దిశగా ఇతర వామపక్షాలు:

మరోవైపు, సీపీఐ మినహా ఇతర వామపక్ష పార్టీలు సీపీఎం నేతృత్వంలో ప్రత్యేక ఫ్రంట్‌గా ఏర్పడి తమ స్వతంత్ర అభ్యర్థిని బరిలోకి దింపే ప్రయత్నాల్లో ఉన్నాయి. ఖిఖిక్కడ ఫ్రంట్‌లోని భాగస్వామ్య పార్టీల పేర్లు, అభ్యర్థి పేరు రాయాలిరి ఈ బహుముఖ పోటీ వల్ల ప్రధానంగా గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు పడాల్సిన వామపక్ష సానుభూతిపరుల ఓట్లు చీలిపోయే ప్రమాదం కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ప్రతి ఓటూ కీలకమే.. రంగంలోకి కాంగ్రెస్ పెద్దలు:

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో ప్రతి ఓటూ ఎంతో విలువైనది కావడంతో, వామపక్షాల మద్దతు ఏ వైపు మళ్లుతుందనేది తుది ఫలితాలను ప్రభావితం చేయనుంది. ఖిఖిక్కడ ఎన్నికల పోలింగ్ తేదీ, పోటీలో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థుల వివరాలు రాయాలిరి ఈ నేపథ్యంలో నష్ట నివారణ చర్యలు చేపట్టిన కాంగ్రెస్ అగ్రనేతలు, వామపక్ష నాయకులతో చర్చలు జరిపి మద్దతు కూడగట్టేందుకు తీవ్రంగా యత్నిస్తున్నారు. సీపీఐ నాయకత్వం రాబోయే రెండు మూడు రోజుల్లో తమ తుది నిర్ణయాన్ని వెల్లడించే అవకాశం ఉంది. అంశంపై రాజకీయ ఉత్కంఠ కొనసాగనుంది...

యాసంగిలో తగ్గిన నీటి నిల్వలు ఆరుతడి పంటల వైపే మొగ్గు చూపుతున్న రైతన్నలు..

జలాశయాల్లో అడుగంటిన నిల్వలు, భూగర్భ జలాల నీటిమట్టం తగ్గడం, విద్యుత్తు కొరత, దీనికి తోడు ఆయకట్టు కింద సాగు నీరు సరఫరా చేసే పరిస్థితులు కనిపించడం లేదంటూ ప్రభుత్వం చేస్తున్న ముందస్తు హెచ్చరికల నేపథ్యంలో సీజన్ ప్రారంభమై 10 రోజులు కావస్తున్నా రైతులు వరి సాగుకు ఏ మాత్రం మొగ్గు చూపడం లేదు. గతేడాది ఇదే సమయానికి లక్ష ఎకరాల్లో వరి సాగు ప్రారంభం కాగా, ఈసారి బోరుబావుల్లో నీటి సౌకర్యం ఉన్న చోట్ల పరిమిత విస్తీర్ణంలో మాత్రమే రైతులు వరి నాట్లు వేశారని, 1.70 లక్షల ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగు చేశారని తెలంగాణ వ్యవసాయ శాఖ వెల్లడించింది.మొత్తం సాగు విస్తీర్ణంలోనూ తగ్గుదల వర్షాభావ పరిస్థితులు మొత్తం సాగు విస్తీర్ణంపైనా తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయి. గతేడాది ఇదే సమయానికి 5.60 లక్షల ఎకరాల్లో వరిని సాగు చేయగా, వ్యవసాయ శాఖ నివేదిక ప్రకారమే ఈసారి 3.90 లక్షల ఎకరాలు తక్కువగా సాగైనట్లు లెక్కలు చెబుతున్నాయి. ఈ ఏడాది వానాకాలం సీజన్‌లో 8 శాతం మేరకు పంట విస్తీర్ణం తగ్గుదల కాగా, వరి విస్తీర్ణం ఏకంగా 18 శాతం వరకూ తగ్గింది.యాసంగి సీజన్?లోనూ అదే తీరు కన్పిస్తోంది. సాధారణంగా రైతులు అక్టోబర్ నెలాఖరు నుంచే వరినార్లు పోసి, నవంబర్ మొదటి వారం నుంచి నాట్లు వేయడం ప్రారంభిస్తారు. ఈసారి 10వ తేదీ మంగళవారం వరకు ఎక్కడా నాట్లు ఊసేలేదు. నిజామాబాద్?, మరికొన్ని జిల్లాల్లో ఇప్పుడిప్పుడే నార్లు పోస్తున్నారని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.నూనె గింజలు, పప్పుధాన్యాల వైపు మొగ్గు యాసంగిలో రైతులు ఎక్కువగా నూనె గింజలు, పప్పుధాన్యాలను సాగు చేయడానికే మొగ్గు చూపుతున్నారు. ఇప్పటి వరకు 66,532 ఎకరాల్లో నూనె గింజలు వేయగా, ఇందులో వేరుశనగ 63,306, కుసుమలు 2,373 ఎకరాల్లో సాగు అవుతున్నాయి. 57,337 ఎకరాల్లో పప్పు ధాన్యాలను వేశారు. ఇందులో శనగలు 42,366 ఎకరాలు, మినుములు 11,600, పెసలు 2,006 ఎకరాల్లో, కందులు, ఉలవలు, బెబ్బర్లు అక్కడక్కడా సాగవుతున్నాయి. మరో 21,044 ఎకరాల్లో మొక్కజొన్న, 12,124 ఎకరాల్లో జొన్నలు సాగు చేస్తున్నారు. మిగిలిన విస్తీర్ణంలో పశుగ్రాసం వంటి ఇతర పంటలు వేశారు...

ఐవీఎఫ్ సెంటర్ల ముసుగులో అండాల దందా

సంతానలేమి కేంద్రాల (×ఎఖీ) పేరుతో జరుగుతున్న ఘోర అక్రమాలపై పోలీసులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అమాయక మహిళలకు మంచి వేతనాలు ఇస్తామని ఆశచూపి, చట్టవిరుద్ధంగా వారి నుంచి అండాలను సేకరిస్తున్న ఒక పెద్ద నెట్‌వర్క్‌ను అధికారులు బహిర్గతం చేశారు. ఈ వ్యవహారంపై పక్కా సమాచారం అందుకున్న పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి, అక్రమ అండాల సేకరణ దందాను ఛేదించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మహిళల పరిస్థితిని ఆసరాగా చేసుకుని, ఎలాంటి అనుమతులు లేకుండా దందాలు సాగిస్తున్న నిర్వాహకులపై కఠిన చర్యలు చేపడుతున్నారు. చట్టాన్ని ఉల్లంఘించే ఏ ఐవీఎఫ్ సెంటర్‌నూ వదిలిపెట్టబోమని అధికారులు స్పష్టం చేశారు...

నరకానికి నమూనాలాంటి వంటగదులు, ప్లేటు బిర్యానీలో రంగుల విషం తింటే ప్రాణాలు తీసే బిర్యానీ మాయాజాలం..!

మీరు అమాయకంగా ఆర్డర్ చేసి లొట్టలేసుకుంటూ తింటున్న ఆ గుబాళించే బిర్యానీ వెనుక అసలు నిజం తెలిస్తే.. జీవితంలో మళ్ళీ ముద్ద నోట్లో పెట్టుకోవడానికి కూడా భయపడతారు! మండి బజార్‌లోని బిర్యానీ కేంద్రాలపై అధికారులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో కళ్ళు బైర్లు కమ్మే నిజాలు బయటపడ్డాయి. మన కడుపు నింపే వంటగదులు కావు అవి.. ఈగలు, పురుగులు, ఈతకొట్టే మురుగు నీటితో నరకాన్ని తలపించే మురికి కూపాలు! పసుపు, ఎరుపు రంగుల్లో ఆకర్షణీయంగా కనిపించే బిర్యానీ తయారీకి ఎలాంటి రంగులు వాడుతున్నారో తెలుసా? పారిశ్రామికంగా, దుస్తులకు అద్దడానికి వాడే అత్యంత ప్రమాదకరమైన సింథటిక్ రంగులను గుప్పెళ్లతో కలిపేస్తున్నారు. ఆహారంలో పరిమితికి మించి వాడే ఈ రసాయనాలు కడుపులోకి వెళ్తే పేగులను పూతగా మార్చి, చివరకు క్యాన్సర్ లాంటి ప్రాణాంతక రోగాలకు బాటలు వేస్తాయి. వీటితో పాటు నాడీ వ్యవస్థను దెబ్బతీసే టేస్టింగ్ సాల్ట్‌ను టన్నుల కొద్దీ కుమ్మరిస్తున్నారు. ఇక బిర్యానీలోని చికెన్ ముక్కల సంగతి సరేసరి! ఎప్పుడో నెలల క్రితం చనిపోయిన కోళ్ల మాంసాన్ని ఫ్రీజర్లలో పెట్టి, కుళ్ళిపోకుండా కెమికల్స్ చల్లి, ఆ వాసన బయటకు రాకుండా మసాలాలు నింపి మీ ప్లేట్లలో వడ్డిస్తున్నారు. నాణ్యత లేని ఆ ఫ్రోజెన్ చికెన్ తింటే మీ జీర్ణ వ్యవస్థ శాశ్వతంగా దెబ్బతినడం ఖాయం. కేవలం డబ్బు పిచ్చితో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి వ్యాపారుల నిర్వాకం చూశాకైనా ఆలోచించండి. కంటికి కనిపించే రంగులకు, నాలుకను మోసం చేసే రసాయన రుచులకు ఆశపడి మీ ఆరోగ్యాన్ని నాశనం చేసుకుంటారా? ఆహార భద్రతా ప్రమాణాలు పాటించని ఈ విషపు బిర్యానీలను బహిష్కరించి, బయట తినే ముందు వందసార్లు ఆలోచించుకోండి..!

శ్రీ సిద్ధి లింగేశ్వర ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

-ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ వెన్నపురెడ్డి రాజిరెడ్డి

ఆత్మకూరు, నవంబర్ 11 (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ల గ్రామ శివారులో నిర్మిస్తున్న శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ వెన్నపురెడ్డి రాజిరెడ్డి పిలుపునిచ్చారు. ఆలయ నిర్మాణానికి మాజీ సర్పంచ్ ఉడత సంగీత--మహేందర్ దంపతులు రూ.10,1 16 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి



మాట్లాడుతూ.. గత సంవత్సరం నుంచి ఆలయ నిర్మాణానికి పలువురు దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. ఆలయ నిర్మాణంలో భాగంగా ఈ నెల 16న ద్వార స్థాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ మహోత్సవానికి నీరుకుళ్ల, పెంచికలపేట, కేశ్వాపురం గ్రామాలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తాటిపర్తి మోహన రావు, దగ్గు సమ్మారావు, లక్కర్సు రాజశేఖర్, మాజీ ఎంపీటీసీ మానగాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అంకుశపురం సర్పంచ్ క్యాతరాజు కవిత-లింగమూర్తి దంపతుల సేవలు అభినందనీయం..

-మహిళ అయినా తగ్గేదేలే..ట్యాంక్ పైకెక్కి శుభ్రం చేయించిన వైనం వైరల్

-పారిశుధ్యం, సీసీ రోడ్లు, వీధి దీపాలు, హరితహారం, డంపింగ్ యార్డు, సీసీ కెమెరాలతో గ్రామానికి నయా కళ.

-ఇందిరమ్మ ఇండ్లు, కష్టసుఖాల్లో అండగా సర్పంచ్..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి(: తెలంగాణ పత్రిక) నవంబర్ 11

సాధారణంగా సర్పంచ్ అనగానే కుర్చీలో కూర్చుని పనులు చేయించే నాయకులను చూస్తాం. కానీ అంకుషాపురం గ్రామ సర్పంచ్ క్యాతరాజు కవిత-లింగమూర్తి దంపతులు మాత్రం అందుకు భిన్నం.

నీళ్ల ట్యాంక్ పైకెక్కి సాహసం!

స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో, మహిళ అనే సంకోచం లేకుండా స్వయంగా నీళ్ల ట్యాంకు పైకి ఎక్కి శుభ్రం చేయించారు. ఈ ఘటన మండలంలోనే హాట్ టాపిక్ గా మారింది.గ్రామంలో చేస్తున్న అభివృద్ధి పనులు-గంగాదేవిపల్లి తరహాలో పారిశుధ్యంలో నంబర్ వన్ ప్రతిరోజూ చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలింపు..మౌలిక వసతులైన సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, వీధి దీపాల ఏర్పాటు..పచ్చదనం కోసం హరితహారం, నర్సరీ పెంపకం లాంటి కార్యక్రమాలను చేపట్టి గ్రామాన్ని పచ్చదనంతో ఉట్టిపడేలా సుందరీకరణ చేస్తున్నారు.

శాంతి భద్రతల కోసం సీసీ కెమెరాలు:

గ్రామంలో నేరాలు, దొంగతనాలు జరగకుండా, గ్రామ భద్రత కోసం కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. దీంతో గ్రామంలో ఎవరు వస్తున్నారు, పోతున్నారనేది పంచాయతీ పర్యవేక్షణలో ఉంది. ఈ నిర్ణయాన్ని మహిళలు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణం సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా గ్రామసభలు నిర్వహించి చర్యలు తీసుకుంటున్నారు.

ప్రజల కష్టసుఖాల్లో అండగా

అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు, శుభ, అశుభ కార్యక్రమాలకు హాజరు, ఎవరైనా చనిపోతే వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం వంటి మానవతా కార్యక్రమాలు చేస్తున్నారు. మొత్తంగా అభివృద్ధి, సేవ, మానవత్వం, భద్రత కలగలిసిన సర్పంచ్ గా క్యాతరాజు కవిత-లింగమూర్తి దంపతుల సేవలను అధికారులు, మండల ప్రజలు, గ్రామస్తులు కొనియాడుతున్నారు.

ఆమనగల్లులో కేక్ హౌస్ బేకరీ ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

-ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధితో ముందుకు రండి ఎమ్మెల్యే

కల్వకుర్తి నవంబర్ 11 తెలంగాణ పత్రిక

ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోయువతకు ఆదర్శంగా నిలిచేలా 12వ వార్డు శాంతినగర్ కాలనీకి చెందిన నల్లబోలు సాయికిరణ్ నూతనంగా ఏర్పాటు చేసిన 'కేక్ హౌస్ బేకరీ' షాపును కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ పత్యా నాయక్, ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పసుపుల జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,ఆమనగల్ మండల టౌన్ అధ్యక్షులు శివలింగం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పూజలు నిర్వహించి కేక్ హౌస్ బేకరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు





చూస్తూ కాలం వృధా చేసుకోకుండా, తమకు నిపుణత, ఆసక్తి కలిగిన రంగంలో స్వయం ఉపాధిని ఎంచుకోవాలని కోరారు. సాయికిరణ్ లా ప్రతి యువకుడు ధైర్యంగా ముందుకు అడుగు వేసి, తన కాళ్లపై తాను నిలబడటమే కాకుండా, మరో పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. యువత స్వయం ఉపాధి వైపు అడుగు వేస్తే ప్రజా ప్రభుత్వం, తన పూర్తి సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా. మున్సిపల్ కో ఆప్షన్. ఖాదర్. మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీశైలం. మున్సిపాలిటీ కౌన్సిలర్ అనిత శ్రీనివాసరెడ్డి. సింగిల్. విండో డైరెక్టర్ మల్లయ్య. సర్పంచ్ మంగ్లీ రాములు. ఉప సర్పంచ్. విజయ్ రాథోడ్. సురేష్ నాయక్. గిరిజన ఆదివాసి రాష్ట్ర నాయకులు కృష్ణా నాయక్. కొండల్ రెడ్డి. శ్రీకాంత్. పర్వతాలు. కరీం. సురేష్ నాయక్. శీను నాయక్. మైసయ్య. రఘు. పూసల పరమేష్. మహేష్.సీతా పెద్దయ్య. పురుషోత్తం. నరసింహ. గోల్డ్ రాము.కండే సాయి. ఎంగలి ప్రసాద్. శివ. తదితరులు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం స్ఫూర్తిదాయకం

- అదనపు కలెక్టర్ డా. శ్రీజ

ఖమ్మం జిల్లా ప్రతిని ధి నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)

స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం స్ఫూర్తిదాయకమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మౌలానా అబుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మరో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మౌలానా అబుల్



కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. ఆజాద్ విద్యా రంగానికి చేసిన సేవలు, ఆయన ఆలోచనలు, పోరాట పటిమ ప్రతీ ఒక్కరికీ ఆదర్శనీయమని కొనియాడారు.భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆజాద్, స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యా వ్యవస్థకు బలమైన పునాదులు వేశారన్నారు. ఐఐటీ, ఐఐఎస్సీ, యూజీసీ, సాహిత్య అకాడమీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల ఏర్పాటులో అబుల్ కలాం ఆజాద్ పాత్ర మరవరానిదని తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు, సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఆజాద్ అన్నారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్. రామ్మూర్తి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహ్మద్ ముజాహిద్, జిల్లా పశు సంవర్ధక అధికారి డా. పురందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించిన కౌన్సిలర్ పాపిశెట్టి రామన్న

కల్వకుర్తి నవంబర్ 11 తెలంగాణ పత్రిక

కడ్తాల్ మండలం ముద్వేన్ గ్రామంలో గత పది రోజులుగా విజయవంతంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ముగింపు దశకు చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌కు కొత్తపల్లి, ముద్వేన్ గ్రామాలకు చెందిన ఇరుజట్లు తలపడేందుకు సిద్ధమయ్యాయి. ఈ ఫైనల్ మ్యాచ్‌కు ప్రముఖ సంఘ సేవకులు, ఆమనగల్ మున్సిపాలిటీ.5 వార్డు కౌన్సిలర్ పాపి శెట్టి రామన్న ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ సందర్భంగా ఇరుజట్ల క్రీడాకారులతో ముచ్చటించి, టాస్ వేసి ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాపి



శెట్టి రామన్న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడం ఎంతో అవసరమని, క్రీడలు యువతలో ఐకమత్యం, క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గత పది రోజులుగా టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందిస్తూ, క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వినోద్ రమణ మిత్ర మండలి సభ్యులు నూతనగంటి భాస్కర్ శ్రీను నాయక్ భుజంగం గ్రామ నాయకులు క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బి ఆర్ ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్నా కూడా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు..

-కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మెరుగు సురేష్ గౌడ్..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) నవంబర్ 11

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో ప్రజా ప్రభుత్వం చేపట్టినటువంటి రేషన్ కార్డులు మొగుళ్లపల్లి మండలానికి 22 వేల కార్డులు కొత్తవి వచ్చినవి బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నా కానీ ఒక్క రేషన్ కార్డు కూడ ఇవ్వలేదనీ మెరుగు సురేష్ గౌడ్ మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వంలో జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రేషన్ కార్డులు మంజూరు చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు..



ఆడ బిడ్డ పెళ్ళికి కుప్పగండ్ల మాజీ సర్పంచ్ శేఖర్ 20 వేల ఆర్థిక సహాయం అందజేత



కల్వకుర్తి నవంబర్ 11 తెలంగాణ పత్రిక

వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన శ్రీనివాస్ యాదవ్ కూతురు మేఘన వివా హానికి కుప్పగాండ్ల మాజీ సర్పంచ్ శేఖర్ 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.పేద ఇంటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయాన్ని అందజేయ డం ఎంతో ఆనందంగ ఉందని శేఖర్ అన్నారు. ఆ కుటుంబ సభ్యులు శేఖర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో గ్రామస్తులు బాలకిష్టయ్య గౌడ్ మాజీ వార్డు సభ్యులు గోరటి పారేషా కానుగుల శేఖర్ ఎండీ జాంగి ర్ తిరుపతయ్య రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం

-మృతుని ఇద్దరు కుమార్తెల చదువు కోసం ఆర్థిక సాయం అందజేత



కల్వకుర్తి నవంబర్ 11 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామానికి చెందిన చలచీమల బిక్షపతి (45) గత వారం క్రితం మరణించడం జరిగింది.ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలే రవీందర్ రెడ్డి బాధిత కుటుంబానికి సానుభూతి తెలియజేసి, ఒక లక్ష 1,00,000 రూపాయలను బిక్షపతి ఇద్దరు అమ్మాయిల చదువు కోసం భార్య జంగమ్మకు ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ సందర్భంగా మాలే రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలోని ప్రజలకు అన్ని రకాలుగా అండగా ఉంటామని, బాధిత కుటుంబానికి మనోధైర్యం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న, మాజీ సర్పంచ్ బండి రఘుపతి, నాయకులు ఎర్ర వెంకట్రాజీ రెడ్డి, మాలే రామచంద్రారెడ్డి, రాజీవ రెడ్డి, పెంటయ్య, నరేష్, యాదగిరి, శివ, శ్యామ్లాల్, చెన్నకేశవులు, చెన్నయ్య, పరమేష్, వేంకటయ్య, రాజు, పార్వతాలు, జంగయ్య, రామకిష్టయ్య, రాములు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇల్లు ఫినిషింగ్ కొరకు సిమెంటు అందజేత



కల్వకుర్తి నవంబర్ 11 తెలంగాణ పత్రిక

మాడుగుల మండలం నాగిళ్ల గ్రామానికి చెందిన వెంకటయ్య ఇల్లు ఫినిషింగ్ కొరకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారాసిమెంటు అందజేశారు ఆ కుటుంబ సభ్యులు తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాగిళ్ల గ్రామసర్పంచ్ సంతోష రాజు గౌడ్ వార్డు సభ్యులు సురమాల చెన్నయ్య పాలకూర వెంకటయ్య శేఖర్ లక్ష్మయ్య బందెల జగన్ చాట్ల యాదయ్య వడ్డేమోని శ్రీకాంత్ రమేష్ శ్రీశైలం జంగయ్య శేఖర్ లక్ష్మయ్య దశరథం వెంకటేష్ పల్లకి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

కల్వకుర్తి నవంబర్ 11 తెలంగాణ పత్రిక



తలకొండపల్లి మండలం అంతారం గ్రామానికి చెందినశానమోని కిష్టయ్య అనారోగ్యం కారణముతో మరణించడం జరిగింది. ఈ విషయము తెలుసు కున్న తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ఉప్పల వెంకటేష్ 3000 రూపాయలు ఆర్థిక సహా యం అందజేయడం జరిగింది. అదేవిధంగా అంతారం గ్రామ సర్పంచి బైరపాక జంగమ్మ బాలస్వామి కూడా 3000 అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బైరపాక బాలస్వామి కాటమొని శ్రీను పిట్టల శ్రీను బుర్రం కోటయ్య పిట్టల వెంకటయ్య ఎనుముల మల్లయ్య సౌడమోని వెంకటయ్య గొర్రె లక్ష్మయ్య గొడుగు యాదగిరి కేశిగారి యుగంధర్ కాటమొని దశరథ తదితరులు పాల్గొన్నారు

నీటిని ఒడిసిపట్టి.. ప్రత్యామ్నాయ పంటలు పండించాలి!

-ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులపై అవగాహన
-యాసంగిలో ఆరుతడి పంటల సాగుకు అధికారుల సూచన
-చీలపల్లి, దానంపల్లిలో అధికారుల అవగాహన సదస్సులు



పెద్దశంకరంపేట (తెలంగాణ పత్రిక):



ఎల్‌నినో ప్రభావంతో రానున్న ఆరు నెలల్లో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలున్నందున ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగిం చుకోవాలని ఎంపీఓ జాకీర్ హుస్సేన్ సూచించారు. బుధవారం మండలంలోని చీలపల్లి, దానంపల్లి గ్రామాల్లో నీటి సంరక్షణపై అవగా హన సదస్సులు నిర్వహించారు. యాసంగిలో వరికి బదులుగా జొన్నలు, పెసర్లు, మినుములు, మొక్కజొన్న, కుసుమలు, నువ్వులు వంటి ఆరుతడి పంటలు సాగు చేసి లాభాలు పొందాలని రైతులకు సూచించారు. వరి సాగుకు అధికంగా నీరు అవసరమని, పామాయిల్ సాగుతో దీర్ఘకాలికంగా నెలవారీ ఆదాయం పొందవచ్చని వివరించారు.ఉపాధి హామీ ఏపీవో సంతోష్ ఫామ్ పాండ్లు, సాక్ పిట్లు, బోరుబావుల రీచార్జిపై అవగాహన కల్పించారు. మిషన్ భగీరథ ఇంట్రా డీఈ నరేష్, ఏఈ నిఖిలేష్ తాగునీటి పొదుపు ఆవశ్యకతను వివరించారు. తహసీల్దార్ నారాయణ, మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ, ఏఈవో అఖిల్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు నారా గౌడ్, మధుసూ దన్‌రెడ్డి, సర్పంచులు శంకర్, కవిత, గ్రామ కార్యదర్శులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు..

చల్గల్ వ్యవసాయ మార్కెట్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

-బియ్యం బ్లాక్ మార్కెట్ ను అధికారులు అరికట్టాలి
- ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అధికారులకు హెచ్చరిక
-బియ్యం ధరల కృత్రిమ పెంపుపై ప్రభుత్వం పలు ఆంక్షలు



జగిత్యాల, నవంబర్ 11 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జగిత్యాల వ్యవసాయ మార్కెట్ చలిగల్ లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. లక్ష ఎస్ఎఫ్టి తో 8 కోట్లతో షెడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. 1కోటి 80 లక్షలతో సీసీ రోడ్డు పనులు చేయటం జరిగిందని తెలిపారు. ఎల్ నీనో ప్రభావం వల్ల రైతులు ఆరుతడి పంటలు పండించే ఆలోచన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రసూనాంబ డిసిసి ప్రెసిడెంట్ గాజంగి నందయ్య సర్పంచ్ జన్ను రాజేందర్ పాక్స్ చైర్మన్ కొలుగూరి దామోదర్ రావు ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి డీసీఓ మనోజ్ కుమార్ డిసిఎస్ఓ జితేందర్ రెడ్డి తహసిల్దార్ హకీం ఏఎంసీ వైస్ చైర్మన్ అబ్బూరి మల్లేశం గౌడ్ నాయకులు నమిండ్ల శ్రీనివాస్ బాలముకుందం సర్పంచులు కట్ట రాజేందర్ బొలిశెట్టి గంగారెడ్డి మల్లారెడ్డి ఏఓ తిరుపతి నాయక్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా రీ సర్వే

-మెదక్ ఆర్డీవో రమాదేవి

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 11 నవంబర్



పకడ్బందీగా రీ సర్వే నిర్వహించాలని మెదక్ ఆర్డీవో రమాదేవి సర్వే అధికారులకు స్పష్టం చేశారు. బుధవారం మెదక్ మండలం కోమటూరు గ్రామంలో నిర్వహిస్తున్న రీసర్వే ను ఆర్డీవో క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రీ సర్వేలో భాగంగా సరిహద్దులు , భూ వివాదాలు లేకుండా నిర్వహించి ,రీ సర్వే జరుగుతున్నపుడు రైతులకు సమాచారం తప్పకుండా ఉండాలని అధికారులు ఆమె సూచించారు.

2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఓపీఎస్ అమలు ఎప్పుడు?

ఆంధ్ర ప్రదేశ్‌లో అమలు.. తెలంగాణలో తాత్సారం!

నంగునూరు, నవంబరు 11(తెలంగాణ పత్రిక):





నోటిఫికేషన్ ముందే.. నియామకాలు మాత్రం ఆలస్యంగా జరిగాయనే కారణంతో 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయకుండా ప్రభుత్వం తాత్సారం చేయడం ఎంతవరకు సమంజ సమని నంగునూరు మండల 2003 డీఎస్సీ పాత పెన్షన్ సాధన సమితి ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. 2015లోనే వివరాలు సేకరించిన ప్రభుత్వం దశాబ్దం గడుస్తున్నా సమస్యను పరిష్కరించక పోవడంపై ఉపాధ్యాయులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పొరుగు రాష్ట్రంలో పాత పెన్షన్ అమలవుతుంటే తెలంగాణలో ఎందుకీ వివక్ష అంటూ నిలదీశారు. తక్షణమే స్పందించి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు అందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సమితి అధ్యక్షుడు సింగిరెడ్డి రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి అనుముల వీరేశం డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్న ఈ న్యాయమైన సమస్యను ప్రభుత్వం ఇకనైనా పరిష్కరించి వారికి సామాజిక భద్రత కల్పించాలని కోరారు. బుధవారం నంగునూరులో నిర్వహించిన 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల సమావేశంలో వారు మాట్లాడుతూ పాత పెన్షన్ సాధన కోసం ఉపాధ్యా యులు సుదీర్ఘ కాలంగా పోరాటం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాకపోవడం విచారకరమన్నారు. ఉద్యోగ నోటిఫికే షన్ విడుదలైన తేదీని ప్రామాణికంగా తీసుకొని పాత పెన్షన్ వర్తింపజేయాలనే డిమాండ్‌ను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

2015లోనే వివరాల సేకరణ.. పరిష్కారం ఏదీ?

2003 డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించిన నోటిఫికేషన్ 2004 సెప్టెంబరు 1వ తేదీ కంటే ముందే విడుదలైందని చెప్పారు. వివిధ కారణాల వల్ల నియామక ప్రక్రియ అనంతరం ఉపాధ్యాయులు విధుల్లో చేరాల్సి వచ్చిందని వివరించారు. నోటిఫికేషన్ ముందుగా విడుదలైనప్ప టికీ, నియామకాలు ఆలస్యమయ్యాయనే కారణంతో కొత్త పెన్షన్ విధానం(ఎన్‌పీఎస్) పరిధిలోకి తీసుకు రావడం ఉపాధ్యాయులకు అన్యాయం చేయడమేనని పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారానికి సంబంధించి 2015 నవంబరు 24న మెమో నంబర్ 6996 ద్వారా సంబంధిత ఉపాధ్యాయుల వివరాలను ప్రభుత్వం సేకరించిందని గుర్తుచేశారు. అయితే వివ రాల సేకరణ జరిగి దాదాపు దశాబ్ద కాలం గడు స్తున్నప్పటికీ ఇప్పటివరకు తుది నిర్ణయం తీసుకో కపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి సమస్యపై పూర్తి అవగాహన ఉన్నప్పటికీ పరిష్కారం దిశగా చర్యలు తీసుకోక పోవడం ఉపాధ్యాయులను నిరాశకు గురి చేస్తోందన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో అమలు.. తెలంగాణలో నిర్లక్ష్యం ఎందుకు?

పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబ ర్ 158 ద్వారా 2004 సెప్టెంబరు 1వ తేదీకి ముం దు నోటిఫికేషన్ వెలువడిన ఉద్యోగ నియామకాల విషయంలో సంబంధిత ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేసే నిర్ణయం తీసుకుందని వారు ప్రస్తావించారు. అదే తరహాలో నోటిఫికేషన్ ద్వారా ఎంపికై తెలంగాణలో విధుల్లో చేరిన ఉపాధ్యాయుల విషయంలోనూ ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఒకే కాలంలో నోటిఫికేషన్ వెలువడిన నియామక ప్రక్రియకు సంబంధించి రెండు రాష్ట్రాల్లో భిన్నమైన పరిస్థితులు ఉండటం ఉపాధ్యాయుల్లో అందోళన కలిగిస్తోందన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. ఇక్కడి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పెన్షన్ భద్రత ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కు

ఉపాధ్యాయులు తమ జీవితంలో విలువైన సంవత్సరాలను విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి అంకితం చేస్తున్నారని చెప్పారు. ఉద్యోగులు ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం ప్రశాంతమైన జీవనం సాగించేందుకు పెన్షన్ ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు. పాత పెన్షన్ విధానం అనేది కేవలం ఆర్థిక ప్రయోజనం మాత్రమే కాదని చెప్పారు. దీర్ఘకాలం ప్రభుత్వ సేవలందించిన ఉద్యోగులకు వృద్ధాప్యంలో భరోసా కల్పించే సామాజిక భద్రతా వ్యవస్థ అని వివరించారు. సుదీర్ఘకాలంగా ప్రభుత్వ విద్యారంగానికి సేవలందిస్తున్న 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరారు. వారి కుటుంబాల భవిష్య త్తును దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాలని కోరారు.

ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

తెలంగాణ ప్రభుత్వం ఈ సమస్యను ఇకపై జాప్యం చేయకుండా సంబంధిత శాఖలతో సమీక్షించాలని కోరారు. 2003 డీఎస్సీ ద్వారా ఎంపికైన అర్హులైన ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానం వర్తింపజేసేలా స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయాలని సింగిరెడ్డి రమణా రెడ్డి, అనుమల వీరేశం డిమాండ్ చేశారు. దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న సమ స్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు గడీల శ్రీకాంత్, జైపాల్ యాదవ్, కొత్తపల్లి రవి, రామకృష్ణ, రాములు, మహమ్మద్ ఆశ్రఫ్, నిమ్మ భాస్కర్ రెడ్డి, మట్ట శ్రీకాంత్ రెడ్డి, వెంకటేశం, ప్రణీత తదితరులు పాల్గొన్నారు

విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యం



-విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి
-ఆచార్య తాళ్ల సుమాలిని

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం నవంబర్ 11,(తెలంగాణ పత్రిక)





జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థినీ విద్యార్థులకు విద్యా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎం. పవన్ కుమార్ అధ్యక్షత వహించారు. ముందుగా స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం విద్య, విద్యా సాంకేతిక విభాగం ఆచార్యులు తాళ్ల సుమాలిని హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో గుణాత్మక విద్యకు మార్గదర్శిగా నిలిచి, విద్యాభివృద్ధికి బలమైన పునాదులు వేసిన మహనీ యుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించిన ఆయన పదేళ్లపాటు కారాగార శిక్ష అనుబ ంవించారని, అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా కూడా పనిచేశారని గుర్తుచేశారు. పండితుడు, కవి, సంపాదకుడు, గొప్ప రాజనీతిజ్ఞుడిగా పేరొందిన ఆజాద్ అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ భాషల్లో ప్రావీణ్యం సంపాదించారని వివరిం చారు. స్వాతంత్ర్యానంతరం దాదాపు పదకొండే ళ్లపాటు కేంద్ర విద్యాశాఖ మంత్రిగా కొనసాగిన ఆయన దేశ విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. విశ్వవిద్యాలయ విద్యా సంఘం, మాధ్యమిక విద్యా సంఘం ఏర్పాటు, విశ్వవిద్యాల యాల అభివృద్ధికి విశ్వవిద్యాలయాల నిధుల సంఘం (యూజీసీ), సాంకేతిక విద్యకు అఖిల భారత సాంకే తిక విద్యా మండలి (ఏఐసీటీఈ), తొలి ఐఐటీ వంటి సంస్థల ఏర్పాటులో ఆయన దార్శనికత కీలకమైంద న్నారు. అలాగే కళలు, సంగీతం, సాహిత్యం, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి వివిధ అకాడమీల స్థాపనకు కృషి చేశారని వివరించారు. ఆరు నుంచి పద్నాలుగేళ్ల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య అంది ంచాలనే లక్ష్యంతో పాటు బాలికల విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. హిందూ, ముస్లింల మధ్య ఐక్యతకు కృషి చేసిన ఆజాద్ సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1992లో భారతరత్న పురస్కారంతో గౌరవించిందని, ఆయన జన్మదినమైన నవంబర్ 11ను 2008 నుంచి జాతీయ విద్యా దినో త్సవంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విద్య వల్ల జ్ఞానం, ధైర్యం, సంస్కారం అలవడటంతో పాటు ఆరోగ్యం, జీవనోపాధి, సామాజిక స్థిరత్వం, ఆర్థిక అభివృద్ధికి మార్గం సుగమమవుతుందని ఆచార్య సుమాలిని తెలిపారు. పేదరిక నిర్మూలన, సమాజ శ్రేయస్సు, దేశాభివృద్ధికి అవసరమైన నైపుణ్యాలను విద్య అందిస్తుందని చెప్పారు. ప్రస్తుత కాలంలో అంతర్జాలం, నూతన సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచాన్ని ఒక కుగ్రామంగా మార్చాయని, మారు తున్న విద్యా విధానానికి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచిం చారు. అంతర్జాలాన్ని అవసరమైన మేరకే వినియో గిస్తూ విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకో వాలని, క్రమశిక్షణ, పట్టుదల, ఏకాగ్రతతో చదువుపై దృష్టి సారించాలని కోరారు. ధూమపానం, మద్యపా నం, మాదకద్రవ్యాల వంటి చెడు అలవాట్లకు దూరం గా ఉండాలని, పౌష్టికాహారం తీసుకుంటూ నిత్యం వ్యాయామం, ధ్యానం చేయాలని సూచించారు. భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు పుస్తక పఠనం, చక్కని చేతిరాతకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో లభించే అవకాశా లను అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహిం చడంతో పాటు దేశాభివృద్ధికి పాటుపడాలని పిలుపుని చ్చారు. సంపూర్ణ అక్షరాస్యత సాధనకు కృషి చేయడ మే మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు మనం అం దించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, ఉపాధ్యాయులు రామేశ్వరరెడ్డి, ప్రభాస్ కుమార్, మధు, జాఫర్, రవీందర్ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహం, బీపీ పరీక్షలు

రాయికల్ మండల నవంబర్ 11(తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య పరీక్షల కార్యక్రమంలో భాగంగా 11వ రోజు సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద ఉచిత మధుమేహం, బీపీ పరీక్షలు మొత్తం 42 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీజెడ్‌సీ బత్తిని భూమయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తరచుగా తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడానికి షుగర్, బీపీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముందస్తు పరీక్షల ద్వారా ఆరోగ్య సమస్యలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్, ట్రెజరర్ సుధావేణి మురళి గౌడ్, మ్యాకల రమేష్, దాసరి గంగాధర్, మచ్చ శేఖర్, సామల సత్యనారాయణ, సంకోజి అశోక్, చింతకుంట సాయికుమార్,అనుపురం లింబ్రాది గౌడ్ ,బి. శ్రీకాంత్ రెడ్డి తదితరులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం,రైతులకు అండగా నిలుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక) నవంబర్ 11



జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యా ల మండలంలోనీ దూత్‌పల్లి, ఒడితల, జడలపేట, నైన్‌పాక, అందుకుతండా,గిద్దె ముత్తారం, నవాబు పేట, చిట్యాల మండలం లోనీ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను భూపాల పల్లి ఎమ్మెల్యే శ్రీ గండ్ర సత్యనారాయణ రావు ప్రారం భించారు.ఎఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ.. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి, వారికి మద్దతు ధర అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా, సజావుగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎప్రస్తుతం ఎండల తీవ్రత కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ నీటిని, విద్యుత్తును అవసరమైన మేరకే వినియోగిం చుకోవాలని, వనరులను వృథా చేయకుండా పంటలను కాపాడుకోవాలని కోరారు.అలాగే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వ ంలోని ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక ప్రజాహిత పథకాలను అమలు చేస్తోందని అన్నారు. రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం, రైతు బీమా ద్వారా రైతు కుటుంబాలకు భరోసా, ఉచిత విద్యుత్, సన్న వడ్లకు బోనస్, పంట రుణమా ఫీ వంటి పథకాలతో రైతులకు ఆర్థికంగా అండగా నిలుస్తోందని వివరించారు.రైతు సంక్షేమం, వ్యవసా య రంగ అభివృద్ధి, రైతుల ఆర్థిక పురోగతే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ), సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షుడు, మండల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

దేశ విద్యా రంగానికి బలమైన పునాది వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్

-జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్11 (తెలంగాణ పత్రిక)



భారత విద్యా రంగానికి బలమైన పునాది వేసిన గొప్ప నాయకుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు పాల్గొని చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ, 1888 నవంబర్ 11న సౌదీ అరేబియాలోని మక్కాలో జన్మించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ అసలు పేరు "మొహియుద్దీన్ అహ్మద్" అని, 'అబుల్ కలాం' అనేది ఆయన బిరుదు కాగా 'ఆజాద్' అనేది ఆయన కలం పేరు అని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుడైన ఆయన ప్రఖ్యాత పండితుడు, కవి, అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పెర్షియన్, బెంగాలీ వంటి అనేక భాషలలో ప్రావీ ణ్యుడని పేర్కొన్నారు. స్వతంత్ర భారత ప్రభుత్వంలో తొలి విద్యాశాఖ మంత్రిగా 11 సంవత్సరాల పాటు వనిచేసిన ఆయన నిరుపమాన సేవలను స్మరించు కుంటూ భారత ప్రభుత్వం 2008లో ఆయన జన్మది నమైన నవంబర్ 11ను "జాతీయ విద్యా దినోత్స వం"గా ప్రకటించిందని తెలిపారు. ఐఐటీ, యుజిసి, సాహిత్య అకాడమీ, సంగీత నాటక అకాడమీ, లలిత కళా అకాడమీ వంటి అనేక ప్రముఖ విద్యా, సాంస్కృతిక సంస్థల స్థాపనలో ఆయన కీలక దిశా నిర్దేశం చేశారన్నారు. 14 సంవత్సరాల లోపు పిల్లల ందరికీ ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్య అందాలని, ముఖ్యంగా మహిళా అక్షరాస్యత సాంకేతిక విద్యను ప్రోత్సహించాలని ఆజాద్ గారు బలంగా ఆకాంక్షిం చారని తెలిపారు. ప్రతి సంవత్సరం పాఠశాలలు, కళాశాలలు మరియు విద్యాసంస్థల్లో జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీల సంక్షేమ దినోత్సవం, సందర్భంగా సెమినార్లు, వ్యాస రచన పోటీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఆయన ఆశ యాలను స్మరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర కమంలో జిల్లా మైనారిటీ అధికారి జి. రవికుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ , సంబంధి త శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పరాక్ జాతీయ మూల్యాంకనంలో తెలంగాణ రాష్ట్రం ఉన్నత స్థానం సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి

-విద్యార్థులను ముందస్తు ప్రణాళికతో జాతీయ స్థాయి మూల్యాంకనానికి సిద్ధం చేయాలి

-సొంత నిధులతో 25 అంశాలపై వందలాది ప్రశ్నలతో ప్రత్యేక అభ్యసన దీపిక రూపొందించిన రచ్చపల్లి ప్రధానోపాధ్యాయుడు

-రచ్చపల్లి ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ సముద్రాల వంశీ మోహనాచార్యులు రూపొందించినపరాక్ అభ్యసన దీపికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)



జాతీయ స్థాయిలో నిర్వహించే పరాక్ మూల్యాంకన ంలో తెలంగాణ రాష్ట్రం ఉన్నత స్థానం సాధించేలా ఉపాధ్యాయులందరూ సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.ధర్మారం మండలం రచ్చపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ సముద్రాల వంశీ మోహనాచార్యులు రూపొందించిన 'పరాక్ అభ్యసన దీపిక' పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా విద్యాధికారి శారద, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ షేక్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, విద్యార్థులను పరీక్షల సమయ ంలో మాత్రమే కాకుండా ముందుగానే జాతీయ స్థాయి మూల్యాంకనానికి సిద్ధం చేయాలని సూచిం చారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొంది ంచేందుకు ఉపాధ్యాయులు వినూత్న బోధనా పద్ధతులను అనుసరించాలని, ముందస్తు ప్రణాళికతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ప్రస్తుతం రెండో తరగతి చదువుతున్న విద్యార్థులు వచ్చే విద్యా సంవత్సరంలో మూడో తరగతి స్థాయిలో ఎదుర్కోనున్న పరాక్ మూల్యాంకనాన్ని దృష్టిలో పెట్టుకొని రచ్చపల్లి ప్రధానోపాధ్యాయుడు ప్రత్యేక అభ్యసన మాడ్యూల్‌ను రూపొందించారు. కేంద్ర స్థాయి అభ్యసన ప్రమాణాలు, పాఠ్యాంశాలతో పాటు గత రెండు సంవత్సరాల ప్రశ్నపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, విద్యార్థులకు కొంత క్లిష్టంగా ఉండే 25 ముఖ్యమైన అంశాలను ఎంపిక చేశారు. ప్రతి అంశా నికి సంబంధించి 20 నుంచి 25 ప్రశ్నల చొప్పున స్వయంగా రూపొందించి వందలాది ప్రశ్నలతో ప్రత్యేక అభ్యసన దీపికను సిద్ధం చేశారు. విశేషమేమి టంటే, ఈ అభ్యసన దీపికను తన సొంత నిధులతో ముద్రించి ప్రతి విద్యార్థికి వ్యక్తిగతంగా అందుబా టులోకి తీసుకువచ్చారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడంతో పాటు జాతీయ స్థాయి మూల్యాంకనంలో వారు ఆత్మవిశ్వాసంతో రాణించేలా ఈ వినూత్న ప్రయత్నం చేపట్టారు.గత విద్యా సంవత్సరంలో ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో భాగంగా రెండో తరగతి విద్యార్థుల అభ్యసన సామ ర్థ్యాల పెంపునకు ఎంపికైన పాఠశాలల్లో రచ్చపల్లి ప్రాథమిక పాఠశాల కూడా ఉంది. ప్రత్యేక కార్యా చరణ, నిరంతర అభ్యాసం, ప్రణాళికాబద్ధమైన బోధ నతో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. అదే స్ఫూర్తితో పరాక్ జాతీయ మూల్యాంకనంలోనూ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలనే లక్ష్యం తో ఈ ప్రత్యేక అభ్యసన దీపికను రూపొందించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ముందస్తు ప్రణాళికతో ప్రత్యేక అభ్యసన మాడ్యూల్‌ను రూపొందించి, తన సొంత నిధులతో ముద్రించి విద్యార్థులకు అందిస్తున్న రచ్చపల్లి ప్రధానోపాధ్యాయు డు డాక్టర్ సముద్రాల వంశీ మోహనాచార్యుల కృషి అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా జాతీయ స్థాయి మూ ల్యాంకనాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచేలా ఉపాధ్యా యులందరూ అంకితభావంతో పనిచేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శారద, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ షేక్, ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ సముద్రాల వంశీ మోహనాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ & సింగిల్ కేంద్రాలు ప్రారంభం...

-మహిళా సంఘాల భవనాలకు భూమి పూజలు...

-ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)





ఓదెల మండలం కొలనూరు, రూపునారాయణపేట, బయమ్మపల్లి, గుంపుల గ్రామాల్లో 40 లక్షల రూపాయల నిధులతో మహిళా సంఘాల భవనాల నిర్మాణం కోసం భూమి పూజలు చేసిన అనంతరం రూపునారాయణపేట, బయమ్మపల్లి, గుంపుల, గుండెం గ్రామాల్లో ఐకేపీ ఁ సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,సింగిల్ విండో చైర్మన్, పలువురు సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, మహిళా సంఘాలు, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అబ్లాపూర్ గ్రామంలో ఘనంగా హనుమాన్ మందిరం ధ్వజారోహన కార్యక్రమం

పాపన్నపేట, నవంబర్ 11:(తెలంగాణ పత్రిక)



పాపన్నపేట మండల పరిధిలోని అబ్లాపూర్ గ్రామంలో బుధవారం హనుమాన్ మందిరం ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని తిలకించారు.గ్రామ సర్పంచ్,సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు నీరుడి వెంకటేశం ఆహ్వానం మేరకు మండల పరిధిలోని లింగాయిపల్లి గ్రామ సర్పంచ్ నిమ్మళగారి సిద్దప్ప,కందిపల్లి గ్రామ సర్పంచ్ పుట్టి ఎల్లయ్య, ముద్దాపురం సర్పంచ్ నాగరాజు,దౌలాపురం సర్పంచ్ అంజయ్యలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్లను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



జగిత్యాల, నవంబర్ 11 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల రూరల్ మండలం చర్లపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శ్రీకారం చుట్టారు. 25 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. పంచాయతీ ఆవరణలో మొక్కను నాటిన అనంతరం జిల్లాలోనే మొట్ట మొదటి సారిగా 3.50 లక్షల నిధులతో చేపట్టిన మ్యూజిక్ డ్రైయిన్ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో 5 లక్షల చొప్పున నిర్మించనున్న మున్నూరు కాపు రెడ్డి కుల సంఘ భవనాల నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం గ్రామానికి చెందిన దీటి లావణ్య-రాజయ్య గడ్డం అంజయ్య ఈశ్వరి దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఎమ్మెల్యే చీరను కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో మొదటి మ్యూజిక్ డ్రైన్ కు శంకుస్థాపన చేయటం ఆనందంగా ఉందని గ్రామాల్లో నిత్య పారిశుధ్యంతో ఆరోగ్య వాతావరణం గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. మ్యూజిక్ డ్రైన్ నిర్మాణంతో గ్రామాల్లో కొత్తదనానికి నాంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రెసిడెంట్ గాజంగి నందయ్య సర్పంచ్ మేడిపల్లి వనిత ఏఎంసీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి ఎంపిడిఓ రమాదేవి తహశీల్దార్ హకీమ్ ఎంపీఓ రవి బాబు డిఈ మిలింద్ బొలిశెట్టి గంగారెడ్డి మోరపల్లి గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్ బాల ముకుందం ఉప సర్పంచ్ దుమాల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ ప్రెసిడెంట్ గాజంగి నందయ్య కు సన్మానం

-జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అడువాల జ్యోతి లక్ష్మణ్ ఘనంగా సత్కారం



జగిత్యాల, నవంబర్ 11 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గాజంగి నందయ్యను జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మహిళా కాంగ్రెస్ అభివృద్ధికి పరస్పర సహకారంతో ముందుకు సాగాలని వారు చర్చించారు. పార్టీ నాయకులు కార్యకర్తల సమన్వయంతో ప్రజలకు మరింత చేరువగా పని చేస్తామని అడువాల జ్యోతి లక్ష్మణ్ తెలిపారు.

గాంధారిపల్లిలో 15 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ



పాపన్నపేట, నవంబర్ 11:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండల పరిధిలోని గాంధారిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపికైన 15 మంది లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్స్ పంపిణీ చేసినట్లు సర్పంచ్ పి. సిద్దిరామ్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద,నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు.మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక చొరవ,ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధత, అభివృద్ధి పట్ల దూరదృష్టితో నియోజకవర్గంలో అర్హులైన పేద కుటుంబా లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నారని కొనియా డారు.గతంలో సరైన నివాస సదుపాయం లేక ఇబ్బందులు ఎదుర్కొన్న పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఒక గొప్ప వరమని,ప్రతి అర్హుడైన పేదవాడికి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకు లు, ,డిసిసి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అర్కఅశోక్, గ్రామ పెద్దలు కాంగ్రెస్ కార్యకర్తలు సంబంధిత అధికారులు తదితరులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

సార్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్



జగిత్యాల, నవంబర్ 11 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల రూరల్ మండలం హైదర్ పల్లి గ్రామంలో సార్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్ర శేఖర్ మాజీ సర్పంచ్ రామ అంజన్న టిఆర్ఎస్ నాయకులు సోమిశెట్టి రాజేష్ దుబ్బరాజం ప్రశాంత్ భీమయ్య రవి గంగారెడ్డి నరసయ్య భూమయ్య గంగాధర్ రమణ శ్రీనివాస్ నారాయణ చిన్న గంగారం గంగన్న సత్యం సంజయ్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

మహిళ భద్రత, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, ర్యాగింగ్‌పై విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలి.

-జిల్లా షీ టీమ్స్, ఏ హెచ్ టి యు ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం



రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 11:

జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఏ హెచ్ టి యు బృందం ఆధ్వర్యంలో విద్యాసంస్థల్లో విద్యార్థినులకు మహిళల భద్రత, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, సోషల్ మీడియా వేధింపులు, మానవ అక్రమ రవాణా, పోక్సో చట్టం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు.సిరిసిల్ల పట్టణ పరిధిలోని సహస్ర జూనియర్ కళశాలలో షీ టీమ్, ఏ హెచ్ టి యు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటి వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు , మానవ అక్రమ రవాణాకు సంబంధించిన సమాచరం తెలిస్తే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు తెలపాలని అధికారులు సూచించారు.బాలికల ,విద్యార్థుల భద్రతకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తోందని, పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, బాలికల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడినా, వేధింపులకు గురిచేసినా, ర్యాగింగ్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేధింపులకు గురైన విద్యార్థినులు భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీమ్ కి ఫిర్యాదు చేయాలని, బాధితుల వివరాలను గోప్యంగా ఉంచుతూ అవసరమైన రక్షణ, సహాయం అందిస్తామని భరోసా కల్పించారు.ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వివిధ రూపాల్లో జరుగుతున్నాయని, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకులు, సోషల్ మీడియా పరిచయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు, బ్యాంకింగ్ సమాచారం ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఏ ఎస్.ఐ ప్రమీల , షీ టీం సిబ్బంది, ఏ హెచ్ టి యు సిబ్బంది పాల్గొన్నారు.

సహ చట్టం కీలకం

-డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 11నవంబర్





బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకతను పెంపొందించడానికి మరియు పౌరుల దరఖాస్తులను చట్టబద్ధంగా పరిష్కరించడానికి ఎంసిహెచ్ఆర్డి ఇన్స్టిట్యూట్ సమాచార హక్కు చట్టం (ఆర్ టి ఐ యాక్ట్, 2005) జిల్లా స్థాయిలో(పిఐ ఓ లు), ఎపిఐఓ లు ప్రత్యేక శిక్షణలను నిర్వహిస్తోందని డి ఆర్ ఓ అంబదాస్ రాజేశ్వర్ అన్నారు ఈ సందర్భంగా డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ మాట్లాడుతూ చట్టం ప్రకారం 30 రోజుల్లో సమాచారం అందించాలని, పారదర్శకత, జవాబుదారీతనం పెంచడానికి చట్టం కీలకమని, పౌరులకు చట్టం విధానాలు, దరఖాస్తు ప్రక్రియ, సమాచారం పొందే హక్కులు గురించి వివరంగా తెలియజేశారు అని తెలిపారు . ఈకార్యక్రమంలో, శంకర్ సెషన్‌లో పౌర సమాచార అధికారులు (పిఐఓ), సహాయ పిఐఓలు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రూపునారాయణపేట హై లెవల్ బ్రిడ్జి పనులు పునఃప్రారంభం..







-రూ.80 కోట్ల నిధుల కేటాయింపు..

-ఓదెల జమ్మికుంటకు తగ్గనున్న దూరం..

-రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లిఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి నియోజకవర్గం ఓదెల మండలం రూపనారాయణపేట మానేరు వాగుపై జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామం వరకు రూ. 80 కోట్ల నిధులతో నిర్మించనున్న హై లెవల్ బ్రిడ్జి పనులను తిరిగి రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు, పునఃప్రారంభించారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓదెల మండలం రూపనారాయణపేట మానేరు వాగుపై జమ్మికుంట మండలం విలాసాగర్ వరకు అవసరమైన హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం కోసం రూ. 80 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని వాటి పనులను గత కొన్ని నెలల క్రితం ప్రారంభించుకోవడం కూడా జరిగిందని కానీ సంబంధిత కాంట్రాక్టర్ల లోపంతో పనులు పూర్తి కాలేదని ఆ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఇతర కాంట్రాక్టర్ కు అప్పగించి తిరిగి ఈరోజు బుధవారం రోజున పనులను పునఃప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. ఓదెల, కాల్వ శ్రీరాంపూర్, సుల్తానాబాద్ మండలాల నుండి జమ్మికుంట, హుజురాబాద్, వరంగల్ వెళ్ళే ప్రజలకు వీలుగా వారి దూర భారాన్ని తగ్గించే విధంగా రూపునారాయణపేట మానేరు వాగుపై హై లెవల్ వంతెన నిర్మించడం జరుగుతుందని దాని వల్ల తరచూ పెద్దపల్లి నియోజకవర్గం నుండి జమ్మికుంట మరియు జమ్మికుంట, హుజురాబాద్ నుండి పెద్దపల్లి కి వచ్చే ప్రజలకు ప్రయాణ దూరం మరియు సమయం తగ్గుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గం సహకారంతో పెద్దపల్లి నియోజకవర్గానికి అనేక నిధులు మంజూరు చేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. రూపునారాయణపేట మానేరు వాగుపై హై లెవల్ వంతెన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటించి నిర్ణీత గడువులోగా ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రభుత్వ అధికారులు, సింగిల్ విండో చైర్మన్, పలు గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ,యూత్ నాయకులు, గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

రాజేంద్రనగర్ జోన్‌లో ఘనంగా పీఎం స్ట్రీట్ వెండర్స్ ఆత్మ నిర్భార్ నిధి మహోత్సవ్ కార్యక్రమం

రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 11 తెలంగాణ పత్రిక

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని బండ్లగూడలోని ప్రైడ్ ఓఎస్ ఫంక్షన్ హాల్‌లో జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ జోన్ స్థాయిలో పీఎం స్ట్రీట్ వెండర్స్ ఆత్మ నిర్భార్ నిధి మహోత్సవ్ కార్యక్రమాన్ని జోనల్ కమిషనర్, రాజేంద్రనగర్ జోన్ వారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్, తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలు శ సదాలక్ష్మి పాల్గొన్నారు. కార్యక్రమంలో 320 మంది వీధి వ్యాపారులు (స్ట్రీట్ వెండార్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఎం స్వానిధి పథకం ద్వారా లబ్ధి పొందిన వీధి వ్యాపారులకు సంబంధించిన ఫోటో గ్యాలరీని ఆరు సర్కిళ్ల వారీగా ఏర్పాటు చేసి ప్రదర్శించడం జరిగింది.





వీధి వ్యాపారులు తయారుచేసిన వివిధ ఆహార పదార్థాలతో ఫుడ్ స్ట్రీట్ ఫెస్టివల్‌ను నిర్వహించారు. పీఎం స్ట్రీట్ వెండర్స్ ఆత్మ నిర్భార్ నిధి పథకం కింద రుణాలు పొంది, రుణ వాయిదాలను సక్రమంగా తిరిగి చెల్లించిన 24 మంది మహిళా వీధి వ్యాపారులు, దివ్యాంగులు, విజయగాథలు సాధించిన లబ్ధిదారులను ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా గుర్తించి వారి విజయా లను వివరించారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమి షనర్లు ఎల్.పి. మల్లయ్య, పి. పాపయ్య, వి. సురేం దర్, అహ్మద్ సైఫుల్లా, అరుణ కుమారి, ప్రాజెక్ట్ ఆఫీసర్లు వై. కరుణాకర్, యుగంధర్ రెడ్డి, స్వాతి మరియు కమ్యూనిటీ ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.

రాంపూర్ గ్రామ రైతు వేదికలో సాగుభూమి సంరక్షణపై ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం







కల్వకుర్తి నవంబర్ 11 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం, రాంపూర్ గ్రామ రైతు వేదికలో ఏవోరేణుక చక్రవర్తి ఆధ్వర్యంలో సాగుభూమి సంరక్షణ కార్యక్రమం (ఖేత్ బచావో అభియాన్) నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆత్మ డా.మధుమోహన్ ,. డి ఆర్ శ్రీకృష్ణ డా.సుధీర్ ,పాల్గొని రైతులకు సాగుభూమి పరిరక్షణ, నేల సారవంతం పెంపు, భూసార పరీక్షల ప్రాముఖ్యత, సమతుల్య ఎరువుల వినియోగం, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. అదేవిధంగా వ్యవసాయ ప్రాథమిక పాఠశాల ప్రారంభం గురించి వివరించి, రైతులకు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించడం, కొత్త సాగు విధానాలను నేర్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వివరించారు. రైతులు భూమిని సంరక్షించుకుంటూ, భవిష్యత్ తరాలకు సారవంతమైన సాగుభూమిని అందించాలని సూచించారు. నికరమైన మార్కెట్ రేటు కలిగిన కూరగాయలు పండించండి అని తెలిపారు. మనదేశంలో ఒక కోటి 50 లక్షల టన్నుల పంటలు పండిస్తున్నారని తెలిపారు. రైతులు పంట వివరాల కోసం: 8096248866,9490028072 నెంబర్స్ కు సంప్రదించవలసిందిగా శాస్త్రవేత్తలు తెలిపారు. అనంతరం రాంపూర్ గ్రామానికి చెందిన చిన్న హరి మోహన్ రెడ్డి వ్యవసాయ పొలంలో వరిసాగు గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం చాలా ఎక్కువ దిగుబడి వచ్చిందని తెలుసుకొని ఇక్కడికి విచ్చేసిన రైతులు, వ్యవసాయ అధికారులు, రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ తదితరులు పంటను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్, ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు, ఏపీవో శివకుమార్, ఏడిఐ శోభారాణి, ఏవో రేణుక చక్రవర్తి, ఏ ఈ ఓ లు శ్రీనాథ్, అనిత, మహారాజా కంపెనీ చైర్మన్ పెద్ద హరి మోహన్ రెడ్డి ,హనుమాన్ టెంపుల్ చైర్మన్ మధు వెంకట రెడ్డి, మాజీ ఎంపిటిసి కటికల యాదయ్య,మాజీ సర్పంచులు: యాదయ్య,శ్రీనివాసాచారి,మాజీ ఉప సర్పంచ్ యెన్నం మోహన్ రెడ్డి,వార్డు సభ్యులు.లాలమ్మ-జంగయ్య, కాకి రాము,గ్రామ రైతులు,చిన్న హరి మోహన్ రెడ్డి, కృష్ణ రెడ్డి, అశోక్ రెడ్డి, సలీం, పెంటయ్య, బోదాస్ నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు





-నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 11:

స్వాతంత్ర సమర యోధుడు, భారతదేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరై మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాటంలో, దేశ విద్యా వ్యవస్థ నిర్మాణంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలను కొనియాడారు.ఇక్కడ జిల్లా రెవెన్యూ శాఖ అధికారి, ఇంచార్జి మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి జయశ్రీ, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతాం

-రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
-కాంగ్రెస్ పార్టీలో చేరిన దమ్మన్నపేట ఆత్మకూరు సర్పంచులు

జగిత్యాల, నవంబర్ 11 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల గ్రామాల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి కాంగ్రెస్ పార్టీలోకి సర్పంచులు రావడం సంతోషకరమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దమ్మన్నపేట సర్పంచ్ ముదాం గౌతమి జానారెడ్డి ఆత్మకూరు గ్రామ సర్పంచ్ దమ్మన్నపేట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా కండువాలు కప్పి మంత్రి లక్ష్మణ్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో ఏనాడు ప్రజా సమస్యలు పట్టించుకోలేదని అన్నారు. 2014 నుండి 2023 వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం నేనే రాజులం మేమే మంత్రులం అన్న చందంగా వ్యవహరించారని అన్నారు. బీఆర్ఎస్ పాలను గమనించిన ప్రజలు మార్పు కోరి ప్రజా ప్రభుత్వానికి అవకాశం కల్పించారని మంత్రి తెలిపారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు అందించడంతో పాటు రేషన్ కార్డుల పై సన్న బియ్యం అందిస్తున్నామని మంత్రి అన్నారు. 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందించడంతో పాటు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు సౌకర్యం కల్పించినట్లు మంత్రి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను అమలు చేసి తీరుతామని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రెండు గ్రామాల ప్రజల సర్పంచులు అభివృద్ధిని ఆకాంక్షించి కాంగ్రెస్ పార్టీలోకి రావడాన్ని ఆహ్వానిస్తున్నామని మంత్రి తెలిపారు. రెండు గ్రామాల అభివృద్ధికి తన వంతుగా 100 శాతం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు సంక్షేమ పథకాలు అమలుకు ప్రత్యేక చొరవ తీసుకుంటానని మంత్రి తెలిపారు. అంతకు ముందు గొల్లపల్లి మండలం రంగధాంపల్లి గ్రామంలో నర్మెట్ల మౌనిక మహేష్ లకు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని మంత్రి ప్రారంభించారు. రంగధాంపల్లి గ్రామానికి చెందిన ఎద్దు శంకరయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా శంకరయ్యను మంత్రి లక్ష్మణ్ కుమార్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్ నిశాంత్ రెడ్డి కటారి చంద్రశేఖర్ రావు రంగదాంపల్లి సర్పంచ్ అనిల్ గొల్లపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు పాల్గొన్నారు.

విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యం -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లిజిల్లా ప్రతినిధి:
(తెలంగాణ పత్రిక) : నవంబర్ 11



బుధవారం స్వతంత్ర భారతదేశ తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతిని పురస్కరించుకుని ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనారిటీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, మైనారిటీ నాయకులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. మైనారిటీల సంక్షేమం, విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతో పాటు స్వతంత్ర భారతదేశ విద్యా వ్యవస్థ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. విద్యను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావడం, జాతీయ సమగ్రత, మతసామరస్యం, సమానత్వం, సామాజిక అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. విద్య ద్వారానే వ్యక్తిగత వికాసంతో పాటు సమాజం, దేశం అభివృద్ధి చెందుతాయని తెలిపారు. జిల్లాలో మైనారిటీల సంక్షేమం, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యార్థుల ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తూ సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని క్రమశిక్షణ, పట్టుదల, నిబద్ధతతో విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి డా కుమారస్వామి, యువజన సర్వీసులు క్రీడల శాఖ అధికారి రఘు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ అబ్దుల్ హఫీజ్, మొహమ్మద్ మిరాజ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, జామా మస్జిద్ అధ్యక్షులు మొహమ్మద్ హబీబ్, మైనార్టీ జిల్లా నాయకులు మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు రాజ్ మహమ్మద్, మైనార్టీ నాయకులు వలీ పాషా, అక్కని, నజీమ్, యాకుబ్, సాజిద్ వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అసంపూర్తిగా ఉన్న3 మూడు ఇండ్లకు. సిమెంటు అందించిన ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి నవంబర్ 11 తెలంగాణ పత్రిక





కల్వకుర్తి నియోజకవర్గం కల్వకుర్తి మున్సిపాలిటీ 16వ వార్డు శివాలయం కాలనీ చెందిన శ్వేత కి , 9వ వార్డు రాధాకృష్ణ కాలానికి చెందిన శేఖర్ మహేష్ కు తమ ఇంటి నిర్మాణం సిమెంట్ లేక ఇబ్బంది పడుతున్నామని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి 3 కుటుంబాల ఇంటికి సిమెంట్ ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ స్పెషల్ నాలెడ్జ్ పర్సన్ కుడుముల మనోహర్ రెడ్డి,ఆర్యవైశ్య సంఘం నాయకులు దాచేపల్లి శ్రీనివాసులు, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు దారమోని గణేష్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు గంధం ప్రసాద్, శ్రీనివాసులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యాకాల భీమయ్య, కంఠం రవి, తుర్కలపల్లి కంటెస్టెడ్ సర్పంచ్ శేఖర్ గౌడ్, మైనార్టీ సీనియర్ నాయకులు ఖాజా, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగాల నిర్వహణ డేటా నమోదుపై మార్గదర్శకాలు

జగిత్యాల, నవంబర్ 11 (తెలంగాణ పత్రిక):





జగిత్యాల జిల్లాలో పంట కోత ప్రయోగాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన రాష్ట్ర గణాంక శాఖ అధికారులు జగిత్యాల జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి జి. సత్యం ఆధ్వర్యంలో హైదరాబాద్ రాష్ట్ర గణాంక శాఖకు చెందిన గణాంక అధికారి వి. శ్రీనివాస్ ఉప గణాంక అధికారి పులి రాజు జగిత్యాల జిల్లాలో పర్యటించి క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న పంట కోత ప్రయోగాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గణాంక అధికారి ఎస్ఓ వేణుగోపాల్ ఉప గణాంక అధికారులు నరేష్ రాజేష్ మధు గజేంద్ర ప్రసాద్ మండల ప్రణాళిక గణాంక అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని కోడిమ్యాల మండలం తిప్పాయిపల్లి గ్రామం వెల్గటూర్ మండలం బెర్సాని గ్రామం మెట్పల్లి మండలం విత్తంపేట గ్రామాలలో పర్యటించి వరి పంట దిగుబడుల అంచనా కోసం నిర్వహించిన పంట కోత ప్రయోగాల ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు నిర్దేశిత నిబంధనలకు అనుగుణంగా పంట కోత ప్రయోగాలను పారదర్శకంగా ఖచ్చితత్వంతో నిర్వహించాలని సూచించారు. పంట కోత ప్రయోగాల ద్వారా సేకరించిన దిగుబడి వివరాలు అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంటాయని ఈ ఫలితాల ఆధారంగానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగంలో పంట దిగుబడులను అంచనా వేసి తదనుగుణంగా వివిధ వ్యవసాయ ప్రణాళికల విధానాలు కార్యక్రమాలను రూపొందిస్తాయని తెలిపారు. అనంతరం జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని ముఖ్య ప్రణాళికాధికారి కార్యాలయంలో ప్రణాళిక శాఖ సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించి పంట కోత ప్రయోగాల నిర్వహణ డేటా నమోదు ఫలితాల ఖచ్చితత్వం ప్రభుత్వ మార్గదర్శకాల అమలు పై సమీక్షించారు.

చుక్కాపూర్ లో కాలూరిబాలమ్మ కుటుంబాన్ని పరామర్శించిన పాపిశెట్టి రామన్న

కల్వకుర్తి నవంబర్ 11 తెలంగాణ పత్రిక



తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామానికి చెందిన కాలూరి బాలమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ లిపాపిశెట్టి రామన్న వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాలమ్మ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపిన పాపిశెట్టి రామన్న బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శృతిలయ కల్చరల్ అకాడమీ చైర్మన్ దార్ల చిత్తరంజన్ దాస్ రామన్న మిత్ర మండలి సభ్యులు , శ్రీను నాయక్, భుజంగం, ఎర్ర శీను, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ వీసీపై కుట్రలు చేస్తే సహించం: వేముల మహేందర్ గౌడ్ ఫైర్

-బీసీలను టార్గెట్ చేస్తే బుద్ధి చెబుతామని హెచ్చరిక..
-జానయ్యకు మద్దతుగా భూపాలపల్లి బీసీలు-కుట్రదారులను బయటపెట్టాలని డిమాండ్..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక) నవంబర్ 11



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి (వీసీ) గా తొలిసారిగా బీసీ బిడ్డ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య నియమితులైతే, ఆయనపై కావాలనే కుట్రలు చేస్తున్నారని, ఇది బీసీ సమాజం సహించబోదని సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ తీవ్రంగా హెచ్చరించారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. “మహిళను అడ్డంపెట్టి బీసీలను దోషులుగా చిత్రీకరించాలని చూస్తున్నారు” “మొట్టమొదటిసారిగా ఒక బీసీ వ్యక్తికి వీసీ అవకాశం వస్తే, కొంతమంది అగ్రకుల భావజాలం ఉన్న వ్యక్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఒక మహిళా ప్రొఫెసర్ ను పావుగా వాడుకుని, బీసీ వీసీపై లేనిపోని ఆరోపణలు చేస్తూ, యూనివర్సిటీలో రాజకీయం చేస్తున్నారు. నిజంగా మహిళను వేధిస్తే, వీసీ అయినా సరే శిక్షించాల్సిందే. కానీ పోలీస్ విచారణ జరుగుతుండగానే, రాజకీయ ప్రోద్బలంతో నిరసనలు చేయడం వెనుక పెద్ద కుట్ర ఉంది” అని ఆయన ఆరోపించారు.

“సీఎం జోక్యం చేసుకోవాలి”

“ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకొని నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలి. ప్రభుత్వం విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చాలి. అసలు దోషులెవరో, కుట్రదారులు ఎవరో బయట పెట్టాలి. మహిళ పేరుతో యూనివర్సిటీని అడ్డాగా చేసుకొని రాజకీయం చేస్తే, భూపాలపల్లి జిల్లా నుండి మొదలుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీలే బుద్ధి చెబుతారు” అని వేముల మహేందర్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ వీసీకి అండగా తామంతా ఉంటామని, బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే కుట్రలను తిప్పికొడతామని ఆయన తేల్చి చెప్పారు.

యాసంగిలో వరి సాగుకు దూరంగా ఉండాలి

-ఎల్నినో ప్రభావంతో కరువు పరిస్థితులు వచ్చే అవకాశం
-వ్యవసాయ శాఖ అధికారి బాబురావు



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 11 తెలంగాణ పత్రిక

మణుగూరు: రానున్న యాసంగి సీజన్‌లో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగుకు దూరంగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారి బాబురావు సూచించారు. నీటి లభ్యత, విద్యుత్ సరఫరా సమస్యలను ముందుగానే దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని కోరారు. మణుగూరు మండలం చిన్న రాయిగూడెం గ్రామంలో బుధవారం యాసంగి సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం, కరువు పరిస్థితులపై రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ అధిక నీటి అవసరం ఉండే వరి సాగు చేపడితే భవిష్యత్తులో సాగునీటి కొరతతో పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. రైతులు తక్కువ నీటితో సాగు చేసుకునే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకొని వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని కోరారు. ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టడం ద్వారా కరువు పరిస్థితుల్లో పంట నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఫారెస్ట్ అధికారికి జింక పిల్ల అప్పగింత

కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 11.



కోటగిరి మండల కేంద్రంలో వ్యవసాయ క్షేత్రంలో లభించినటువంటి జింకపిల్లను బుధవారం నాడు తెల్ల రవికుమార్ యువసేన ఆధ్వర్యంలో ఫారెస్ట్ అధికారులకు మరియు కోటగిరి ఎస్సై శ్రీనివాస్ యాదవ్ కు అప్పగించారు. కోటగిరి మండలం బిఆర్ఎస్ నాయకులు తేల్ల రవికుమార్ వన్యప్రాణుల సంరక్షణలో భాగంగా మానవ దృక్పథం చాటుకున్న తేల్ల రవికుమార్ కు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో తేళ్ల రవి అన్న యువసేన సభ్యులు కమ్మరి మంజునాథ్ రుద్రంగి సందీప్ శివ రఘువీర్ చిత్తరి సంజు వడ్ల ఉమాకాంత్ గాండ్ల పవన్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చదువే విద్యార్థి ప్రగతికి ఆధారం



-విద్యార్థి దశ నుంచే ప్రణాళిక ప్రకారం అభ్యసించాలి
-ఆదర్శమూర్తులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 11:

విద్యార్థి ప్రగతికి చదువే ఆధారంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని 20 పాఠశాలల్లో హెచ్ డీ ఎఫ్ సీ బ్యాంక్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద సీఎస్ఆర్ ఇటీవల స్మార్ట్ క్లాస్ రూమ్ లు ఏర్పాటు చేయగా , సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ ఎం పీ హెచ్ ఎస్ లో ఏర్పాటు చేసిన స్మార్ట్ క్లాస్ రూమ్ ను ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బుధవారం హాజరై ప్రారంభించారు. జిల్లాలోని 20 పాఠశాలల్లో ఆయా పాఠశాలల్లో ఒక గదికి రంగులు వేసి..నాలుగు ఫ్యాన్లు, లైట్లు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్, 10 డెస్క్ లు, యూపీఎస్ లు కూడా ఏర్పాటు చేయించారు. జిల్లాలోని సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ ఎంపీ హెచ్ఎస్, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని తారాక రామ నగర్ ఎంపీపీఎస్, తంగళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ , తంగళ్లపల్లి మండల కేంద్రంలోని



ఆర్టీసన్ కాలనీ ఎంపీపీఎస్, తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, గంభీరావుపేట మండలం లింగన్నపేట జడ్పీ ఉన్నత పాఠశాల, గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట ఎంపీపీఎస్, ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ ఎంపీపీఎస్, ఎల్లారెడ్డిపేట మండలం దుమాల ఎంపీపీఎస్, చందుర్తి మండలం మల్యాల జడ్పీ ఉన్నత పాఠశాల, చందుర్తి మండలం సనుగుల ఎంపీపీఎస్, వేములవాడ మండలం రుద్రవరం జడ్పీ ఉన్నత పాఠశాల, వేములవాడ పట్టణంలోని ఎంపీపీఎస్, వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి ఎంపీపీఎస్, కోనరావుపేట మండలం నిజామాబాద్ ఎంపీపీఎస్, రుద్రంగి ఎంపీపీఎస్ లో ఆయా సౌకర్యాలు కల్పించారు.

జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ, శ్రద్ధతో సౌకర్యాలు

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక చొరవ, శ్రద్ధతో జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలు, హాస్పిటల్ లలో సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయి. పలు బ్యాంకుల ఆధ్వర్యంలో సీ ఎస్ ఆర్ కింద వసతులు కల్పిస్తున్నారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో సీ ఎస్ ఆర్ కింద 22 లక్షల రూపాయలతో విద్యార్థుల సౌకర్యార్థం 145 బెడ్స్, పరుపులు ఏర్పాటు చేయించారు. హెచ్ డీ ఎఫ్ సీ బ్యాంక్ ఆధ్వర్యంలో కోటి రూపాయలతో స్మార్ట్ క్లాస్ రూమ్ లు ఏర్పాటు చేయించారు. త్వరలో జిల్లాలోని పలు ఆసుపత్రులు, అంగన్వాడీల్లో సీ ఎస్ ఆర్ కింద వసతుల కల్పన పనులు మొదలు కానున్నాయి. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వ్యక్తి



వికాసం, అభివృద్ధికి చదువు ఒక ఆయుధంగా ఉపయోగ పడుతుందని వివరించారు. ఎందరో ఆదర్శ వ్యక్తులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదిగారని గుర్తు చేశారు. బీఆర్ అంబేద్కర్, మౌలానా అబుల్ కలాం ఆజాద్, ఏపీజే అబ్దుల్ కలాం వారి విద్యాభ్యాస కాలంలో ఎన్నో కష్టాలు పడి ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేశారని, దేశ నిర్మాణంలో విశేష సేవలు అందించారని కొనియాడారు. అలాగే ఇన్ఫోసిస్ చైర్మన్ నారాయణమూర్తి భార్య సుధా మూర్తి విద్యాభ్యాసం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆదర్శమూర్తుల ఉన్నతమైన విలువలు, దేశానికి, సమాజానికి అందించిన సేవలను ప్రతి విద్యార్థి స్ఫూర్తిదాయకంగా తీసుకొని ప్రణాళిక ప్రకారం చదవాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి తాము పుట్టిన ప్రాంతం, మాట్లాడే భాష, ఆర్థిక పరిస్థితి, కుటుంబ నేపథ్యం ఏవీ కూడా ఉన్నత విద్యాభ్యాసానికి అడ్డు రావని, ప్రతిభ చూపేందుకు అడ్డంకులు కావని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి అన్ని పాఠ్యాంశాలపై పట్టు సాధించి మంచిగా చదివి తాము అనుకున్న ఉన్నత ఉద్యోగాలు, స్వయం ఉపాధి, వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యార్థితో మార్పు సాధ్యమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాధికారి విజ యే సాగర్, తహసీల్దార్ మహేశ్, లీడ్ బ్యాంక్ మేనే జర్ రాజీవ్ కుమార్, హెచ్ డీ ఎఫ్ సీ బాధ్యులు శ్రావ ణ్ కుమార్, నాగేశ్వరరావు, కమలాకర్, మండల విద్యా ధికారి దూస రఘుపతి, కాంప్లెక్స్ హెచ్ ఎం మోతి లాల్, ఏఏపీసీ చైర్ పర్సన్ తిప్పవరం సుధ, హెచ్ఎం చక్రవర్తుల రమాదేవి, వార్డు కౌన్సిలర్ లింగంపల్లి భాగ్యలక్ష్మి, దొంతినేని కళ్యాణి తదితరులు ఉన్నారు.

హైస్కూల్ కు డిజిటల్ బోర్డు బెంచీలు ఫ్యాన్స్ విరాళం



రాజన్న సిరిసిల్ల తెలంగాణ పత్రిక నవంబర్ 11:

జిల్లాలోని వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామ హై స్కూల్ లో, హెచ్ డి ఎఫ్ సిబ్యాంక్ వారు, పద వ తరగతి విద్యార్థులకు కూర్చోవటానికి, బెంచీలు, ఫ్యాన్స్, డిజిటల్ బోర్డు, ఇవ్వటం జరిగింది,, ఇట్టి కార్యక్రమం లో, సర్పంచ్ ఊరడి సునీత రాజిరెడ్డి, స్కూల్ చేర్మెన్ రాధారపు లావణ్య,వార్డు సభ్యులు, తునికి స్వరూప నరేష్, గుండెల్లి శ్రీనివాస్, వంకయల మహేశ్వర్, సింగల్ విండో చేర్మెన్ పిల్లి కనుకయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కత్తి కనుకయ్య, మాజీ సర్పంచ్ ఊరడి రాంరెడ్డి, హై స్కూల్ హెచ్ఎం,మాధవి లత, యుపిఎస్ హెచ్ఎం. వంకయల లక్షి రాజాం ఉటీచర్స్, పాల్గొన్నారు.

యధావిధిగా ఉమ్మడి నిజాంసాగర్ ప్రెస్ క్లబ్ కొనసాగింపు

-నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక. -అధ్యక్షుడిగా లక్ష్మణ్ దాస్



జుక్కల్ ఆర్సీ / తెలంగాణ పత్రిక

ఉమ్మడి నిజాంసాగర్ ప్రెస్ క్లబ్ యధావిధిగా కొనసాగుతుందని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లక్ష్మణ్ దాస్ స్పష్టం చేశారు. బుధవారం నిర్వహించిన ప్రెస్ క్లబ్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా లక్ష్మణ్ దాస్, ఉపాధ్యక్షులుగా కాశయ్య ఆంధ్రజ్యోతి, హుల్లాజి చట్టం, ప్రధాన కార్యదర్శిగా ఊరటి వెంకటి జ్యోతి, కోశాధికారిగా అబ్దుల్ అజీజ్ తెలంగాణ పత్రిక ఎన్నికయ్యారు. సలహాదారులుగా షరీఫ్ ప్రజాదర్బార్, చాకలి రమేష్ విజయక్రాంతి, పోచయ్య నవతెలంగాణ, సోపాన్ ప్రజాజ్యోతి, లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు లక్ష్మణ్ దాస్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రెస్ క్లబ్‌లో 22 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. వ్యక్తిగత విభేదాల కారణంగా ప్రెస్ క్లబ్‌కు దూరమైన జర్నలిస్టు మిత్రులు తిరిగి రావడానికి ఎల్లప్పుడూ స్వాగతం ఉంటుందని పేర్కొన్నారు. జర్నలిస్టుల ఐక్యత, పరస్పర సహకారంతో ప్రెస్ క్లబ్‌ను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు సమష్టిగా కృషి చేస్తామని అన్నారు.

నూతన గృహప్రవేశ వేడుకకు హాజరైన మాజీ ఉపసభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి.



మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 11 నవంబర్

మెదక్ పట్టణానికి చెందిన న్యాయవాది అబ్బరబోయిన. రవీందర్ నూతన గృహప్రవేశ వేడుకకు బుధవారం మాజీ ఉపసభాపతి ఎం. పద్మా దేవేం దర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహంలో నిర్వహి ంచిన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని రవీందర్ కుటుంబ సభ్యులను ఆప్యా యంగా పలకరించారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన రవీందర్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన ఇంటిలో కుటుంబ సభ్యులందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, వారి కుటుంబంలో సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల. మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల. ఆంజనేయులు,నాయకులు న్యాయవాది జీవన్ రావు, మాయ మల్లేశం,మోచి.కిషన్, సాదిక్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

హైదరాబాద్, నవంబర్ 11(జూబ్లీ హిల్స్, తెలంగాణ పత్రిక):



ఆర్థిక ఇబ్బందులతో మానసిక ఆవేదనకు గురైన ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మధురానగర్‌లోని ఎస్.ఆర్.టీ నగర్‌లో నివాసం ఉంటున్న సాయిరాం (32) బుధవారం ఉదయం 6 గంటల సమయంలో తన ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు టవల్‌తో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు ఫుడ్ బిజినెస్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే మనస్తాపానికి గురై ఈ అఘాయిత్యానికి పాల్పడి ఉండవచ్చని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. ఘటనపై బోరబండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యా రంగానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయం

-ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి వేడుకలు
-నేటి యువతకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం ఆదర్శనీయం
-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 11 నవంబర్

విద్యా వైతాళికుడు, భారతదేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం నేటి యువతకు ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ హాజరై, మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటా నికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ



నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 1923లో కేవలం 35 సంవత్సరాల వయసులోనే ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీకి అతి పిన్న వయస్కుడైన అధ్యక్షుడిగా మౌలా నా అబుల్ కలాం ఆజాద్ ఎన్నికయ్యారని తెలిపారు. ఆయన జయంతి రోజును జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నా మని పేర్కొన్నా రు. దేశ తొలి విద్యా శాఖ మంత్రిగా విద్యారంగ అభివృద్ధికి, విద్యా సంస్కరణలకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయ మని కొనియాడారు. ఆధునిక విద్యా విధానాలు, విద్యా ప్రణాళికల రూప కల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొ న్నారు. అప్పటివరకు అమలులో ఉన్న విద్యా విధా నాల్లో మార్పులు తీసుకువచ్చి, దేశ అవసరాలకు అనుగుణంగా నూతన విద్యా విధానానికి పునాదులు వేశారని వెల్లడించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలు, దేశభక్తి, విద్యారంగానికి ఆయన చేసిన సేవలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని, విద్యకు ప్రాధాన్యతనిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎంతో ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగినప్పటికీ ఎలాంటి స్వార్థం లేకుండా దేశ సేవకే తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొని, ఎన్ని సవాళ్లు ఎదురైనా వెనుకడుగు వేయకుండా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారని తెలిపారు. దేశానికి ఆయన అందించిన విశిష్ట సేవలను గుర్తించి, భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న'తో సత్కరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టీఆర్పీ భూపాలపల్లి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా మామిడి శ్రీకాంత్ నియామకం

-నియామక పత్రాన్ని అందించిన తీన్మార్ మల్లన్న..

జయశంకర్‌భూపాలపల్లిజిల్లా ప్రతినిధి :(తెలంగాణ పత్రిక): నవంబర్ 11

జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా మామిడి శ్రీకాంత్‌ను నియమించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ చేసిన సూచన మేరకు ఈ నియామకం చేపట్టగా, తీన్మార్ మల్లన్న స్వయంగా మామిడి శ్రీకాంత్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. తన పుట్టినరోజు సందర్భంగా జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా నియామకం కావడం ఎంతో సంతోషంగా ఉందని శ్రీకాంత్ ఆనందం



వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మాట్లాడుతూ.. భూపాలపల్లి జిల్లాలో యువతను పెద్ద ఎత్తున తెలంగాణ రాజ్యాధికార పార్టీ వైపు నడిపించాలని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీ ఆశయాలు, సిద్ధాంతాల కోసం యువత క్రియాశీలకంగా పనిచేయాలని సూచించారు. అనంతరం నూతనంగా నియమితులైన మామిడి శ్రీకాంత్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్నకు, జిల్లా అధ్యక్షుడు రవి పటేల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో యువతను పెద్ద ఎత్తున పార్టీలోకి తీసుకువస్తానని, పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలకు కట్టుబడి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ క్రియాశీలకంగా పనిచేస్తానని శ్రీకాంత్ తెలిపారు.

అగ్రిగోల్డ్ బాధితులు 16న రావాలి

-జిల్లా పోలీస్ కార్యాలయంలో వివరాల నమోదు
-జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 11 నవంబర్

మెదక్ జిల్లాలో అగ్రిగోల్డ్ బాండ్లు కొనుగోలు చేసి బాధితులుగా ఉన్నవారు ఈ నెల 16వ తేదీన మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయానికి రావాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ సూచించారు. అగ్రిగోల్డ్ బాండ్ బాధితుల వివరాల సేకరణలో భాగంగా సీఐడీ అధికారులు జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి వివరాలు సేకరించనున్నారు.



ఈ నేపథ్యంలో జిల్లాలో అగ్రిగోల్డ్ బాండ్లు కలిగి ఉండి, బాధితులుగా ఉన్నవారు నిర్ణీత తేదీన కార్యాలయానికి హాజరై తమ వివరాలను సంబంధిత అధికారులకు అందజేయాలని ఎస్పీ తెలిపారు. బాధితులు తమ వద్ద ఉన్న అగ్రిగోల్డ్ బాండ్లు, రసీదులు, ఇతర సంబంధిత ఆధారాలు, గుర్తింపు కార్డులను వెంట తీసుకురావాలని సూచించారు.

రాయికల్‌లో ఘనంగా ప్రారంభమైన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్



రాయికల్ మండల నవంబర్ 11(తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని 3వ వార్డులో గల సీడెం భీం మైదానంలో (ఆర్డి పిల్ మ్ సీసీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ (సీజన్--1) ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి రాయికల్ మాజీ సర్పంచ్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర మచ్చ నారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెడ చిన్న ధర్మపురి కలిసి టాస్ వేసి టోర్నమెంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించిన ప్రథమ విజేత జట్టు క్రీడాకారులకు రూ.50,000 నగదు బహుమతిని బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ భోగ శ్రావణి ప్రవీణ్ అదేవిధంగా ద్వితీయ విజేత జట్టు



క్రీడాకారులకు రూ.30,000 నగదు బహుమతిని రాయికల్ మాజీ సర్పంచ్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ మచ్చ నారాయణ చేతుల మీదుగా అందజేయనున్నారు. టోర్నమెంట్లు జగిత్యాల జిల్లా స్థాయిలో నిర్వహించనున్న ఈ టోర్నమెంట్లో 14 మండలాల నుండి 14 జట్లను ఎంపిక చేసామని నిర్వాహకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల మహేష్, పట్టణ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నవేణి వేణు, దిశ కమిటీ సభ్యులు భుక్యా నాయక్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న సంజీవ్, గుడికోట దేవాలయ చైర్మన్ మచ్చ శ్రీధర్, సామల్ల సతీష్, లింగ శ్రీను,టోర్నమెంట్ నిర్వాహకులు: పెండెం చంద్రశేఖర్, సుంకె వంశీ, కొల నరేష్, ఫైజల్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక దివ్యాంగుల, వికలాంగుల ప్రత్యేక వైద్య శిబిరం

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 11:

మానసిక దివ్యాంగుల వికలాంగుల ప్రత్యేక వైద్య శిబిరం జిల్లా కలెక్టర్ గరీమా అగ్రవాల్, ఆదేశాల మేరకు, మానసిక దివ్యాంగుల, వికలాంగుల విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని కోనరావుపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జెడ్పి హెచ్ఎస్ లో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మానసిక దివ్యాంగు లైన విద్యార్థులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి, శారీరక మానసిక ఆరోగ్య పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వెంకటరమణ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. సైకాలజిస్ట్



డాక్టర్ అనూష విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిస్థితు లను అంచనా వేసి, అవసరమైన కౌన్సెలింగ్, సూచన లు అందించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ మాట్లాడుతూ, మానసిక దివ్యాంగులైన పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి అవసరమైన వైద్య సేవలు, చికిత్సలు నిరంతరం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులలో గుర్తించిన ఆరోగ్య సమస్యలకు తగిన వైద్యం అందించడంతో పాటు, ఆరోగ్య పరిరక్షణకు సంబంధిత శాఖల సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో సర్పంచి కాశి రామ్ ఎంపీడీవో శ్రీమతి స్నిగ్ధ రెడ్డి, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వెంకటర మణ, సైకాలజిస్ట్ డాక్టర్ అనూష, ప్రోగ్రామ్ అధికారు లు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సంపత్ కుమార్, వైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొ న్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి,

కొత్తచెరువు నాళాలు పున నిర్మాణం జరగాలని రేపు ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 11:

సిరిసిల్ల పట్టణంలోని కబ్జాకు గురైన కొత్తచెరువు నాలాల కాలువలను పునరుద్ధరించాలని కబ్జాదారుల నుంచి కాపాడాలని అనేక సంవత్సరాలుగా ఫిర్యాదు చేస్తున్న అధికారుల్లో చలనం లేనందున హైదరాబా దులోని జలవిహార్ లో గల నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ సచివాలయంలోని నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి కి ఫిర్యాదు చేయడం అలాగే పలుమార్లు జిల్లా కలెక్టర్ కలిసి ఫిర్యాదు చేయడం వలన నిన్నటి రోజు ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనకు రాగా రెవెన్యూ శాఖ నుంచి రావలసిన సర్వేయర్ వచ్చి వెళ్లిపోవడం వలన సర్వేయర్ వచ్చిన తర్వాతనే సర్వే చేస్తామని వచ్చిన అధికారులు కూడా తిరిగి వెళ్లిపోవడం జరిగిం ది ఇలా ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ కాలయా పన చేస్తూ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న పట్టించుకోకపోవడం వలన రేపు ఎమ్మార్వో కార్యాల యం ముందు ధర్నాకు పిలుపు ఇవ్వడం జరిగింది . గతంలో ఏదైతే కొత్త చేరువు నీరు వాటి సహజ





నాలాల ద్వారా సర్వేనెంబర్ 39 రోడ్డం ద్వారా మానే రు వాగులో కలిసేది ఆ నీరు అలా ప్రవహించినప్పుడు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేది ప్రస్తుతం కొత్తచెరువు నీటిని పై భాగంలో ఉన్నటువ ంటి శ్రీనగర్ కాలనీ నుంచి కచ్చా కాలువ ద్వారా తుమ్మలకుంటకు తరలించడం జరుగుతుంది . పైకి నీరు ప్రవహించలేక కాలువ గండ్లు పడి ఇళ్లలోకి నీరు చేరి కాలనీ అంతా తుంగమడుగులతో నిండి విషపురుగులు పాములతో మోకాలు లోతు నీరు ఇళ్ల ముందర చేరడం వలన ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు చిన్నపిల్లలు బయటకు రాలేని పరిస్థితి నెలకొని ఉన్న అధికారులు రాజకీయ నాయకులు ఓట్ల కోసం హామీలే ఇద్దరు తప్ప క్షేత్రస్థాయిలో పనిచేయరని కళ్ళ ముందు ప్రత్యక్షంగా కనబడుతూ ఉన్నది అధికారుల్లో చలనం వచ్చి పూర్వపు నాళాలు ఎలా ఉండెను అలా పునరుద్ధరించేంతవరకు ఏఐఎఫ్టీయూ న్యూ పక్షాన ఇక్కడి ప్రజల కోసం రోజువారి పోరాటాలు కొనసాగిస్తామని చెప్పి రేపటి ధర్నాను విజయవంతం చేయగలరని పిలుపునిస్తూ ఉన్నాం . ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టియును రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సోమిశెట్టి దశరథం నాయకులు, కొండ శ్యామ్, గుజ్జే దేవదాస్, పంతం సుజాత, కొనవేని భారత, గాజుల కళావతి, తడిగొప్పుల వజ్రవ్వ ఇంకా వరద బాధిత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

-సర్పంచ్-కవిత లింగమూర్తి..

-అంకుషాపురంలో మహిళా భవన నిర్మాణానికి శంకుస్థాపన-సర్పంచ్ దంపతుల చేతుల మీదుగా భూమిపూజ..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక) నవంబర్ 11

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం అంకుషాపురం గ్రామంలో మహిళా సాధికారత దిశగా మరో ముందడుగు పడింది. గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి సర్పంచ్ క్యాతరాజు కవిత -లింగమూర్తి దంపతులు ఘనంగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కవిత లింగమూర్తి మాట్లాడుతూ.. "మహిళల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది.



మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం. అందులో భాగంగానే మన గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో అత్యాధునిక వసతులతో మహిళా సమాఖ్య భవనాన్ని నిర్మిస్తున్నాం. ఈ భవనాన్ని అతి త్వరలోనే పూర్తి చేసి మహిళలకు అంకితం చేస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ భవనం ద్వారా గ్రామంలోని స్వయం సహాయక సంఘాల మహిళలు సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్ వంటి కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు శాశ్వత వేదిక లభిస్తుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో సమావేశాలకు సరైన భవనం లేక ఇబ్బందులు పడేవారమని, ఇప్పుడు ఈ భవనం నిర్మాణంతో ఆ సమస్య తీరుతుందని మహిళా సంఘాల నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గజ్జి కుమారస్వామి, సీఏ కోమల, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, మహిళా సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మిర్యాలగూడ లో జరిగే సదర్ ఉత్సవలను విజయవంతం చేయాలి,...అంజలి యాదవ్,,

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 11:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణం,, యాదవ్ సంఘ భవన్ లో త్వరలో జరగె సదర్ సమ్మేలనన్ని జయప్రదం చేయాలనీ పెద్ద ఎత్తున యాదవ్ సోదరులు హాజరై ఆ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంజలి యాదవ్ కోరారు. అనంతరం సదర్ ఉత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో యాదవ్ వెల్ఫేర్ సంగం అధ్యక్షులు చింతల చెరువు లింగయ్య యాదవ్, గౌరవ సలహా దారు గుండె బోయిన నాగేశ్వర్రావు యాదవ్, చేగొండి మురళీ యాదవ్,, సురేష్ యాదవ్, అంజి యాదవ్, బోర మారయ్య యాదవ్, మట్టపల్లి సైదులు యాదవ్,, చిమట ఎరయ్య యాదవ్, జవ్వాజి సత్య న్నారాయణ యాదవ్, చిలకల మురళి, ఉగ్గిది జానయ్య యాదవ్, కేపీ రాజు, జంగిలి గోపాలకృష్ణ, పట్టెం రామచంద్రయ్య యాదవ్, దొండ సురేష్, రాజు, జడ మధు, కుర్ర సాయి,ఊరిబండి శ్రీనివాస్, మండల రామ్మూర్తి, జీడయ్య యాదవ్, కానసాని సోమయ్య, ముక్క వెంకన్న యాదవ్, పేర్ల లింగయ్య, శ్రీనివాస్, కుమార్



యాదవ్ సోదరులు పెద్దఎతున్న పాల్గొన్నారు..

జగిత్యాల మున్సిపల్ ఆధ్వర్యంలో 28 షాపులకు రిజర్వేషన్ల కేటాయింపు - డ్రా నిర్వహణ



జగిత్యాల నవంబర్ 11 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పురపాలక సంఘం పరిధిలో వేలం ద్వారా కేటాయించనున్న 28 షాపులకు సంబంధించి ప్రభుత్వ నిబంధనలు మరియు రిజర్వేషన్ మార్గదర్శకాల ప్రకారం షాపుల కేటగిరీలను నిర్ణయించేందుకు బుధవారం డ్రా నిర్వహించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణావ్ తెలిపారు. ఈ డ్రా ద్వారా షాపులకు కేటాయించిన రిజర్వేషన్ల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. ఎస్సి (ఎస్సీ): షాప్ నంబర్లు 5/1, 7, 57, 4 -- 4 షాపులు - ఎస్టీ (ఎస్టీ): షాప్ నంబర్ 47 -- 1 షాపు. (దివ్యాంగులు): షాప్ నంబర్ 31 -- 1 షాపు - నాయీ బ్రాహ్మణులు మరియు రజకులు షాప్ నంబర్ 38 -- 1 షాపు టిఎల్ఎఫ్ : షాప్ నంబర్లు 50, 52, 58 -- 3 షాపులు - జనరల్: మిగిలిన 18 షాపులు ఈ విధంగా మొత్తం 28 షాపులకు రిజర్వేషన్ల వారీగా కేటాయింపులు ఖరారు చేయడం జరిగిందని తదుపరి షాపుల వేలం ప్రక్రియను నిర్ణీత ప్రభుత్వ నిబంధనలు మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు.

బీజేపీ కార్మిక విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కోల శ్రీకాంత్ గౌడ్

-కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

-బీజేపీ కార్మిక విభాగ రాష్ట్ర కన్వీనర్ అందె శ్రీనివాస్

సంగుసూరు,నవంబర్ 11(తెలంగాణ పత్రిక):



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్మిక విభాగంలో పారిశ్రామిక కార్మికుల విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సిద్ధిపేట జిల్లా నంగునూ రు మండల కేంద్రానికి చెందిన కోల శ్రీకాంత్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్మిక విభాగం రాష్ట్ర కన్వీనర్ అందె శ్రీనివాస్ అధికారిక నియామక పత్రాన్ని జారీ చేశారు. పార్టీ సిద్ధాం తాల పట్ల నిబద్ధత, సమాజం పట్ల బాధ్యత, క్రమశిక్షణ, ప్రజాసేవ పట్ల అంకితభావం, సమర్థవంతమైన సేవలను గుర్తించి ఈ నియామకం చేపట్టినట్లు నియామక పత్రంలో పేర్కొన్నారు. కార్మిక విభాగంలో పారిశ్రామిక కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతోపాటు, కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం పనిచేసే బాధ్యతను ఆయనకు అప్పగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన కోల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. పారిశ్రామిక రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కులు, వేతనాలు, ఉద్యోగ భద్రత, పని ప్రదేశాల్లో సౌకర్యాలు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తానని చెప్పారు. వారి సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంలో కార్మిక విభాగం కీలక పాత్ర పోషిస్తానన్నారు. ఈ నియామక ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని అందె శ్రీనివాస్ వెల్లడించారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పదాధికారులు, కార్యకర్తలు నూతనంగా నియమితులైన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడికి పూర్తి సహకారం, మద్దతు అందించాలని ఆయన కోరారు. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, వారి హక్కుల సాధన కోసం అంకితభావంతో పనిచేసి పార్టీ కార్మిక విభాగాన్ని మరింత బలోపేతం చేయాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షిస్తున్నాయి

రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..

-ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణ రావు..

-మొగుళ్ళ పల్లి మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణ రావు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :(తెలంగాణ పత్రిక) నవంబర్ 11



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలో పలు గ్రామా లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణ రావు. ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేహమని రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నా మని తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొగు ళ్ళపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు, మండల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిన పెద్దబొంకూరు మాజీ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు.



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి మండలం పెద్దబొంకుర్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కల్వల సంపత్ పలువురు వార్డు సభ్యులు, వారి అనుచరులు బుధవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ప్రభుత్వవిప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.గ్రామాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలోచేరినట్లు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణరావు మాట్లాడుతూ. ప్రజల సమస్యల పరిష్కారం పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ తెలిపారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నారని పార్టీలో చేరే వారికి అన్ని విధాలా అండగా ఉండి గ్రామ అభివృద్ధికి నిరంతరం పాటుపడతామని తెలిపారుఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, పెద్దబొంకూరు నాయకులు, కాంగ్రెస్పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఘనంగా జాతీయ మైనారిటీ దినోత్సవ వేడుకలు

-మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

-కామారెడ్డి జిల్లాఅదనపు కలెక్టర్ వి. విక్టర్



కామారెడ్డి ,నవంబర్ 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి సందర్భంగా జాతీయ మైనారిటీ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రెవెన్యూ అదనపు కలెక్టర్ వి. విక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి, కొబ్బరికాయ కొట్టి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య పోరాటంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు, స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యారంగ అభివృద్ధికి ఆయన అందించిన విశేష కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశంలో విద్యావ్యాప్తికి, సమాన అవకాశాల కల్పనకు ఆయన వేసిన పునాదులు నేటికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా, జాతీయ మైనారిటీ దినోత్సవంగా నిర్వహించుకోవడం ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకునే గొప్ప సందర్భమని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ అధికారులు, సిబ్బంది ప్రజలకు నిబద్ధతతో సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమ ంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ శశి కుమార్, టీజీఓ కార్యదర్శి సాయిరెడ్డి, ఉర్దూ అధికారి అర్షద్ అలీ, జూనియర్ అసిస్టెంట్లు సాయిలు, సత్యం, డీఈఓలు ఇర్ఫాన్, ఇక్రమ్, వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అవినీతి అధికారులను ప్రభుత్వ ఉద్యోగాల నుంచి శాశ్వతంగా తొలగించాలి.

-ఏసీబీకి పట్టుబడిన అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

కరీంనగర్ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)



ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులు కొందరు అవినీతికి పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని టిజేపి రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ ఆరోపించారు. లంచాలు తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడుతున్న అధికారుల వల్ల ప్రభుత్వ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతోందిని అవినీతికి పాల్పడి ఏసీబీకి పట్టుబడిన అధికారులపై సమగ్ర విచారణ జరిపి, నేరం నిరూపితమైన వారిని ప్రభుత్వ ఉద్యోగాల నుంచి శాశ్వతంగా తొలగించాలని తెలంగాణ జనతా పార్టీ (టిజేపీ) రాష్ట్ర అధ్యక్షులు కుతాడిశివరాజ్ డిమాండ్ చేశారు. ప్రజల పన్నులతో జీతాలు పొందుతూ ప్రజల నుంచే లంచాలు వసూలు చేసే అధికారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకూడదని అన్నారు. అవినీతి నిర్మూలనకు ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించాలి. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించి అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కుతాడి శివరాజ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

ఓటు హక్కుపై అవగాహనే ప్రజాస్వామ్యానికి పునాది

-ప్రజాస్వామ్య మనుగడకు ఓటు హక్కు అత్యంత కీలకం

-నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి,

-నంగునూరులో మండల స్థాయి వ్యాస రచన, ప్రశ్నోత్తర పోటీలు

నంగునూరు, నవంబరు 11(తెలంగాణ పత్రిక):

ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడకు ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రతి పౌరుడు ఓటు విలువను గుర్తించి బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అన్నారు. విద్యార్థి దశ నుంచే ఎన్నికల ప్రక్రియ, ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు విద్యార్థుల్లో ఓటరు చైతన్యం, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కల్పించే లక్ష్యంతో బుధవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో మండల స్థాయిలో ఓటరు అక్షరాస్యత సంఘాల ఆధ్వర్యంలో వ్యాసరచన, ప్రశ్నోత్తర పోటీలు నిర్వహించారు. సిద్దిపేట రెవెన్యూ విభాగాధికారి ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల వేదిక ఈ పోటీలను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, అంక్షాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగార్జునరెడ్డి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల వేదిక సిద్దిపేట జిల్లా ఆర్థిక కార్యదర్శి వై. రాం గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాది వంటివని, ఓటు అనేది



కేవలం హక్కు మాత్రమే కాకుండా సమాజం పట్ల ప్రతి పౌరుడికి ఉన్న బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, తమ కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించాలని సూచించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల వేదిక జిల్లా ఆర్థిక కార్యదర్శి వై. రాం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఓటరు అక్షరాస్యత సంఘాల ద్వారా విద్యార్థులకు ఎన్నికల వ్యవస్థపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని, విషయ పరిజ్ఞానాన్ని, వ్యక్తీకరణ నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు ప్రజాస్వామ్యంపై గౌరవాన్ని పెంచుతాయని అన్నారు. అంక్షాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగార్జునరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక బాధ్యతలను కూడా అలవర్చుకోవాలని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాలల విభాగంలో ప్రశ్నోత్తర పోటీల్లో నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాలకు చెందిన బి. రిష్వంత్ రెడ్డి (పదో తరగతి), అక్కెనపల్లి తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన ఎ. సచిత్ కుమార్ ప్రతిభ కనబరిచారు.వ్యాసరచన పోటీల్లో నర్మెట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి. రిష్వంత్, అక్కెనపల్లి తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన బి. శ్రీజని ప్రతిభ చాటుకున్నారు. కళాశాలల విభాగంలో ప్రశ్నోత్తర పోటీల్లో అక్కెనపల్లి తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన పి. అలేఖ్య, బి. కృష్ణవేణి ప్రతిభ కనబరిచారు. వ్యాసరచన పోటీల్లో నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన వి. నిహారిక, అక్కెనపల్లి తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన కె. రాహిత్య ప్రతిభ చాటుకున్నారు. ఈ సందర్భంగా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ముఖ్య అతిథులు అభినందించారు. విద్యార్థుల్లో ఓటు హక్కుపై అవగాహన పెంపొందించేందుకు భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల వేదిక నాయకుడు కొత్తపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

బాసర ఐఐఐటీ విద్యార్థులకు నిరంతరం సురక్షిత తాగునీరు అందించాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)

బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థులకు నిరంతరం పరిశుభ్రమైన, సురక్షితమైన తాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం బాసర ఐఐఐటీ (ఆర్జీయూకేటీ)లో విద్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి, క్యాంపస్‌లో నీటి సరఫరా సమస్యలు, ఇతర ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తాగునీటి నాణ్యతను పరీక్షించి, శుద్ధి చేసిన నీటిని మాత్రమే విద్యార్థులకు అందించాలని సూచించారు. నీరు ఎక్కడ కలుషితమవుతుందో గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని, తాగునీటితో పాటు రోజువారీ అవసరాలకు సరిపడా నీటిని నిరంతరం సరఫరా చేయాలని ఆదేశించారు.





విద్యార్థులు తమ సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఐఐఐటీ ఉపకులపతి గోవర్ధన్, ఓఎస్డీ మురళి దర్శన్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మల్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

-బ్యాంకు రుణాలు పూర్తిగా మాఫీ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి

-బీఎస్పీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు

-అడ్వకేట్ జగన్ మోహన్

నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)

నిర్మల్ జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, సాగునీటి కొరత, భూగర్భ జలాలు అడుగంటి పోవడం, పంటలు ఎండిపోవడం వంటి సమస్యలతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని బీఎస్పీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు అప్రకటిత విద్యుత్ కోతల కారణంగా వ్యవసాయ రంగం తీవ్రంగా దెబ్బతింటోందని, రైతులు, వ్యవసాయ కూలీలు జీవనోపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. నిర్మల్ జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను ప్రభుత్వం తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి, జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులు తీసుకున్న బ్యాంకు రుణాలను పూర్తిగా మాఫీ చేసి, పంట నష్టపోయిన



రైతులకు ఎకరాకు తగిన పరిహారం అందించాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రైతుబంధు వంటి పథకాలను అమలు కొంత వరకు చేసినప్పటికీ,రైతుల రుణ సమస్యలు,పంట నష్టాలు, గిట్టుబాటు ధరలు,సాగునీటి కొరత వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపలేకపోయిందని విమర్శించారు. ముఖ్యంగా పంట రుణమాఫీని విడతలవారీగా అమలు చేయడం, రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూడాల్సి రావడం వల్ల వడ్డీ భారం పెరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా కరోనా మహమ్మారి సమయంలో ప్రజలు ప్రాణభయంతో, ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పుడు అప్పటి ప్రభుత్వం వైద్య సదుపాయాలు, కరోనా పరీక్షలు, ఆక్సిజన్, ఆసుపత్రుల్లో పడకల లభ్యత వంటి అంశాల్లో ప్రజలకు తగిన భరోసా కల్పించలేకపోయిందనే విమర్శలు వచ్చాయని గుర్తుచేశారు. కరోనా నిర్వహణపై తెలంగాణ హైకోర్టు కూడా పలు సందర్భాల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించిందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా రైతుల కష్టాలు మాత్రం మారడం లేదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకే పరిమితం కాకుండా రైతాంగానికి శాశ్వత భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే స్పందించి, నిర్మల్ జిల్లా రైతులను ఆదుకోవాలని బీఎస్పీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ డిమాండ్ చేశారు.

ఈదులగూడ జంక్షన్ వద్ద 100 ఫీట్ల సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం... ఎమ్మెల్యే బిఎల్ఆర్



-పట్టణ ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా ప్రమాదాల నివారణే లక్ష్యంగా రోడ్డు నిర్మాణం

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 11:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడ జంక్షన్ వద్ద ప్రజలకు రాకపోకల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా, ప్రధాన రహదారిపై సురక్షితంగా ప్రయాణించేలా ప్రమాదాల నివారణ లక్ష్యంగా చేపట్టిన 100 ఫీట్ల సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ఈరోజు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు, ట్రాఫిక్ సమస్యలను తగ్గించి ప్రమాదాల



నివారణకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈదులగూడ జంక్షన్ వద్ద 100 ఫీట్ల సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తయితే పట్టణం నుంచి ప్రధాన రహదారిపైకి వెళ్లే వాహనదారులకు, ప్రజలకు మరింత సౌకర్యవంతమైన రాకపోకలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రూ.4.92 కోట్లతో తొర్రూరు -- కంటాయపాలెం రహదారి అభివృద్ధి!

-ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా పనులకు శంకుస్థాపన

-ప్రజల చిరకాల ఆకాంక్షకు నెరవేర్పు..

మెరుగుపడనున్న రవాణా సౌకర్యాలు

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

తొర్రూరు మండల ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరే దిశగా మరో కీలక అడుగు పడింది. తొర్రూరు పట్టణం నుంచి కంటాయపాలెం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి అభివృద్ధికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి శ్రీకారం చుట్టారు. సుమారు రూ. 4.92 కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపన చేశారు.

రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులకు ఊరట...!

తొర్రూరు -- కంటాయపాలెం రహదారి అనేక గ్రామాల ప్రజలకు నిత్య ప్రయాణ మార్గంగా ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంది. ప్రతిరోజూ వందలాది మంది ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. ముఖ్యంగా రైతులు వ్యవసాయ అవసరాల కోసం,





విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు, ఉద్యోగులు తమ విధులకు వెళ్లేందుకు ఈ రహదారిపైనే ఆధారపడుతున్నారు. ఈ నేపథ్యంలో రూ. 4.92 కోట్ల నిధులతో రహదారిని అభివృద్ధి చేయనుండటంతో ప్రయాణ కష్టాలు తగ్గి, రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయి. అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ..పాలకుర్తి నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారు. ప్రజల అవసరాలను గుర్తించి రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం వంటి రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్నారు. రహదారి పనులు పూర్తయితే తొర్రూరు నుంచి కంటాయపాలెం వరకు ప్రయాణం మరింత సులభతరం కానుంది. రవాణా సమయం తగ్గడంతో పాటు రైతులు, వ్యాపారులకు కూడా ప్రయోజనం చేకూరనుంది. మొత్తంగా రూ. 4.92 కోట్లతో చేపట్టనున్న ఈ రహదారి అభివృద్ధి పనులు తొర్రూరు ప్రాంత మౌలిక సదుపాయాల అభివృద్ధిలో మరో ముందడుగుగా నిలవనున్నాయి. ఈ పనులకు శంకుస్థాపన జరగడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

టేకుమట్ల మండల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

-రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం:

-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :

(తెలంగాణ పత్రిక) నవంబర్ 11

జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలోని టేకుమట్ల మండలంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. వేల్లంపల్లి, బోర్నపల్లి, పెద్దశీపల్లి గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలు, గ్రామ సమైక్య భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అలాగే గరిమిల్ల పల్లి, రాఘవరెడ్డిపేట, పంగిడిపల్లి, టేకుమట్ల, గుమ్మడవెల్లి, వేల్లంపల్లి, వెలిశాల, వెంకట్రావుపల్లి (బి) గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు మెరుగైన పోషకాహారం, సౌకర్యాలు అందించడంతో పాటు గ్రామపంచాయతీ, గ్రామ సమైక్య భవనాల నిర్మాణంతో గ్రామీణ పాలనకు, మహిళా సంఘాల కార్యకలాపాలకు మరింత బలం చేకూరుతుందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా, ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి, మహిళల సాధికారత, రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు మండల పార్టీ అధ్యక్షుడు, మండల నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు జిల్లా వ్యాప్తంగా ముందస్తు వ్యవసాయ ప్రణాళిక

-యాసంగిలో వరి సాగు తగ్గించాలి..

ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలి

-నీటి లభ్యతకు అనుగుణంగా పంటల సాగు

-- జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 11 తెలంగాణ పత్రిక

ఎల్‌నినో ప్రభావంతో రానున్న యాసంగి సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని వరి సాగును తగ్గించి, పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ రంగానికి ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ముందస్తు కార్యాచరణ రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పించడంతో పాటు భూగర్భ జలాల వినియోగం, నేలలో తేమ సంరక్షణ, నాణ్యమైన విత్తనాల సరఫరాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. గత యాసంగి సీజన్‌లో జిల్లాలో 2,00,529 ఎకరాల్లో వివిధ పంటలు సాగు కాగా, ప్రస్తుత 2026-27 సీజన్‌లో సుమారు 1,38,695 ఎకరాల్లో మాత్రమే సాగు జరిగే అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు. గత సీజన్‌లో 89,348 ఎకరాల్లో సాగైన వరిని ఈసారి 29,300 ఎకరాలకు పరిమితం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అదే సమయంలో పప్పుధాన్యాల సాగును 1,053 ఎకరాల నుంచి 9,300 ఎకరాలకు, నూనెగింజల సాగును 1,951 ఎకరాల నుంచి 3,509 ఎకరాలకు పెంచేలా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. జిల్లాలోని 60,957 బోరుబావుల్లో 49,978 పూర్తిస్థాయిలో పనిచేస్తుండగా, 10,979 బోరుబావుల్లో పాక్షికంగా నీటి లభ్యత ఉందని తెలిపారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. పంటల్లో తేమ నిల్వ ఉండేందుకు మల్చింగ్ పద్ధతి, బిందు సేద్యం వంటి ఆధునిక సాగు విధానాలను అవలంబించాలని కోరారు. ఆయిల్ పామ్, యూకలిప్టస్ తోటల్లో వేరుశనగ, అరటి, మినుము వంటి అంతర పంటల సాగును ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. అశ్వారావుపేట మండలంలో యూకలిప్టస్ తోటల్లో మినుము అంతర పంటగా సాగు చేస్తున్న విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులకు తగిన సూచనలు అందించినట్లు తెలిపారు. పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు ఎంఏఎన్‌పీ 2026-27 పథకం కింద సబ్సిడీపై విత్తనాలు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. 'కేత్ బచావో అభియాన్' కార్యక్రమం ద్వారా అక్టోబర్ 22 నుంచి నవంబర్ 30 వరకు గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహిస్తూ ప్రత్యామ్నాయ పంటలు, నీటి పొదుపు, నేలలో తేమ సంరక్షణపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ అధికారులు గ్రామాల్లో నిరంతరం పర్యటిస్తూ పంటల పరిస్థితి, నేలలో తేమ, చీడపీడల ఉనికిని పరిశీలించి నివేదికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్, నీటిపారుదల శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ రైతులకు సకాలంలో సలహాలు అందించాలని స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే పరిస్థితులను ముందుగానే అంచనా వేసి పంట నష్టాలను నివారించేందుకు రైతులు పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ కోరారు.



భూ సమస్యల పరిష్కారానికి భూసర్వే చక్కని అవకాశం

-భూసర్వేతో ప్రభుత్వ భూముల పరిరక్షణ

-నంగునూరు తహశీల్దార్ ప్రవీణ్ రెడ్డి

నంగునూరు, నవంబరు 11:

గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి భూసర్వే ఎంతో ఉపయోగ పడుతుందని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల తహశీల్దార్ ప్రవీణ్ రెడ్డి అన్నారు. భూముల హద్దుల విషయంలో రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములను గుర్తించి, వాటిని పరిరక్షించేందుకు భూ సర్వే దోహదం చేస్తుందని పేర్కొన్నారు. మైసంపల్లి గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ సోమిరెడ్డి నరేశ్ రెడ్డి అధ్యక్షతన రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ ప్రవీణ్ రెడ్డి, ఉప తహసీల్దార్, సహాయ సంచాలకులు, సర్వేయర్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మండల సర్వేయర్ హాజరయ్యారు. గ్రామ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సోమిరెడ్డి నరేశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూసర్వే కార్యక్రమాన్ని మైసంపల్లి గ్రామంలో నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ సర్వే ద్వారా గ్రామంలోని భూ సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా భూముల హద్దులు, తిప్పన్లకు సంబంధించిన సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. శివారు గ్రామాల సరిహద్దులను స్పష్టంగా గుర్తించేందుకు భూసర్వే ఉపయోగపడుతుందన్నారు. గ్రామ పరిధిలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను గుర్తించి, వాటిని పరిరక్షించుకోవడానికి ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు. గ్రామసభలో రైతులు, గ్రామ ప్రజలు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వారి సందేహాలు, ప్రశ్నలకు రెవెన్యూ అధికారులు సమాధానాలు ఇచ్చారు. భూ సమస్యల పరిష్కారానికి గ్రామ ప్రజలు, రైతులు అధికారులకు సహకరించాలని కోరారు.





శబరిమలై అయ్యప్ప భక్తులకు శుభవార్త

-తొర్రూర్ డిపో నుంచి శబరిమలై యాత్రకు ప్రత్యేక బస్సులు ఏర్పాట్లు.

పాలకుర్తి తోరూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి పున్నం సారయ్య



కార్తీక మాసం సందర్భంగా డిపో మేనేజర్ కె. ప్రసూన లక్ష్మి గారు మాట్లాడుతూ శబరిమలై వెళ్లే అయ్యప్ప స్వామి భక్తుల సౌకర్యార్థం TGSRTC తొర్రూర్ డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సుల ఏర్పాటు చేయడం జరుగుతుంది. కనీసం 36 మంది భక్తులు ఒక గ్రూపుగా ఏర్పడితే ప్రత్యేక బస్సును బుక్ చేసుకునే అవకాశంలి ఈ ప్రత్యేక బస్సులకు కేరళ రాష్ట్ర సరిహద్దు టాక్స్ నుంచి మినహాయింపు ఉండటం మరో విశేషం. భక్తులు తమకు అనుకూలమైన మార్గాన్ని (Route) స్వయంగా నిర్ణయించు కునే సౌకర్యం కూడా కల్పించబడుతుంది. అదేవిధంగా కార్తీక మాసంలో శబరిమలై యాత్రతో పాటు ఇతర పుణ్యక్షేత్రాలు, తీర్థయాత్రలకు వెళ్లే భక్తుల కోసం మరియు వివాహది శుభాకార్యములకు కూడా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడానికి TGSRTC తొర్రూర్ డిపో సిద్ధంగా ఉంది. అనుభవజ్ఞులైన, సురక్షితమైన ప్రయాణానికి ప్రాధాన్యతనిచ్చే డ్రైవర్లతో భక్తులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడం జరుగుతుంది. కావున తొర్రూర్ పట్టణ మరియు పరిసర ప్రాంతాల అయ్యప్ప స్వామి భక్తులు, గురుస్వాములు, భక్త బృందాలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది. లిమరిన్ని వివరాలకు మరియు బస్సుల బుకింగ్ కోసం సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు:
9959226053, 9963991518, TGSRTC -- తొర్రూర్ డిపో
మీ ప్రయాణం సురక్షితం -- మా బాధ్యత.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పెద్దవంగర, నవంబర్ 11:తెలంగాణ పత్రిక

పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.పెద్దవంగర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అనారోగ్య బాధితులకు మంజూరైన రూ.6,01,500 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 14 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాల్లో అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వైద్య ఖర్చులు ఆర్థికంగా భారంగా మారుతున్నాయని అన్నారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో సీఎం సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం బాధిత కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్కరూ మెరుగైన వైద్య చికిత్సకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం అర్హులైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని పేర్కొన్నారు.నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని, అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తన వంతు కృషి కొనసాగుతుందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రంగు మురళి,గౌడ్ సీనియర్ నాయకులు నెహ్రూ నాయక్, సంకెపెల్లి రవీందర్ రెడ్డి రామకృష్ణారెడ్డి, దాసరి శ్రీనివాస్, సీతారాం నాయక్ పన్నీరు వేణు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వర స్వామి అన్నదాన ట్రస్టుకు 1,00,001 విరాళం

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 11 :



జిల్లాలో వేములవాడ ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అన్నదాన ట్రస్టుకు వరంగల్‌కు చెందిన వేముల సువర్ణ - నాగరాజు దంపతులు 1,00,001/- లక్ష ఒక రూపాయి నగదును విరాళంగా అందించారు. బుధవారం ఆలయ ప్రోటోకాల్ కార్యాలయంలో పిఆర్ఓ పెరిక శ్రీనివాస్‌కు వారు ఈ విరాళం నగదు రూపంలో అందజేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడె మొక్కును చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు దంపతులకు వేదాశీర్వచనం తో పాటు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

భూ పున సర్వే వేగవంతంగా పారదర్శకంగా పూర్తి చేయాలి

-కామారెడ్డి జిల్లా అదన కలెక్టర్ విక్టర్



కామారెడ్డి, నవంబర్ 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం పోతారం గ్రామంలో బుధవారం భూ పునఃసర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి హాజరై గ్రామ సరిహద్దుల గుర్తింపు ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, భూ పునఃసర్వే కార్యక్రమాన్ని వేగవంతంగా, పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సర్వే అధికారులు సమాచారం ఇచ్చిన వెంటనే రైతులు తమ భూములకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలు, ఇతర అవసరమైన భూ పత్రాలతో సర్వేకు హాజరై అధికారులకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. రైతులందరూ సహకరిస్తే పునఃసర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయవచ్చని తెలిపారు. భూ సరిహద్దుల విషయంలో స్పష్టత తీసుకురావడం, భవిష్యత్తు లో భూ వివాదాలకు తావులేకుండా ఖచ్చితమైన భూ రికార్డులను రూపొం దించడమే పునఃసర్వే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, పాల్వంచ, మండల సర్వేయర్, గ్రామ పంచాయతీ అధికారి పోతార ం గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

వి బి జి రామ్ జి(ఉపాధి హామీ) పనుల లక్ష్యాలను

గడువులోగా పూర్తి చేయాలి

-కామారెడ్డి జిల్లాఅదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎన్ వై గిరి



కామారెడ్డి ,నవంబర్ 11 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

వి బి జి రామ్ జి పథకం కింద చేపట్టిన పనులన్నింటినీ నిర్దేశించిన లక్ష్యాల మేరకు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కామారెడ్డి జిల్లాఅదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎన్ వై గిరి అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ వి బి జి రామ్ జి పనుల పురోగతిపై అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎన్ వై గిరి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నుంచి హాజరయ్యారు. ఈ సందర్భంగా దివ్య దేవరాజన్ మాట్లాడుతూ వి బి జి రామ్ జి కింద నిర్దేశించిన పనుల లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం అదనపు కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో వి బి జి రామ్ జి కింద చేపట్టాల్సిన అన్ని పనులను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా గ్రామాల్లో ఇంటింటికి ఇంకుడు గుంతల నిర్మాణం, బోరుబావుల రీఛార్జ్ నిర్మాణాలు, వ్యవసాయ కుంటల ఏర్పాటు పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ పనుల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రతి ఎంపీడీఓ తమ పరిధిలోని గ్రామాల్లో పనుల లక్ష్యాలను పర్యవేక్షిస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంకుడు గుంతల నిర్మాణాలకు ప్రభుత్వం వద్ద తగినన్ని నిధులు అందుబాటులో ఉన్నాయని, పనులు పూర్తయిన 15 రోజుల్లోగా నిధులు విడుదలయ్యే అవకాశం ఉందని తెలిపారు. కాబట్టి నిధుల కొరతపై ఆందోళన చెందకుండా పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు సర్పంచులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాల్లో పనులను ప్రారంభించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కూలీల సమీకరణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గ్రామాల్లో కూలీలకు అవగాహన కల్పించి పనుల్లో ఎక్కువ మంది పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ వి బి జి రామ్ జి పనులన్నింటినీ నిర్దేశించిన లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ దామోదర్ రెడ్డి, జెడ్పి సీఈవో చందర్, డిపిఓ మురళి , సంబంధిత జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, పంచాయతీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎ ఎల్ ఏ ఆర్ ఎల్ ఏ జాతీయ మహాసభల కరపత్రం ఆవిష్కరణ

-భూమి, భుక్తి, విముక్తి కోసం వ్యవసాయ కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలి..

-రాష్ట్ర కన్వీనర్ మల్లేష్..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :

(తెలంగాణ పత్రిక) నవంబర్ 11

జయశంకర్ భూపాలపల్లి...వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని అఖిల భారత వ్యవసాయ--గ్రామీణ కార్మిక సంఘం ఏ ఎల్ ఏ ఆర్ ఎల్ ఏ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మారపెల్లి మల్లేష్ పిలుపునిచ్చారు. భూమి, ఉపాధి, కనీస వేతనాలు, సామాజిక భద్రత, విద్య, వైద్యం వంటి మౌలిక హక్కుల సాధన కోసం గ్రామీణ పేదలను సమీకరించి పోరాటాలను బలోపేతం చేయాలని అన్నారు. (ఏ ఎల్ ఏ ఆర్ ఎల్ ఏ) 8వ జాతీయ మహాసభలు నవంబర్ 21, 22 తేదీల్లో జార్ఖండ్ రాష్ట్రంలోని గిరిడీలో జరగనున్నాయి. ఈ మహాసభల సందర్భంగా రూపొందించిన జాతీయ మహాసభల ప్రచార కరపత్రాన్ని మంగళవారం భూపాలపల్లి జయశంకర్ జిల్లా కేంద్రంలోనిరాష్ట్ర కన్వీనర్ మారపెల్లి మల్లేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ సంక్షోభం రోజురోజుకూ తీవ్రమవుతున్నదని, దాని ప్రభావం ప్రధానంగా వ్యవసాయ కార్మికులు, భూమిలేని పేదలు, చిన్న, సన్నకారు రైతులు, కౌలు రైతులపై పడుతున్నదని పేర్కొన్నారు. సాగు ఖర్చులు పెరుగుతున్నా రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని, మరోవైపు వ్యవసాయ పనులు తగ్గిపోవడంతో కూలీలకు ఏడాది పొడవునా ఉపాధి



దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతుండటంతో గ్రామీణ పేదల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నాయని అన్నారు. తెలంగాణలోనూ వ్యవసాయ కార్మికుల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన రైతులు, కూలీలు, దళితులు, ఆదివాసీలు, మహిళలు, గ్రామీణ పేదల ఆకాంక్షలు ఇంకా పూర్తిస్థాయిలో నెరవేరలేదని పేర్కొన్నారు. భూమి, పని, కనీస వేతనం, ఇల్లు, విద్య, వైద్యం, సామాజిక భద్రత కోసం పేదలు ఇప్పటికీ పోరాడాల్సిన పరిస్థితి ఉందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. తెలంగాణలో 2024 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు నమోదైన 1,035 లక్షల పనిదినాలు, 2025లో అదే కాలానికి 542.82 లక్షలకు పడిపోవడం గ్రామీణ ఉపాధి సంక్షోభానికి నిదర్శనమని తెలిపారు. ఉపాధి హామీ కింద ఏడాదికి 200 రోజుల పని కల్పించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజువారీ కూలీని పెంచాలని డిమాండ్ చేశారు. భూమిలేని పేదలకు సాగు భూమి పంపిణీ చేయాలని, అసైన్డ్ భూములను పరిరక్షించాలని, పోడు సాగుదారులకు అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాలు ఇవ్వాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న అటవీ హక్కుల దరఖాస్తులను పరిష్కరించాలని, కౌలు రైతులకు గుర్తింపు, పంట రుణాలు, పంట నష్టపరిహారం అందించాలని అన్నారు. మహిళా వ్యవసాయ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, దళితులపై కులవివక్ష, అంటరానితనం, సామాజిక దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్య, వైద్య రంగాలను బలోపేతం చేసి పేదలకు ఉచితంగా నాణ్యమైన సేవలు అందించాలని కోరారు. ఈ సమస్యలన్నింటిపై జాతీయ మహాసభల్లో సమగ్రంగా చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు నాయకులు తెలిపారు. తెలంగాణలోని వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, యువత, మహిళలు జాతీయ మహాసభలకు మద్దతుగా నిలిచి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భూమి కోసం.. భుక్తి కోసం.. విముక్తి కోసం.. వ్యవసాయ కార్మికుల ఐక్య పోరాటాలను బలోపేతం చేద్దామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏఐసీటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నూరి డానియల్ బందు సుజాతఐసా జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ ఆర్ వై ఏ జిల్లా కార్యదర్శి ఏఐసీసీటు యు జిల్లా నాయకులు బంధు క్రాంతి తదితరులు పాల్గొన్నారు

గోదావరి పుష్కరాల పనులను వేగవంతం చేయాలి

-వచ్చే ఏప్రిల్ నాటికి పనులు పూర్తి చేయాలి..

భక్తులకు, వీఐపీలకు వేర్వేరు సౌకర్యాలు కల్పించాలి

-రూ.348.59 కోట్లతో అభివృద్ధి పనులు --

దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ

శైలజా రామయ్యర్

భద్రాచలం, నవంబర్ 11: తెలంగాణ పత్రిక

రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని భద్రాచలంలో చేపడుతున్న ఘాట్ల అభివృద్ధి, ఆలయ పరిసరాల అభివృద్ధి, ఇతర మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. వచ్చే ఏప్రిల్ నాటికి పుష్కరాల అభివృద్ధి పనులన్నీ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బుధవారం భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ఆలయ అభివృద్ధి పనులు, నూతన గోదావరి పుష్కర ఘాట్ నిర్మాణ పనులను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి సబ్ కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, ఇంజనీర్లు, కన్సల్టెంట్లు, ఆర్కిటెక్టులు, కాంట్రాక్టర్లు, కమిటీ సభ్యులతో సమీక్ష





నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోదావరి పుష్కరాలకు దేశ విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఘాట్ల అభివృద్ధితో పాటు రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, డ్రైనేజీ, వైద్య సదుపాయాలు, భద్రత, రవాణా, అగ్నిమాపక ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టాలని సూచించారు. భక్తులకు, వీఐపీలకు వేర్వేరుగా పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని, పుష్కర వనం ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించి సేకరించాలని, భక్తుల బస కోసం వసతి గృహాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. దర్శనాలు సజావుగా జరిగేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దేవస్థానం అభివృద్ధి పనులు, పుష్కర ఘాట్ల నిర్మాణం కోసం మొత్తం రూ.348.59 కోట్ల నిధులు విడుదల చేసిందని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు కేటాయించిన పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, పనుల్లో జాప్యం జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులన్నింటినీ శ్రీరామనవమి నాటికి పూర్తి చేసే లక్ష్యంతో అధికారులు సమష్టిగా పనిచేయాలని సూచించారు. శాఖల మధ్య ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని, పనులను మాత్రం నిలిపివేయవద్దని ఆదేశించారు. ఈ సమావేశంలో దేవస్థానం ఈఓ దామోదర్ రావు, ఆర్ అండ్ బీ ఈఈ నాగేశ్వరరావు, డీపీఓ అనూష, ట్రాన్స్‌కో ఎస్సీ మహేందర్, డీఎంహెచ్ఓ తుకారం రాథోడ్, జిల్లా వ్యవసాయ అధికారి భగవాన్ రెడ్డి, తహసీల్దార్ రవికుమార్, భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

20 శాతం బోనస్ చెల్లించే వరకు నిరసన విరమించేది లేదు





-వీకే సీఎం ఓబీ కాంట్రాక్ట్ కార్మికుల ఆందోళన

రెండో రోజుకు కార్మికుల చట్టబద్ధ హక్కులు అమలు చేయాలి..

-వేధింపులు ఆపాలి -- కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్

రుద్రంపూర్, నవంబర్ 11 తెలంగాణ పత్రిక:

వీకే సీఎం కోల్‌మైన్‌లో మట్టి వెలికితీత పనులు నిర్వహిస్తున్న సోదా కంపెనీలో పనిచేస్తున్న ఓబీ కాంట్రాక్ట్ కార్మికులకు రావాల్సిన 20 శాతం బోనస్‌ను పూర్తిస్థాయిలో చెల్లించాలని, కార్మికుల చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష రెండో రోజుకు చేరింది. మంగళవారం రెండో షిఫ్ట్ నుంచి ప్రారంభమైన ఆందోళన బుధవారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ గత రెండు నెలలుగా బోనస్ చెల్లించాలని సోదా యాజమాన్యాన్ని కోరుతున్నప్పటికీ చర్చల పేరుతో కాలయాపన చేస్తూ కార్మికులకు రావాల్సిన బోనస్‌ను చెల్లించకుండా జాప్యం చేస్తోందని ఆరోపించారు. కార్మికులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అతి తక్కువ మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేయడం అన్యాయమన్నారు. దీనికి నిరసనగా కార్మికులు ఆందోళన బాట పట్టారని తెలిపారు. కార్మికులకు రావాల్సిన పూర్తి 20 శాతం బోనస్‌ను చెల్లించే వరకు నిరసన కార్యక్రమాన్ని విరమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కార్మికులపై వేధింపులు నిలిపివేయాలని, చట్టబద్ధంగా కల్పించాల్సిన హక్కులు, సౌకర్యాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం తక్షణమే స్పందించి కాంట్రాక్ట్ కార్మికులకు రావాల్సిన పూర్తి బోనస్‌ను ఇప్పించి సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో కార్మికుల ఆందోళన మరింత తీవ్రరూపం దాల్చి నిరవధిక ఆందోళనలకు దారితీస్తుందని హెచ్చరించారు. కార్మికుల నిరసనకు పూర్తి బాధ్యత సోదా యాజమాన్యమే వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కాంట్రాక్ట్ విభాగం కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి జి. వీరస్వామి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు జెట్టి మోహన్, ఐఎఫ్‌టీయూ రీజియన్ కార్యదర్శి ఎన్. సంజీవ్, సీఐటీయూ నాయకులు నాగయ్య, బీఎంఎస్ నాయకులు రఘు, టీబీజీకేఎస్ నాయకులు హైమద్, డీడబ్ల్యూఎస్ నాయకులు బాచి, హెచ్ఎంఎస్ నాయకులు జలీల్, టీఎన్‌టీయూసీ నాయకులు కోటి, సీకేహెచ్‌పీఎస్ నాయకులు తోకల రామచందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మార్షల్ శ్రీను, సతీష్, జి. వెంకన్న, ఎస్. అశోక్, ప్రమోద్, శివ, పాషా, బాజీ, కోటి, నవీన్, శ్రీను, కోటేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

-కొనుగోలు కేంద్రాలకు గోనె సంచులు, లారీలు, మిల్లుల కేటాయింపులో జాప్యం లేకుండా చూడాలి
-నంగునూరు మండలంలోని ఏడు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నంగునూరు, నవంబరు 11(తెలంగాణ పత్రిక):





రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, పాలమాకుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి సూచించారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సకాలంలో కొనుగోలు చేయాలన్నారు. రవాణా ప్రక్రియలో జాప్యం జరగకుండా అధికారులు, కేంద్రాల నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నాగరాజుపల్లి, కోనాయిపల్లి, తిమ్మాయిపల్లి, నర్మెట్ట, మైసంపల్లి, ఖానాపూర్, మగ్దూంపూర్ గ్రామాల్లో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. నాగరాజుపల్లి గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయాలని చెప్పారు. ధాన్యం నిల్వలు పేరుకు పోకుండా చూడాలని పేర్కొన్నారు. పాలమాకుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అధికారులతో మాట్లాడి అన్ని కొనుగోలు కేంద్రాలకు బుధవారమే గోనె సంచులు పంపించాలని కోరినట్లు తెలిపారు. ఇప్పటికే కొనుగోళ్లలో కొంత జాప్యం జరిగినందున రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గురువారం లోగా ధాన్యం దిగుమతి చేసుకునే మిల్లులను అన్ని కేంద్రాలకు కేటాయించాలని అధికారులను కోరినట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించేందుకు లారీ సంఘం ప్రతినిధులతో మాట్లాడి, కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ఇప్పటికే చేరుకున్న ధాన్యం వివరాలను నమోదు చేసి, రైతులకు ప్రాధాన్యత క్రమంలో తూకం వేసేలా చూడాలని కేంద్రాల నిర్వాహకులకు చెప్పారు. రైతులు రోజుల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. నాగరాజుపల్లి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముక్కెర లింగం, ఉపసర్పంచ్ చేర్యాల రాజు, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్ రెడ్డి, గ్రామ పెద్దలు జక్కిరెడ్డి మల్లారెడ్డి, ఆడెపు శంకరయ్య, ఎర్రవెల్లి కనకరెడ్డి, శనిగరం అయిలయ్య, దుబ్బుడు శ్రీకాంత్ రెడ్డి, పాకాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ పంచాయతీ అధికారులు, కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సంచాలకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సంచాలకులు, సిబ్బంది, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

కార్తీకమాసం సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయంలో ఉచిత అన్నప్రసాద వితరణ

-అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి దంపతులు
-తొలి రోజు సుమారు 3 వేల మంది అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 11:(తెలంగాణ పత్రిక):-





మిర్యాలగూడ పట్టణం లోని అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీకమాస పర్వదినాన్ని పురస్కరించుకొని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బిఎల్ఆర్ బ్రదర్స్ ప్రతి సంవత్సరం కొనసాగిస్తున్న సంప్రదాయంలో భాగంగా అయ్యప్ప, ఆంజనేయ, శివమాలలు ధరించి దీక్షలో ఉన్న భక్తుల కోసం ప్రతిరోజూ నిర్వహించనున్న ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తన సతీమణి మాధవి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వయంగా దీక్షా స్వాములకు అన్నప్రసాదాలను వడ్డించి, వారితో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. తొలిరోజు నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 3 వేల మంది అయ్యప్ప, ఆంజనేయ, శివ మాలధారులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కార్తీకమాసంలో దీక్షలు చేపట్టిన స్వాములకు సేవ చేయడం ఎంతో పవిత్రమైన కార్యమని, భక్తి, సేవాభావంతో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కొనసాగిస్తున్న ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా 41 రోజుల పాటు నిరంతరాయంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. దీక్షలో ఉన్న స్వాములందరూ ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగస్వాములై స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో రమణారెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ సభ్యులు పాల్గొన్నారు.

"నిజాయితీ ద్వారా సమృద్ధి" అనే అంశంపై అవగాహన కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 11





సింగరేణి కంపెనీ వ్యాప్తంగా అన్ని ఏరియాల గనులు, డిపార్ట్మెంట్లు, సింగరేణి సూపర్ బజార్ లు సింగరేణి విద్యా సంస్థలలో 26.10.2026 నుండి 01.11.2026 వరకు నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగముగా బుధవారం నాడు విజిలెన్స్ హెచ్ఆర్డి డిపార్ట్మెంట్లు సంయుక్తముగా కొత్తగూడెం రీజియన్ లోని కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు సత్తుపల్లి ఏరియాల అధికారులకు సింగరేణి ప్రధాన కార్యాలయము లో హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ నందు "నిజాయితీ ద్వారా సమృద్ధి" అనే అంశం పై సాఫ్ట్ స్కిల్ ట్రైనర్, ఎన్ ఎల్ పి ప్రాక్టీషనర్ కిషోర్ బగాడియా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్ బగాడియా (సాఫ్ట్ స్కిల్ ట్రైనర్, ఎన్ ఎల్ పి ప్రాక్టీషనర్) పారదర్శకతతో కూడిన సేవలు, నిజాయితీతో కూడిన విధానాలు సంస్థల అభివృద్ధికి ఏ విధంగా దోహద పడతాయో వివరించారు. నైతిక విలువలు, జవాబుదారీతనం, పారదర్శక పాలనను పాటించే సంస్థలు అభివృద్ధి పథంలో ముందంజలో నిలవడమే కాకుండా, ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదిస్తాయని పేర్కొన్నారు. అవినీతి, లంచగొండితనం వ్యవస్థలను ఏ విధంగా బలహీనపరుస్తూ, సంస్థల ప్రగతికి ఆటంకంగా మారుతున్నాయో వివరించారు. ముఖ్యంగా ప్రభుత్వరంగ సంస్థల్లో చోటుచేసుకునే అవినీతి కార్యకలాపాలు, వాటి దుష్పరిణామాలు, అవినీతి నిర్మూలనకు చేపట్టాల్సిన నివారణ చర్యలపై పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా అవగాహన కల్పించారు. ప్రతి ఉద్యోగి నైతిక విలువలకు కట్టుబడి, విధులను పారదర్శకంగా నిర్వహించినప్పుడే అవినీతి రహిత వ్యవస్థ సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో జిఎం (ఆర్ఁడి) సిహెచ్.శ్రీనివాస్, జిఎం(సిపిపి) ఁ జిఎం (పిడపి) జి.దేవేందర్, జిఎం(హెచ్ఆర్డి) ఆర్.విజయ ప్రసాద్, జిఎం(విజిలెన్స్) ఎస్.వి.మురళీధర రాజు, జిఎం(ఈఁఎం) సెంట్రల్ వర్క్ షాప్ కె. రామ్మోహన్, కొత్తగూడెం రీజియన్ లోని అధికారులు, విజిలెన్స్ హెచ్ఆర్డి డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

కోరుట్ల గడి బురుజు స్థలాన్ని కాపాడే వరకు నా పోరాటం ఆగదు

-- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

జగిత్యాల, నవంబర్ 11 (తెలంగాణ పత్రిక):





కోరుట్ల పట్టణ చారిత్రక గుర్తింపుగా నిలిచిన గడి బురుజు స్థలాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. గడి బురుజు స్థలాన్ని కొంతమంది వ్యక్తులు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారనే అంశంపై ఎమ్మెల్యే సంజయ్ స్పందిస్తూ ప్రజల ఆస్తులను కాపాడటం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. గడి బురుజు స్థలానికి సంబంధించిన వి.ఎల్.టి రద్దు అయ్యే వరకు తన పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో తమ పార్టీకి చెందిన నాయకులు లేదా కార్యకర్తల ప్రమేయం ఉన్నా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీకి చెందిన వారైనా సరే ప్రజా ఆస్తుల పరిరక్షణకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అవసరమైతే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రజలకు చెందాల్సిన ఆస్తుల విషయంలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండ చూడాలని గడి బురుజు స్థలాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గడి బురుజు స్థల పరిరక్షణ కోసం చేపట్టిన పోరాటం ఇది కేవలం ఆరంభం మాత్రమేనని ప్రజల ఆస్తులను కాపాడే విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే కల్వకుంట్ల స్పష్టం చేశారు.

హోంగార్డు ప్రోత్సాహం కుమార్తె ప్రతిభకు పతకం !



కామారెడ్డి , నవంబర్ 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తండ్రి ప్రోత్సాహం కుమార్తె పట్టుదల కలిస్తే ఏదైనా సాధించవచ్చని నిరూపించింది పెరమ్ అక్షితకామారెడ్డి జిల్లా సదాశివనగర్ పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న పెరమ్ స్వామి కుమార్తె అక్షిత 70వ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ ఐ షూటింగ్ ఛాంపియన్షిప్లో అద్భుత ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించింది. దీంతో పాటు జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమై ఉండే పెరమ్ స్వామి, తన కుమార్తెలోని క్రీడా ప్రతిభను ముందుగానే గుర్తించారు. ఆమె ఆసక్తికి అనుగుణంగా ప్రోత్సాహం అందించారు. తండ్రి అందించిన ప్రోత్సాహానికి తన కృషి, పట్టుదలను జోడించిన అక్షిత రాష్ట్రస్థాయిలో పతకం సాధించి జాతీయస్థాయికి అర్హత సాధించడం విశేషం. జిల్లా పోలీస్ కార్యాలయంలో అభినందనలు.. ఈ సందర్భంగా బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయానికి అక్షితను, ఆమె తండ్రి హోంగార్డు పెరమ్ స్వామిని ఆహ్వానించిన జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఇద్దరినీ ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ తన కుమార్తెలోని క్రీడా ప్రతిభను గుర్తించి, ఆమె లక్ష్య సాధనకు అవసరమైన ప్రోత్సాహం అందిస్తున్న పెరమ్ స్వామి కృషి ఎంతో అభినందనీయమని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల్లోని ఆసక్తి, ప్రతిభను గుర్తించి సరైన ప్రోత్సాహం అందిస్తే వారు తమకు నచ్చిన రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆ పేర్కొన్నారు.

మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అఖిల భారత గౌడ సంఘం నాయకులు.

-సత్తయ్య గౌడ్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలి
-మిద్దెల మల్లేష్ గౌడ్



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబర్ 11

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో బుధవారం రామన్నపేట కోర్టు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య గౌడ్‌ను అఖిల భారత గౌడ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం అఖిల భారత గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి మిద్దెల మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ, దంతూరి సత్తయ్య గౌడ్ భవిష్యత్తులో అంచెలంచెలుగా ఎదిగి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. తన ప్రతిభ, సేవా దృక్పథంతో గౌడ కులానికి మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత గౌడ సంఘం మహిళా విభాగం జాతీయ కార్యదర్శి చింతలూరి దీపాదేవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయనంపల్లి శ్రీనివాస్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పాండాల దశరథ గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి రాములు గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ మీడియా విభాగం కో-కన్వీనర్ నూరగోని నవీన్ గౌడ్ తదితరులు పాల్గొని దంతూరి సత్తయ్య గౌడ్‌ను అభినందించారు.

కామారెడ్డి జిల్లా ను కరువు జిల్లాగా ప్రకటించాలి

-ఎం సి పి ఐ(యు) జిల్లా కార్యదర్శి జబ్బర్ డిమాండ్

కామారెడ్డి ,నవంబర్ 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కామారెడ్డి జిల్లాను కరువు జిల్లా గా తక్షణమే ప్రకటించి ప్రభుత్వం ఆదుకోవాలని ఎం సి పి ఐ జిల్లా ప్రతినిధి జబ్బర్ డిమాండ్ చేశారు.పత్తి పంటకు ఎకరానికి 50 వేలువరి పంటకు ఎకరానికి 30 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పథకం కింద 200 రోజులు పని కల్పించాలని రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని గ్రామాలలో మంచినీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎం సి పి ఐ రాష్ట్ర జిల్లా నాయకులు ప్రసాద్ రమేష్ నరేందర్ కిషన్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా బిజినెస్

వరికి బదులు ఆరుతడి పంటలే మేలు



మాడ్గులపల్లి//నల్గొండ//నవంబర్ 11:(తెలంగాణ పత్రిక):-

మండల కేంద్రంలోని బుధవారం రోజు ఎరువుల దుకాణాలను మిర్యాలగూడ సహాయ వ్యవసాయ సంచాలకులు కె. జగదీశ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ డీలర్స్ ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువకు విక్రయించిన లేదా కృత్రిమ కొరత సృష్టించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎల్ నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులలో మార్పులు చోటుచేసుకుని వర్షపాతం లోటు ఏర్పడే నేపథ్యంలో రైతులు వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటలైన పెసర, మినుములు, జొన్న వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎం శివరాం కుమార్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి



రాయికల్ మండల నవంబర్ 11(తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామానికి చెందిన నాగిరెడ్డి సంతోష్ రెడ్డి, అయోధ్య గ్రామానికి చెందిన ప్రసాద్, సింగరావుపేట గ్రామంలో రాజన్న మనవరాలు మరణించడంతో ఆయా కుటుంబాలను మాజీ మంత్రి, బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించారు.మరణించిన వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.మాజీ మంత్రి వెంట నాయకులు రాజ రెడ్డి, మల్లేష్, శ్రీధర్, హరీష్,గంగాధర్, సత్య నారాయణ, గంగమల్లయ్య, రవి ఉన్నారు.

చనిపోయిన కుటుంబాలను ఆత్మీయంగా పరామర్శించిన మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) నవంబర్ 11



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పర్లపల్లి గ్రామ సర్పంచ్ జోరిక సదయ్య తల్లి జోరిక లక్ష్మి మృతి చెందడంతో, మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ గారు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పరామర్శించారు. అదేవిధంగా, కొరికిశాల గ్రామ మాజీ సర్పంచ్ దానావేన రాములు కుమారుడు జెశ్వంత్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న వినోద్ కుమార్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఆత్మీయం గా పరామర్శించారు. ఈ సందర్భం గా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుటుంబాల సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతి రావు, పార్టీ సీనియర్ నాయకులు శోభన్, రఘు తదితరులు పాల్గొన్నారు.

లింగమడుగులో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయా?

- కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరిన ఉపసర్పంచ్
- జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్న విజయ్

తెలంగాణ పత్రిక -- ఆత్మకూరు, నవంబర్ 11:

ఆత్మకూరు మండలం లింగమడుగు గ్రామ ఉపసర్పంచ్ సుకినె మంచుకి విజయ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి సమక్షంలో పరకాల నియోజకవర్గ బీజేపీ నాయకుడు డాక్టర్ పగడాల కాళీప్రసాద్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గట్టు వేణు ఆధ్వర్యంలో విజయ్‌కు కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని, అందుకే పలువురు నాయకులు బీజేపీలో చేరుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. డాక్టర్ పగడాల కాళీప్రసాద్ మాట్లాడుతూ విజయ్ చేరికతో గ్రామస్థాయిలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంద్ర మధు, బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, ఆర్టీఐ జిల్లా కన్వీనర్ ఏదులాపురం శ్రావణ్ కుమార్, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రదీప్ రెడ్డి, మండల అధ్యక్షుడు నరేష్, జిల్లా నాయకులు మాముసూరు శ్రీనివాస్, వజ్ర రవికుమార్, ముద్దేర గోపాల్, ఊగ సాయికృష్ణ, లకిడే నాగరాజు, మాదిరెడ్డి సురేందర్, బలభద్ర దినేష్, సుకిన నితిన్ తదితరులు పాల్గొన్నారు.

యాసంగిలో వరి సాగుకు దూరంగా ఉండాలి

-ఎల్ నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఎదురయ్యే అవకాశం
-నీటి లభ్యత, విద్యుత్ సరఫరా సమస్యలను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల ప్రణాళిక రూపొందించుకోవాలి.
-వ్యవసాయ శాఖ అధికారి బాబురావు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 11

మణుగూరు మండలం చిన్న రాయిగూడెం గ్రామంలో బుధవారం ఎల్ నినో ప్రభావంతో రానున్న యాసంగి సీజన్‌లో ఏర్పడే పరిస్థితులపై రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి బాబురావు పాల్గొని రైతులకు కరువు పరిస్థితులు, వ్యవసాయంపై వాటి ప్రభావం, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావంతో రానున్న యాసంగి సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. దీని



ప్రభావంతో సాగునీటి లభ్యత తగ్గడంతో పాటు విద్యుత్ సరఫరాలో కూడా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఈ పరిస్థితులను రైతులు ముందుగానే అంచనా వేసుకొని పంటల సాగుపై తగిన ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా అధిక నీటి అవసరం ఉండే వరి పంట సాగు చేయడం వల్ల భవిష్యత్తులో నీటి కొరత కారణంగా పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అందువల్ల రానున్న యాసంగి సీజన్‌లో రైతులు వరి సాగుకు వెళ్లకుండా, నీటి లభ్యతను బట్టి తక్కువ నీటితో సాగు చేసుకునే ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి



సారించాలని సూచించారు. రైతులు నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని బాబురావు కోరారు. ఎల్ నినో ప్రభావంతో ఎదురయ్యే ప్రతికూల పరిస్థితుల్లో పంట నష్టాలను నివారించేందుకు ప్రతి రైతు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే తత్వం, సామాజిక చైతన్యమే నిజమైన విద్యకు పునాది

- ప్రొఫెసర్ కొండ నాగేశ్వరరావు
- వేములవాడలో ఆర్ వి కె రెండో వార్షికోత్సవం.
- రంగవల్లి 27 ఏళ్ల ఉద్యమ ప్రస్థానాన్ని స్మరించుకుంటూ సంస్మరణ సభ....

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 11:

జిల్లాలో విద్య అనేది కేవలం వ్యక్తిగత వికాసానికి మాత్రమే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను పెంపొందిస్తూ, సమాజ అభివృద్ధి, మార్పులో కీలక పాత్ర పోషించాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కొండ నాగేశ్వరరావు పేర్కొన్నారు.విద్య ప్రజాస్వామికీకరణ ద్వారానే సమానత్వం, సామాజిక న్యాయం సాధ్యమ వుతాయని అన్నారు. కామ్రేడ్ రంగవల్లి విజ్ఞాన కేంద్రం రెండో వార్షికోత్సవం సందర్భంగా రంగవ ల్లక్క 27 ఏళ్ల ఉద్యమ ప్రస్థానాన్ని స్మరించుకుంటూ నిర్వహించిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమానికి రంగవల్లి విజ్ఞాన కేంద్రం అధ్యక్షురాలు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షు విమలక్క అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ విద్య అంటే కేవలం పుస్తకాల్లోని పాఠాలను చదువుకోవడం, పట్టాలు పొందడం మాత్రమే కాదని, సమాజంలోని అసమానతలను ప్రశ్నించే చైతన్యాన్ని, ప్రజల పట్ల బాధ్యతను కలిగించేదిగా ఉండాలని స్పష్టం చేశారు. నాటి సోక్రటీస్, ప్లేటో, అరిస్టాటిల్ వంటి తత్వవేత్తలు సైతం విద్యను ప్రశ్నించే తత్వానికి, సామాజిక మార్పునకు అనుసంధానం చేశారని గుర్తుచేశారు. ఈ ముగ్గురిని ఎస్ పి ఏ గా పేర్కొంటూ వారి ఆలోచనల్లో విద్యకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు.ఒక దేశాన్ని నాశనం చేయాలంటే ముందుగా ఆ దేశ విద్యావ్యవస్థను నాశనం చేయాలనే నినాదం దక్షిణాఫ్రికాలోని ఒక ప్రాంతంలో కనిపిస్తుందని ఉదహరించారు. విద్యావ్యవస్థను తమ ప్రయోజనా లకు అనుగుణంగా కొనసాగించేందుకు పెట్టుబడిదారీ వ్యవస్థలు ప్రయత్నిస్తాయని విమర్శించారు. విద్య ప్రజల ఆలోచనా విధానాన్ని మార్చే శక్తివంతమైన సాధనమని, అందుకే విద్యపై ఆధిపత్యం కోసం పాలక వర్గాలు ప్రయత్నిస్తుంటాయని అన్నారు. కార్ల్ మార్క్స్ సైతం తన రచనల్లో విద్య, సమాజ మార్పు అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. భారతదేశంలో ప్రాచీన కాలం నుంచి విద్యపై సామాజిక ఆంక్షలు కొనసాగాయని, వేదాలు, ఉపనిష త్తులు చదివే హక్కును కొందరికే పరిమితం చేసి మను ధర్మం పేరుతో సమాజాన్ని కులాలుగా,



వృత్తు లుగా విభజించారని విమర్శించారు. విద్య అందరికీ సమానంగా అందాల్సిన హక్కు అయినప్పటికీ చారిత్రకంగా అణగారిన వర్గాలకు ఆ అవకాశాలను దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.నేటి విద్యావిధానంలోనూ సమూల మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, హేతుబద్ధమైన ఆలోచనా శక్తిని పెంపొందించే దిశగా లేదని విమర్శించారు. మతం, మూఢవిశ్వాసాల ఆధారంగా సమాజాన్ని విభజించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. విద్యను ప్రజాస్వామికీకరించి ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రగతిశీల ఉద్యమాలు కొంతకాలంగా నిర్లిప్తతకు గురైన పరిస్థితుల్లో ప్రపంచవ్యాప్తంగా ఉవ్వె త్తున ఎగిసిపడిన జెన్ జీ ఉద్యమాలు కొత్త ఆశను, ఆక్సిజన్‌ను అందించాయని అన్నారు. నేటి యువత విద్య, వైద్యం వంటి మౌలిక హక్కులతో పాటు భారత రాజ్యాంగాన్ని నిబద్ధతతో అమలు చేయాలని కోరుతోందని తెలిపారు. యువతలో పెరుగుతున్న ప్రశ్నించే తత్వం ప్రజాస్వామ్యానికి బలమని పేర్కొన్నా రు. అమరుల ఆశయాల సాధనకు ఐక్య ఉద్యమాలు నిర్మించాలి: విమలక్క రంగవల్లక్కతో తనకు ఎంతోకా లంగా ఉద్యమ అనుబంధం ఉందని రంగవల్లి విజ్ఞాన కేంద్రం అధ్యక్షురాలు అరుణోదయ సాంస్కృతిక సమైక్య గౌరవ అధ్యక్షురాలు విమలక్క అన్నారు. రంగవల్లక్కను స్మరించుకోవడం అంటే కేవలం ఆమె జ్ఞాపకాలను గుర్తుచేసుకోవడం మాత్రమే కాదని, ఆమె సాగించిన పోరాటాలను, సమాజంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిపై సమష్టిగా పోరాడాల్సిన బాధ్యతను స్వీకరించడమని పేర్కొన్నారు.నేడు దేశం లో ప్రజాస్వామ్య హక్కులకు విఘాతం కలిగించే పరి ణామాలు చోటుచేసుకుంటు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ ఐ ఆర్ పేరుతో కోట్లాది మంది ప్రజల ఓట్లు గల్లంతయ్యా యని విమర్శించారు. కేంద్ర ంలోని బీజేపీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలతో ప్రజలను నిత్యం ఏదో ఒక



రూపంలో ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వారిపై వివిధ ముద్రలు వేసి అణచివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రజాస్వా మ్యంలో ప్రశ్నించడం ప్రతి పౌరుడి హక్కు అని, ప్రజా సమస్యలపై గొంతెత్తే గొంతుకలను అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. అమరులు కన్న కలలను సాకారం చేయాలంటే ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక శక్తులు, ప్రగతిశీల ఉద్యమకారులు అందరూ ఒకే వేదికపైకి రావాలని పిలుపునిచ్చారు. ఐక్య ఉద్యమాల ద్వారానే సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోగలమని స్పష్టం చేశారు.

ఉద్యమ ప్రస్థానాన్ని స్మరించుకుంటూ.. భవిష్యత్ పోరాటాలకు పిలుపు

రంగవల్లక్క 27 ఏళ్ల ఉద్యమ ప్రస్థానాన్ని స్మరించుకు ంటూ నిర్వహించిన ఈ సభలో పలువురు ప్రజాసం ఘాల నాయకులు, ఉద్యమకారులు, అమరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. రంగవల్లక్క ఆశయాలు, ఆమె సాగించిన ఉద్యమ పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలవాలని పలువురు అభిప్రాయపడ్డారు. విద్య, వైద్యం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య హక్కుల సాధన కోసం ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్వీకే సభ్యురాలు రాజేశ్వరి, రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగిరెడ్డి, పీడీఎస్‌యూ విజృంభణ నాయకులు విజయ్, ప్రజా సంఘాల ఉమ్మడి వేదిక రాష్ట్ర కన్వీనర్ వి. సంతోష్, శ్రామిక శక్తి బీడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు లక్ష్మి, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడీ సుదర్శన్, పూర్వ పీడీఎస్‌యూ నాయకులు స్వామిదాస్, అమరుల కుటుంబ సభ్యుడు శ్రీనివాస్, పూర్వ అరుణోదయ నాయకులు వాణి వొల్లాల, గొట్టె రుక్మిణి, మల్లారెడ్డి, అరుణోదయ రాకేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు టఫ్ పూర్వ అధ్యక్ష కార్యదర్శి బొల్లం లింగమూర్తి, బిజిగిరి నవీన్ కుమార్, జేవీసీ నాయకులు జిఎస్ ఆనంద్ గొడిశాల రమేష్ గౌడ్, అరుణోదయ పోతుల రమేష్, రాకేష్,తదితర ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మై భారత్ మేరా యువ భారత్ బి. జె. ఆర్ అగ్రికల్చర్ కళాశాల







రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 11:

జిల్లెల జిల్లా స్థాయి 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ లో భాగంగా వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2026-27' కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, 'మేరా యువ భారత్' మైభారత్ రాజన్న సిరిసిల్ల బి. జె. ఆర్ అగ్రికల్చర్ కళాశాల జిల్లెల రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లా స్థాయి 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ లో భాగంగా వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2026-27" కార్యక్రమం నవంబర్ 11 2026 న అత్యంత వైభవంగా నిర్వహించబడింది.యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం దేశాభివృద్ధిలో వారి భాగస్వామ్యాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాశ ముక్త్ యువ డ్రగ్ ఫ్రీ ఇండియా " అనే కీలక అంశంపై జిల్లాలోని వివిధ కళాశాలల విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని, సమకాలీన రాజకీయ, సామాజిక అంశాలపై తమ ఆలోచనలను, ప్రసంగాల ద్వారా తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బి. జె. ఆర్ అగ్రికల్చర్ కళాశాల డీన్ డాక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ. విద్యార్థి దశ నుంచే సమాజం పట్ల, దేశ పురోగతి పట్ల అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఇలాంటి యూత్ పార్లమెంట్ పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న నాయకత్వ సామర్థ్యాలను, వక్తృత్వ నైపుణ్యాలను వెలికితీసేందుకు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. 'వికసిత్ భారత్ 2047' స్వప్నాన్ని సాకారం చేయడంలో యువత పాత్ర అత్యంత కీలకమని పునరుద్ఘాటించారు.

అత్యంత ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అంద జేశారు:

- మొదటి బహుమతి దీప్తి రాయ్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల రాజన్న సిరిసిల్ల
- రెండో బహుమతి: ఎస్. కె రామిజ్ రాజా ప్రభుత్వ మెడికల్ కళాశాల రాజన్న సిరిసిల్ల ఫైనల్ ఇయర్
- మూడో బహుమతి:

సి హెచ్ అవినాష్ రెడ్డి రాజన్న సిరిసిల్ల

ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన అధికారి గోలీ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఈ జిల్లా స్థాయి పోటీలలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన ఈ విజేతలు రాష్ట్ర స్థాయి . పోటీలకు ఎంపికవుతారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపిన విజేతలకు న్యూఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే అరుదైన అవకాశం లభిస్తుందని ఆయన వివరించారు.పాల్గొన్న ముఖ్య ప్రముఖులు:ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల మైభారత్ కార్యక్రమ అధికారి జి కిరణ్ కుమార్ అగిరికల్చర్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ రజియా తెలంగాణ యునివర్సిటీ కామారెడ్డి ప్రొఫెసర్ డాక్టర్ అంజయ్య, నర్సింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ చైతన్య, ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల లెక్చరర్ నవ్య, సైకజీస్ట్ పున్నం చందర్, మై భారత్ ప్రతినిధులు లోపెల్లి రాజు, అక్కేమ్ నాగరాజు, సాయి అక్షయ్ వివిధ కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కన్నాపూర్ పేద రైతుల భూములకు న్యాయం చేయాలి

-2006 అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలి

కామారెడ్డి, నవంబర్ 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం కన్నాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 139లో పేద రైతులు గత 8--9 దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూముల విషయంలో అటవీ శాఖ అధికారులు పునఃపరిశీలన చేయాలని సిపిఐ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ, ఏఐ పికే ఎం ఎస్జిల్లా ఉపాధ్యక్షుడు బి. కిషోర్, జిల్లా కోశాధికారి ఎస్. కిషోర్, కన్నాపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కన్నాపూర్ గ్రామంలో తరతరాలుగా నివసిస్తూ వ్యవసాయం చేసుకుంటున్న నిరుపేద కుటుంబాలకు గత ప్రభుత్వం సుమారు 40 సంవత్సరాల క్రితం పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేసిందని, ఈ భూములపై బ్యాంకుల నుంచి



వ్యవసాయ రుణాలు కూడా పొందారని తెలిపారు. అయితే ఇటీవల అటవీ శాఖ బీట్ అధికారులు ఈ భూములు అటవీ శాఖకు చెందినవని చెబుతుండటంతో పేద రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ భూములపై వాస్తవాలను తెలుసుకునేందుకు జిల్లా అటవీ శాఖ అధికారి స్వయంగా గ్రామంలో విచారణ నిర్వహించి, పాత రికార్డులు పరిశీలించాలని కోరారు. ఒకవేళ ఈ భూములు అటవీ శాఖ పరిధిలోకి వస్తాయని గుర్తించినట్లయితే, అర్హులైన గిరిజనేతర పేద రైతులకు కూడా 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా ఈ భూములనే నమ్ముకుని జీవిస్తున్న పేద రైతుల సాగు హక్కులను కాపాడాలని, వారి జీవనాధారాన్ని దెబ్బతీయకుండా ప్రభుత్వం, అటవీ శాఖ అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని వారు డిమాండ్ చేశారు. పేద రైతులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి సురేష్, జిల్లా నాయకులు శ్రీకాంత్, కన్నాపూర్ గ్రామ రైతులు బిక్షపతి, అశోక్, నర్సింహులు ,మధు ,రమేష్, రాజు, నరేష్ ,హరిత తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి

-అర్హులైన ఓటర్లకు నవంబర్ 21 వరకు అవకాశం..

-పట్టభద్రుల ఓటరు నమోదుపై అధికారుల సూచనలు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 11,(తెలంగాణ పత్రిక)

రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల నియోజకవర్గంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఓటర్ల జాబితాలో గైర్హాజరు, వలస వెళ్లిన, మరణించిన, ద్వంద్వ నమోదులో ఉన్న ఓటర్ల వివరాలతో పాటు పట్టభద్రుల శాసనమండలి ఓటరు నమోదు అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అధికారులు అవగాహన కల్పించారు. చేవెళ్ల డివిజనల్ పరిపాలన అధికారి ప్రభుదాస్, తహసీల్దార్, సహాయ ఓటరు నమోదు అధికారి బి. కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో నియోజకవర్గంలోని ఓటర్ల వివరాలను వెల్లడించారు. చేవెళ్ల నియోజకవర్గ పరిధిలో మొత్తం 55,609 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

మండలాల వారీగా ఓటర్ల సంఖ్య

నవాబుపేట మండలంలో 6,489 మంది, శంకర్‌పల్లి మండలంలో 7,628 మంది, శంకర్‌పల్లి మున్సిపాలిటీలో 5,853 మంది, మొయినాబాద్ మండలంలో 5,390 మంది, మొయినాబాద్



మున్సిపాలిటీలో 8,161 మంది, షాబాద్ మండలంలో 9,534 మంది, చేవెళ్ల మండలంలో 6,035 మంది, చేవెళ్ల మున్సిపాలిటీలో 6,519 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు వివరించారు.

ఓటు హక్కు పునరుద్ధరణకు నవంబర్ 21 వరకు గడువు

గతంలో వివిధ కారణాలతో గణన పత్రాలు సమర్పించలేకపోయినప్పటికీ, వాస్తవంగా జీవించి ఉండి సంబంధిత చిరునామాల్లో నివసిస్తున్న అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును తిరిగి పొందేందుకు నవంబర్ 21, 2026 వరకు అవకాశం కల్పించినట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ కోసం కొత్తగా ఫారం-6 సమర్పించాల్సిన అవసరం లేదని తెలిపారు. గతంలో జారీ చేసిన గణన పత్రాన్ని పూర్తిచేసి, అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో పాటు అనుబంధం-8 (చిరునామా మారని వారు), అనుబంధం-సి (చిరునామా మారిన వారు) సమర్పించాలని సూచించారు.పూర్తిచేసిన పత్రాలను సంబంధిత బూత్ స్థాయి అధికారి, సహాయ ఓటరు నమోదు అధికారి లేదా ఓటరు నమోదు అధికారి కార్యాలయంలో అందజేయవచ్చని తెలిపారు. అంతర్జాలం ద్వారా కూడా ఈ ప్రక్రియను పూర్తి చేసుకునే అవకాశం ఉందని వెల్లడించారు.

పట్టభద్రుల ఓటర్లకు కీలక సూచన

మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గానికి సంబంధించి ఓటర్ల నమోదు ప్రక్రియపై అధికారులు ప్రత్యేక సూచనలు చేశారు. పట్టభద్రుల ఓటర్ల జాబితాను కొత్తగా రూపొందిస్తున్నందున గతంలో జాబితాలో పేర్లు ఉన్నవారు సైతం తిరిగి కొత్తగా ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవడం తప్పనిసరి అని స్పష్టం చేశారు.

అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అధికారులు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొందేలా సహకరించాలని కోరారు. ఓటర్ల నమోదు, జాబితా సవరణకు సంబంధించిన సందేహాలు, సమస్యల పరిష్కారానికి ఎన్నికల అధికారులను సంప్రదించాలని తెలిపారు. అలాగే ఓటర్లకు అవసరమైన సమాచారం, సహాయం కోసం ఎన్నికల సంఘం ఉచిత సహాయవాణి 1950 నంబర్‌ను సంప్రదించవచ్చని అధికారులు సూచించారు.

మహా పాదయాత్రను విజయవంతం చేయాలి ::: బిజెపి

కరీంనగర్ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)

కరీంనగర్ పట్టణంలో శ్రీ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 18 వ తేదీన తలపెట్టిన లక్ష మందితో మహాపాద యాత్రను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నబోయిన ఓదెలు పిలుపునిచ్చారు బుధవారం కరీంనగర్ మండలంలోని జూబ్లీ నగర్ గ్రామంలో మండల అధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది ఈ సమావేశంలో తను మాట్లాడుతూ దేశ వ్యతిరేక కుట్రలను తిప్పికొట్టేందుకు ప్రజలు పెద్ద ఎత్తున ఈ మహా పాదయాత్రకు తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాసు, అమరేందర్, పాల్గొన్నారు



దోమకొండలో ప్రారంభమైన అయ్యప్ప దీక్షలు



కామారెడ్డి ,నవంబర్ 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

దోమకొండ మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో బుధవారం 32 మంది భక్తులు అయ్యప్ప దీక్షలను చేపట్టారు. 41 రోజు వరకు దీక్షలో వారు ఉంటారు. అయ్యప్ప దీక్షపరులు 41 రోజు మూసే నాటికి ఒకసారి శబరిమల లోని అయ్యప్ప ఆలయాన్ని దర్శించుకుంటారు ఆ సందర్భంగా ఆయన ప్రతిత్యం దర్శించుకుంటూ పూజలు చేస్తారు. అయ్యప్ప దీక్ష తీసుకున్న వారిలో అయ్యప్ప దేవాలయ కమిటీ ప్రతినిధులు ఆయా గ్రామాల భక్తులు ఉన్నారు.

విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యం

-మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

-ఎనగందుల మనీష్ కుమార్, ప్రధానోపాధ్యాయుడు

-నర్మెట్ట ప్రాథమిక పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవం



సంగుపూరు, నవంబరు 11(తెలంగాణ పత్రిక):

విద్య ద్వారానే సమాజంలో సమానత్వం, అభివృద్ధి, సామాజిక చైతన్యం సాధ్యం అవుతాయని నర్మెట్ట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎనగందుల మనీష్ కుమార్ తెలిపారు. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందించాలన్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం సిద్దిపేట జిల్లా సంగుపూరు మండలం నర్మెట్ట ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ విద్యారంగ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు విద్యను చేరువ చేయడంతోపాటు, విద్య ద్వారా సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన విశేషంగా కృషి చేశారని తెలిపారు. విద్య అనేది కొందరికే పరిమితం కాకుండా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలన్న ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. సౌదీ అరేబియాలోని మక్కాలో 1888 నవంబర్ 11వ తేదీన జన్మించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ అనంతరం భారతదేశానికి వచ్చి స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. మహాత్మా గాంధీతో కలిసి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటం సాగించారని చెప్పారు. దేశ స్వాతంత్ర్యం కోసం జైలు జీవితాన్ని అనుభవించారని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి విద్యారంగ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని వివరించారు. ఆయన జయంతిని నవంబర్ 11వ తేదీన దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన జీవిత విశేషాలను, స్వాతంత్ర్య ఉద్యమంలో చేసిన పోరాటాన్ని, విద్యారంగానికి అందించిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తహసీన్ సుల్తానా, ఎం.డి. హర్షద్, సునీత, లలిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

నూతన పాలక వర్గం ఏర్పాటు తర్వాత చేపట్టిన పనుల వివరాలు తెలపండి

-మున్సిపల్ బిజెపి కౌన్సిలర్ల వినతి

కామారెడ్డి, నవంబర్ 11,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి మున్సిపాలిటీ వాళ్ళకవర్గం ఏర్పాటు అనంతరం ఇప్పటివరకు మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు తెలపాలని కోరుతూ మున్సిపల్ బిజెపి కౌన్సిలర్లు బుధవారం కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్ లు మాట్లాడుతూ నూతన పాలక వర్గం ఏర్పాటు అయిన తర్వాత ఇప్పటి వరకు మున్సిపల్ సర్వసభ్య సమావేశాలలో చేసిన తీర్మానాలలో ఎన్ని పనులకు టెండర్లు పిలిచారు, ఎన్ని పనులు పూర్తి అయ్యాయి, ఎన్ని పనులు ఇన్ ప్రోగ్రెస్ లో ఉన్నాయి, ఎన్ని పనులు ప్రారంభం కావల్సి ఉంది, వాటికి ఎంత ఖర్చు అయ్యింది ఏ నిధుల నుండి ఖర్చు చేశారు, ఏ విభాగానికి ఎంత ఖర్చు చేశారు. తదితర వివరాలు పూర్తి సమాచారం తెలియజేయాలని మున్సిపల్ కమిషన పర్వతాలు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. అలాగే పట్టణంలోని పారిశుధ్య సమస్య, పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాబోయే వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుండే త్రాగు నీటి సమస్య రాకుండా చర్యలు తిసుకోవాలని అన్నారు.

ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు గారికి ఆశా వర్కర్ల వినతిపత్రం



(తెలంగాణ పత్రిక)11/11/26 జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి

డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మెకు హెచ్చరిక జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అలంపూర్ చౌరస్తా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు గారిని ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ప్రతినిధులు కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ మేరకు సమ్మె నోటీసుతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే గారికి అందజేశారు. ఆశా వర్కర్లకు నెలకు రూ. 18 వేల ఫిక్స్డ్ వేత నం, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, రూ. 50 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, రూ. 5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్, సెలవుల సౌకర్యాలు కల్పించాలని కోరారు. రెండో పీఆర్సీ ప్రకారం రూ. 30 వేల కనీస వేతనం, డీఏలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. తమ న్యాయమైన డిమా ండ్లను డిసెంబర్ 15లోగా పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె చేపడతామని యూనియన్ నాయకులు హెచ్చరించారు. ఈ సందర్భ ంగా ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు గారు ఆశా వర్క ర్ల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఖాతాదారుల విశ్వాసమే బ్యాంకు అభివృద్ధికి బలం

-నంగునూరు యూనియన్ బ్యాంకులో

ఘనంగా 108వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

నంగునూరు, నవంబరు 11(తెలంగాణ పత్రిక):



దేశ ఆర్థిక ప్రగతిలో ప్రభుత్వ రంగ బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయని, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు బ్యాంకింగ్ సేవలను చేరువ చేయడంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశేష కృషి చేస్తోందని బ్యాంక్ మేనేజర్ గౌరవ్ అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో బుధవారం నిర్వహించిన బ్యాంకు 108వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం మేనేజర్ మాట్లాడుతూ.. సామాన్యులు, రైతులు, చిరు వ్యాపారులు, మహిళలు, యువతతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు బ్యాంకు అనేక రకాల ఆర్థిక సేవలను అందిస్తోందని తెలిపారు. పొదుపు ఖాతాలు, ఫిక్స్డ్ డిపాజిట్లు, రుణ సదుపాయాలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు తదితర వాటి ద్వారా ఖాతాదారుల ఆర్థిక అవసరాలను తీర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. బ్యాంకింగ్ సేవలు కేవలం నగదు లావాదేవీలకే పరిమితం కాకుండా ప్రజల ఆర్థిక స్వావలంబనకు, వ్యాపార అభివృద్ధికి, వ్యవసాయ రంగ ప్రగతికి దోహదపడుతున్నాయని వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు బ్యాంకింగ్ సేవలపై అవగాహన పెంచుకొని, ప్రభుత్వం అందిస్తున్న వివిధ ఆర్థిక పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఖాతాదారులు తమ పొదుపు అలవాట్లను పెంపొందించుకోవడంతోపాటు బ్యాంకు అందించే వివిధ రుణ, బీమా, డిజిటల్ సేవలను అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని కోరారు. ఆర్థిక లావాదేవీల విషయంలో అప్రమత్తంగా ఉంటూ సైబర్ మోసాల పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు. 108 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో యూనియన్ బ్యాంక్ ప్రజలకు అందిస్తున్న సేవలు, ఖాతాదారులతో ఏర్పడిన విశ్వాసపూర్వక సంబంధాలు బ్యాంకు అభివృద్ధికి ప్రధాన బలమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ మరింత మెరుగైన, వేగవంతమైన బ్యాంకింగ్ సేవలను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొని వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.

జీడిఆర్ ఆసుపత్రిలో ఎన్ఈహెచ్ఎస్ సేవలు

-కృష్ణ నర్సింగ్ హోమ్ ఎండి అనిల్ కుమార్ జాదవ్

ముధోల్:11నవంబర్(తెలంగాణ పత్రిక)



బైంసా పట్టణంలోని జీడిఆర్ ఆసుపత్రిలో ఎన్ ఈహెచ్ఎస్(న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీం) సేవలు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కృష్ణ నర్సింగ్ హోమ్ (జిడిఆర్) ఎండి డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు అన్ని రకాల సేవలను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రము ఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ దీపా జాదవ్ ఎన్ ఈ హెచ్ ఎస్ కార్డు కలిగిన మహిళలకు ఉచితంగా డెలివరీలు , గర్భసంచికి సంబంధించిన శస్త్ర చికిత్సలు చేస్తారని తెలిపారు. డాక్టర్ సుమల ఎండి చేత గుండె సంబంధిత వ్యాధులకు, పక్షవాతము, విష జ్వరాలు మొదలైన వాటికి చికిత్స లభిస్తుందని తెలిపారు. డాక్టర్ పవన్ కుమార్ ఎమ్మెస్ ఆధ్వర్యంలో అన్ని రకాల శస్త్ర చికిత్సలు ఉచితంగా లభిస్తాయని తెలిపారు. డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ నవజాత శిశువులకు, పిల్లలకు మెరుగైన వైద్య సేవలు కూడా ఆసుపత్రిలో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకే చోట అన్ని రకాల ఎన్ ఈ హెచ్ స్ సేవలు కృష్ణా నర్సింగ్ హోమ్ లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని కోరారు

ప్రజలకు మేలు జరిగేలా భూముల రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలి







-నవంబర్ నెలాఖరులోగా ప్రతి జిల్లాలో తొలి విడత రీసర్వే లక్ష్యాన్ని పూర్తి చేయాలి

-రీసర్వేలో నాణ్యతకు ప్రాధాన్యత.. తొందర పాటుతో తప్పులకు తావివ్వకూడదు

-మండలాల వారీగా ప్రత్యేక సర్వే బృందాలను ఏర్పాటు

-లైసెన్స్డ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలి

-రీసర్వేలో అవకతవకలకు పాల్పడితే సస్పెన్షన్తో పాటు క్రిమినల్ కేసులు నమోదు

-భూముల రీసర్వే ప్రక్రియపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినరాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)

రాష్ట్రంలో భూముల రీసర్వే ప్రక్రియను ప్రజలకు మేలు జరిగేలా, సానుకూల వాతావరణంలో పకడ్బం దీగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రీసర్వేలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, తొందర పాటుతో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.బుధవారం హైదరా బాద్ నుంచి రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో భూముల రీసర్వే ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అదనపు కలెక్టర్ బి శ్రీరాములు తో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, భూముల రీసర్వే ప్రక్రియపై ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహి ంచామని, ఉమ్మడి జిల్లాలలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ జిల్లా స్థాయి నుంచి మండల స్థాయి వరకు రెవెన్యూ అంశాలపై సమీక్షలు నిర్వహించామని తెలిపారు. రీసర్వే ఫలితాలు క్షేత్రస్థాయిలో ఎలా ఉన్నాయో తెలుసుకునేందుకు గ్రౌండ్ రిపోర్టులను సేకరి స్తున్నామని పేర్కొన్నారు. రీసర్వే సందర్భంగా ఎదుర వుతున్న సమస్యలు, లోపాలు, వాటి పరిష్కార మార్గాలపై సమగ్రంగా చర్చిస్తున్నామని తెలిపారు. రీసర్వే ఎస్ఓపీని పకడ్బందీగా అమలు చేయాలి భూముల రీసర్వేకు సంబంధించి రూపొందించిన ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్ఓపీ)ను అధికా రులు పక్కాగా అమలు చేయాలని మంత్రి సూచిం చారు. క్షేత్రస్థాయి నివేదికల ఆధారంగా అవసరమైన మార్పులు, సవరణలు చేపట్టాలని తెలిపారు. కేవలం ఉన్నతాధికారులను సంతృప్తిపరిచే నివేదికలు కాకుండా క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను ప్రతిబిం బించేలా నివేదికలు ఉండాలని స్పష్టం చేశారు. నవంబర్ నెలాఖరులోగా ప్రతి జిల్లాలో తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాలతో పాటు నక్షా లేని గ్రామాల్లో రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. రీసర్వే పనుల్లో అధికారులు పూర్తి బాధ్యతతో, చిత్తశుద్ధితో వ్యవహరి ంచాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.

మండలాల వారీగా సర్వే బృందాల ఏర్పాటు

ప్రతి మండలంలో రీసర్వే కోసం అవసరమైన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశిం చారు. అందుబాటులో ఉన్న లైసెన్స్డ్ సర్వేయర్ల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకో వాలని సూచించారు. రీసర్వే పనులను వేగవంతం చేసేం దుకు సర్వే బృందాల సంఖ్యను పెంచాలని తెలిపారు. రాబోయే ఏడాదిన్నర కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో భూముల రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ మేరకు జిల్లా కలెక్టర్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించు కోవాలని ఆదేశించారు.

రీసర్వేలో పారదర్శకత, నాణ్యత తప్పనిసరి

రీసర్వే జరిగే సమయంలో సంబంధిత గ్రామాల రైతులకు ముందుగానే సమాచారం అందించాలని, స్థానిక రైతుల సమక్షంలోనే సర్వే ప్రక్రియ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచిం చారు. రైతులకు ముందస్తుగా నోటీసులు జారీ చేయడంతో పాటు అవసరమైన కౌన్సెలింగ్ నిర్వహిం చాలని తెలిపారు.సర్వే నివేదికల పై అభ్యంతరాలు ఎలా సమర్పించాలి, ఎక్కడ సమర్పించాలి, ఏ విధం గా పరిష్కరించబడతాయి అనే అంశాలపై ప్రజలకు ముందుగానే అవగాహన కల్పించాలని ఆదేశించారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో సర్వే వివరాలను ప్రజలకు తెలియజేస్తూ దండోరా వేయించాలని, ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించేందుకు అవకా శం కల్పించాలని తెలిపారు.ప్రజలకు రీసర్వే వివరాలు పూర్తిస్థాయిలో తెలియజేయాలని, వచ్చిన అభ్యంత రాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించా రు. రీసర్వే పూర్తయిన ప్రాంతాల్లో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను క్యూఆర్ కోడ్తో అందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో భూముల సర్వే వివరాలు, రికార్డులు కచ్చితత్వంతో ఉండేలా అధికా రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

అసైన్డ్ భూముల పట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

అసైన్డ్ భూములకు సంబంధించి పట్టాలు అసలైనవా, నకిలీవా అనే అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని మంత్రి సూచించారు. పట్టా పొందిన వ్యక్తులే ప్రస్తుతం ఆ భూములపై ఆధీనంలో ఉన్నారా లేదా అనే విషయాన్ని నిర్ధారించాలని తెలిపారు. గతంలో ఒకరికి పట్టా ఇచ్చినప్పటికీ ప్రస్తుతం మరొకరు భూమిని అనుభవిస్తున్నట్లయితే, ప్రస్తుత అనుభవదా రుడు అర్హుడా కాదా అనే అంశాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించాలని ఆదేశించారు.పట్టాలో పేర్కొ న్న విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో ఉన్న భూమి విస్తీర్ణానికి మధ్య తేడాలు ఉన్నాయా అనే విషయాన్ని కూడా క్షేత్రస్థాయిలో సరిచూసుకోవాలని తెలిపారు. సాగునీ టి చెరువులు, రహదారులు, కుంటలు, ఇతర అభివృద్ధి పనుల కోసం గతంలో భూసేకరణ చేసిన భూములకు సంబంధించిన సర్వే నంబర్లలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని మంత్రి అధికా రులను ఆదేశించారు. రీసర్వే ప్రక్రియలో ఎలాంటి సమస్యలు పెండింగ్లో ఉండకుండా అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించాలని సూచిం చారు. రీసర్వేలో ఏ అధికారి అయినా అక్రమాలకు, అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుం టామని, సస్పెన్షన్తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మంత్రి హెచ్చరించారు. ప్రజలకు భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా, రీసర్వే ప్రక్రియను నాణ్యతతో, పారదర్శకంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓ లు గంగయ్య,సురేష్,సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

కల్వకుర్తిలో డిటిసిపి అప్రూవల్‌తో 'బీఎస్ గోల్డెన్ హోమ్స్' వెంచర్ బ్రోచర్ ను ఓపెన్ చేసిన బిఎస్ ఇన్ఫ్రా సంస్థ

-అన్ని వసతులతో కూడిన ప్రీమియం రెసిడెన్షియల్ లేఅవుట్.. భవిష్యత్తు పెట్టుబడికి అనువైన ప్రాంతంలి

తెలంగాణ పత్రిక కల్వకుర్తి:





నాగర్కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో యాదాద్రి ఓమ్స్ ఫేస్ 1 , ఫేస్ టు లో సిబిఎం కాలేజ్ ఎదురుగా బిఎస్ ఇన్ఫ్రా డెవలపర్స్ ఆధ్వర్యంలో 'బీఎస్ గోల్డెన్ హోమ్స్' పేరుతో డిటిసిపి అప్రూవల్ పొందిన ప్రీమియం రెసిడెన్షియల్ వెంచర్ను ఏర్పాటు చేశారు. సుమారు 4.05 ఎకరాల విస్తీర్ణంలో రూపొందించిన ఈ లేఅవుట్లో ఆధునిక సౌకర్యాలతో పాటు నివాస గృహాల నిర్మాణానికి అనువుగా ప్లాట్లను ఏర్పాటు చేసినట్లు సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.ఈ వెంచర్లో 60, 40, 30 అడుగుల వెడల్పుతో అంతర్గత సీసీ రోడ్లు, 100 శాతం వాస్తు ప్రకారం ప్లాట్ల విభజన, 24 గంటల భద్రత, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సౌకర్యం, పార్క్, నీటి వసతి, మొక్కల పెంపకం, ప్రీకాస్ట్ వాల్ వంటి సదుపాయాలు కల్పించినట్లు బ్రోచర్లో పేర్కొన్నారు. స్పష్టమైన లేఅవుట్తో పాటు నిర్మాణాలకు సిద్ధంగా ఉండే విధంగా వెంచర్ను అభివృద్ధి చేసినట్లు సంస్థ తెలిపింది. అలాగే రవాణా సౌకర్యాలకు అనుసంధానం గా కల్వకుర్తి పట్టణ పరిధిలో ఉండటంతో పాటు జాతీయ రహదారులకు అనుసంధానంగా ఈ వెంచర్ ఉందని సంస్థ వెల్లడించింది. చీఎ-167, చీఎ-167ఖ, చీఎ-765 రహదారులకు సమీపంలో ఉండటంతో జడ్చర్ల, కోదాడ ప్రాంతాలకు రాకపోకలు సులభంగా ఉంటాయని పేర్కొంది. అలాగే ఆర్ఆర్ఆర్కు సుమారు 15 నిమిషాలు, కడ్తాల్ పిరమిడ్కు 30 నిమిషాలు, ఔటర్ రింగ్ రోడ్డుకు 50 నిమిషాలు, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి 60 నిమిషాలు, హైదరాబాద్కు 80 నిమిషాలు, శ్రీశైలానికి 130 నిమిషాల ప్రయాణ సమయం ఉంటుందని బ్రోచర్లో వివరించారు. మరియు కల్వకుర్తి ప్రాంతంలో విద్యాసంస్థలకు సమీపంలో ప్రశాంతమైన నివాస ప్రాంతంగా ఈ వెంచర్ను తీర్చిదిద్దినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలనుకునే వారికి, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా స్థిరాస్తిలో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి ఈ ప్రాజెక్టు ఒక అవకాశంగా నిలుస్తుందని పేర్కొన్నారు.బిఎస్ ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన బీఎస్ గోల్డెన్ హోమ్స్ పూర్తి వివరాల కోసం సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ ఇన్ఫ్రా డెవలపర్స్ సీఈవో సిహెచ్ బాలు, పిఎఫ్ఓ సుధీర్, మనోహర్, శివ, మార్కెటరులు, కష్టమర్లు పాల్గొన్నారు.

గుండాల గ్రామంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కాలే యాదయ్య శ్రీకారం

-రూ.36 లక్షలతో భూగర్భ మురుగునీటి కాలువలు, ఎత్తైన విద్యుత్ దీపాల ఏర్పాటు..

-నూతన రేషన్ దుకాణం ప్రారంభించిన ఎమ్మెల్యే

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 11,(తెలంగాణ పత్రిక)



గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం గుండాల గ్రామంలో వివిధ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థను, రూ.6 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఎత్తైన విద్యుత్ దీపాలను ప్రారంభించారు. అంతేకాకుండా గ్రామ ప్రజలకు ప్రజాపంపిణీ సరుకులు సులభంగా అందుబాటులో ఉండేలా నూతనంగా మంజూరైన రేషన్ దుకాణాన్ని కూడా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన జీవన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. గుండాల గ్రామంలో మిగిలిన అవసరమైన అభివృద్ధి పనులను కూడా దశలవారీగా చేపట్టి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులు అందుబాటులోకి రావడంతో గ్రామంలో పారిశుధ్యం, రాత్రివేళల్లో వెలుగులు, ప్రజలకు రేషన్ సరుకుల పంపిణీ వంటి అంశాల్లో మరింత సౌకర్యం కలగనుంది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మద్యం మాఫియా పై పోలీసుల ఉక్కు పాదం

-అక్రమ మద్యం తయారుచేసిన అమ్మిన చట్టపరమైన చర్యలు తప్పవు

-వెంకటాపురం సిఐ. ముత్యం రమేష్ హెచ్చరిక

వెంకటాపురం(నూగురు)నవంబర్ 11::తెలంగాణ పత్రిక ::

గుడుంబా తయారీ స్థావరాలపై వెంకటాపురం పోలీసుల ఉక్కుపాదం -- బుధవారం తెల్లవారుజామున 21,800 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం, 102 లీటర్ల గుడుంబా స్వాధీనం ములుగు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ఏటూరునాగారం ఏ ఎస్ పి. పర్యవేక్షణలో వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ అటవీ ప్రాంతాల్లో అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్న స్థావరాలపై వెంకటాపురం పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. బుధవారం.నిర్వహించిన దాడుల వివరాలు: ఆలుబాక గ్రామపంచాయతీ పరిధిలోని ముత్తారం గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో నిల్వ ఉంచిన 25 డ్రమ్ముల్లో సుమారు 5,000 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 30 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. బోదాపురం గ్రామపంచాయతీ పరిధిలోని సీతారాంపురం గ్రామ శివారులో 52 డ్రమ్ముల్లో నిల్వ ఉంచిన సుమారు



10,800 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 40 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. బోదాపురం గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో నిల్వ ఉంచిన 28 డ్రమ్ముల్లో సుమారు 6,000 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 32 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం ఆకస్మిక నిర్వహించిన దాడుల్లో మొత్తం 105 డ్రమ్ముల్లో నిల్వ ఉంచిన 21,800 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 102 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా తయారీలో పాల్గొన్న 8 మందిని అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేశారు.

గత వారం రోజులుగా నిర్వహించిన వరుస దాడుల వివరాలు:

వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ అటవీ ప్రాంతాల్లో గత వారం రోజులుగా అక్రమ గుడుంబా తయారీ స్థావరాలపై పోలీసులు విస్తృతంగా వరుస దాడులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం మొత్తం నిర్వహించిన దాడులతో కలిపి ఇప్పటివరకు మొత్తం 35,900 లీటర్ల బెల్లం పానకాన్ని (జాగరీ వాష్) ధ్వంసం చేసి, 182 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన మొత్తం 22 మందిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఈ దాడుల్లో వెంకటాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ముత్యం రమేష్ , వెంకటాపురం ఎస్ఐలు కె. తిరుపతిరావు, తిరుపతిరెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు ఆలుబాక సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. అక్రమ మద్యం తయారీ, నిల్వ, విక్రయాలు మరియు రవాణాకు పాల్పడే వారిపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వెంకటాపురం పోలీసులు హెచ్చరించారు.

నంబర్ ప్లేట్లు లేకుండ విరుద్ధంగా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవు

-జగిత్యాల టౌన్ సిఐ కరుణాకర్ వాహనదారులకు హెచ్చరిక



జగిత్యాల టౌన్, నవంబర్ 11 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని నంబర్ ప్లేట్స్ లేని వాహనాలు నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నలిపితే చట్టపరమైన చర్యలు తప్పవని వాహనదారులకు పట్టణ సీఐ కరుణాకర్ హెచ్చరించారు. నంబర్ ప్లేట్స్ ఏర్పాటు చేసుకున్న వాహనాలపై జగిత్యాల ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. జిల్లా అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల డీఎస్పీ పురుషోత్తం రెడ్డి సూచనల ప్రకారం జగిత్యాల పట్టణ సీఐ పి. కరుణాకర్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐ మరియు సిబ్బందితో కలిసి జగిత్యాల పట్టణంలో ప్రత్యేక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా నంబర్ ప్లేట్లు లేకుండ తిరుగుతున్న వాహనాలు అలాగే మోటార్ వాహనాల చట్ట నిబంధనలకు విరుద్ధంగా నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకున్న వాహనాలను గుర్తించి మొత్తం 150 వాహనాలను అదుపులోకి తీసుకొని నిబంధనల ప్రకారం జరిమానాలు విధించడం జరిగిందని సీఐ తెలిపారు. అనంతరం వాహన యజమానులకు సరైన ప్రామాణిక నంబర్ ప్లేట్లను ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించి కౌన్సెలింగ్ నిర్వహించారు. పోలీసుల సూచనల మేరకు వాహన యజమానులు స్వచ్ఛందంగా తమ వాహనాలకు ముందు వెనుక వైపులా నిబంధనలకు అనుగుణంగా కొత్త నంబర్ ప్లేట్లను ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల పట్టణ సీఐ పి. కరుణాకర్ మాట్లాడుతూ ప్రతి వాహనానికి తప్పనిసరిగా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సీఐ కోరారు. ఈ ప్రత్యేక తనిఖీ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై బోదాసు మల్లేష్ ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో వినతి పత్రం

-ఐటీడీఏ పాఠశాలలకు ఉపాధ్యాయులను నియమించాలి

వెంకటాపురం. (నూగురు)నవంబర్11:తెలంగాణ పత్రిక ::

ఐ టీ డి ఏ ఏటూర్ నాగారం డిడి ని ఆదివాసి సంక్షేమ పరిషత్ బృందం కలిసి వెంకటాపురం మండలం బోదా పురం గ్రామం జీపీస్ స్కూల్లో 42 మంది విద్యార్థులకు ఉంటే ఒకే టీచర్ ఉన్నారు అక్కడ ఇంకో టీచర్ నియమించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది . అనంతరం ఆదివాసి సంక్షేమ పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉ యిక శంకర్. మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఐటిడిఏ పరిధిలో ఉన్న ఆశ్రమ హై స్కూల్ జీపీస్ స్కూల్లో ఉపాధ్యాయులు లేక కొన్ని జీపీస్.స్కూలు మూసివేసిన స్కూల్ ఎన్నో ఉన్నాయి ఆదివాసుల కోసం ఎన్నో స్కూల్ ఏర్పాటు చేస్తూ విద్య పరంగా చదువుకోవడానికి ఎన్నో సౌకర్యాలు కల్పిస్తూ మని కల్లబొల్లి మాటలు చెబుతూ సవితి ప్రేమగా చూపిస్తూ చదువు పై నిర్లక్ష్యం చేస్తూ చదువుకు ఆదివాసి విద్యార్థులను దూరం చేస్తున్న పాలక ప్రభుత్వాలు పై ఉ యిక శంకర్ ఆగ్రహం చేశారు బోధపురం జీపీస్ స్కూల్లో వెంటనే శో రవ తీసుకొని ఒక టీచర్ ను



నియమించాలని ప్రభుత్వాన్ని ఉయిక శంకర్ డిమాండ్ చేశారు అలాగే ప్రతి జీపీస్.స్కూల్లో సింగిల్ టీచర్ ఉన్న దగ్గర ఇంకో టీచర్ ను నియమించాలని లేకపోతే ఐటీడీఏ ముందు ధర్నాచేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు బోధపురం జీపీస్.స్కూలు కి పాత బిల్డింగ్ కూలిపోయే ప్రమాదం ఉంది వర్షాకాలంలో పిల్లలు కూర్చొని చదువుకోవడానికి వీళ్లు లేకుండా వర్షం వలన కురుస్తుంది కాబట్టి కొత్త బిల్డింగ్ నిర్మించాలని కూడా డిడి. నీ అడగడం జరిగింది జీపీస్.స్కూల్లో పనులు ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ద్వారా టీచర్ ఫోటో దిగి పే సెంటర్ హెచ్ ఎం గారి లాగిన్ కి పంపించాలి అదేవిధంగా వీణవీ యాప్ ద్వారా ఎ+ స్కూల్ ఎడ్యుకేషన్ ఎంతమంది విద్యార్థులు స్కూలుకు హాజరయ్యారు (అటెండెన్స్) వారి వివరాలు రిపోర్టు పంపించాలి విద్యార్థుల తో టీచర్ ప్రేర్ చేయిస్తున్న ఫోటో తీసి పై అధికారుల కు యాప్ ద్వారా పంపించాలి ఫోన్ సిగ్నల్ లేకపోతే ఆ సమయం అంత ఇక్కడే టీచర్ సమయం గడిసి పోతుంటే విద్యార్థులకు స్కూల్లో ఒక టీచరు ఉన్న అతను ఇంకెప్పుడు విద్యార్థులకు చదువు చెప్పగలరు . ఇలా అదనపు పనులు ఉండటం వలన జిపిఎన్.స్కూల్లో సింగిల్ టీచర్ ఉన్న విద్యార్థులకు చదువు ఎలా చెప్పగలరని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా పాలక ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ డీఎస్సీ నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఉయిక శంకర్ డిమాండ్ చేశారు. డిడి ని కలిసిన బృందంలోఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు కనితి శేషారావు జిల్లా కార్యదర్శి సోడి శరత్ కుమార్ ఉప సర్పంచ్ తెల్లం ఆనంద్ కుమార్ కోర్సా నాగేంద్ర బాబు సబ్కా సాయికుమార్ పూజారి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. కనితి శేషారావు ములుగు జిల్లా అధ్యక్షులు ఆదివాసి సంక్షేమ పరిషత్

ప్రజలకు మేలు జరిగేలా భూముల రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలి

-- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

కామారెడ్డి, నవంబర్ 11, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నవంబర్ నెలాఖరులోగా అన్ని జిల్లాలో తొలి విడత రీసర్వే లక్ష్యాన్ని పూర్తి చేయాలి రీసర్వేలో నాణ్యతకు ప్రాధాన్యతతొందర పాటుతో తప్పులకు తావివ్వకూడదు మండలాల వారీగా ప్రత్యేక సర్వే బృందాలను ఏర్పాటు లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలి రీసర్వేలో అవకతవకలకు పాల్పడితే సస్పెన్షన్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు భూముల రీసర్వే ప్రక్రియపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్రంలో భూముల రీసర్వే ప్రక్రియను ప్రజలకు మేలు జరిగేలా, సానుకూల వాతావరణంలో పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రీసర్వేలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, తొందరపాటుతో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో భూముల రీసర్వే ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి సమీక్ష నిర్వహించారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ విక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి తో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, భూముల రీసర్వే ప్రక్రియపై ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించామని, ఉమ్మడి జిల్లాలలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ జిల్లా స్థాయి నుంచి మండల స్థాయి వరకు రెవెన్యూ అంశాలపై సమీక్షలు నిర్వహించామని తెలిపారు. రీసర్వే ఫలితాలు క్షేత్రస్థాయిలో ఎలా ఉన్నాయో తెలుసుకునేందుకు గ్రౌండ్ రిపోర్టులను సేకరిస్తున్నామని పేర్కొన్నారు. రీసర్వే సందర్భంగా ఎదురవుతున్న సమస్యలు, లోపాలు, వాటి పరిష్కార మార్గాలపై సమగ్రంగా చర్చిస్తున్నామని తెలిపారు. రీసర్వే



ఎస్ఓపీని పకడ్బందీగా అమలు చేయాలి భూముల రీసర్వేకు సంబంధించి రూపొందించిన ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్ఓపీ)ను అధికారులు పక్కాగా అమలు చేయాలని మంత్రి సూచించారు. క్షేత్రస్థాయి నివేదికల ఆధారంగా అవసరమైన మార్పులు, సవరణలు చేపట్టాలని తెలిపారు. కేవలం ఉన్నతాధికారులను సంతృప్తిపరిచే నివేదికలు కాకుండా క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా నివేదికలు ఉండాలని స్పష్టం చేశారు. నవంబర్ నెలాఖరులోగా ప్రతి జిల్లాలో తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాలతో పాటు నక్షా లేని గ్రామాల్లో రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. రీసర్వే పనుల్లో అధికారులు పూర్తి బాధ్యతతో, చిత్తశుద్ధితో వ్యవహరించాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. మండలాల వారీగా సర్వే బృందాల ఏర్పాటు ప్రతి మండలంలో రీసర్వే కోసం అవసరమైన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. అందుబాటులో ఉన్న లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. రీసర్వే పనులను వేగవంతం చేసేందుకు సర్వే బృందాల సంఖ్యను పెంచాలని తెలిపారు. రాబోయే ఏడాదిన్నర కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో భూముల రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ మేరకు జిల్లా కలెక్టర్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు.

రీసర్వేలో పారదర్శకత, నాణ్యత తప్పనిసరి

రీసర్వే జరిగే సమయంలో సంబంధిత గ్రామాల రైతులకు ముందుగానే సమాచారం అందించాలని, స్థానిక రైతుల సమక్షంలోనే సర్వే ప్రక్రియ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రైతులకు ముందస్తుగా నోటీసులు జారీ చేయడంతో పాటు అవసరమైన కౌన్సెలింగ్ నిర్వహించాలని తెలిపారు. సర్వే నివేదికల పై అభ్యంతరాలు ఎలా సమర్పించాలి, ఎక్కడ సమర్పించాలి, ఏ విధంగా పరిష్కరించబడతాయి అనే అంశాలపై ప్రజలకు ముందుగానే అవగాహన కల్పించాలని ఆదేశించారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో సర్వే వివరాలను ప్రజలకు తెలియజేస్తూ దండోరా వేయించాలని, ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించేందుకు అవకాశం కల్పించాలని తెలిపారు. ప్రజలకు రీసర్వే వివరాలు పూర్తిస్థాయిలో తెలియజేయాలని, వచ్చిన అభ్యంతరాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.

రీసర్వే పూర్తయిన ప్రాంతాల్లో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను క్యూఆర్ కోడ్‌తో అందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో భూముల సర్వే వివరాలు, రికార్డులు కచ్చితత్వంతో ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

అసైన్డ్ భూముల పట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

అసైన్డ్ భూములకు సంబంధించి పట్టాలు అసలైనవా, నకిలీవా అనే అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని మంత్రి సూచించారు. పట్టా పొందిన వ్యక్తులే ప్రస్తుతం ఆ భూములపై ఆధీనంలో ఉన్నారా లేదా అనే విషయాన్ని నిర్ధారించాలని తెలిపారు. గతంలో ఒకరికి పట్టా ఇచ్చినప్పటికీ ప్రస్తుతం మరొకరు భూమిని అనుభవిస్తున్నట్లయితే, ప్రస్తుత అనుభవదారుడు అర్హుడా కాదా అనే అంశాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించాలని ఆదేశించారు. పట్టాలో పేర్కొన్న విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో ఉన్న భూమి విస్తీర్ణానికి మధ్య తేడాలు ఉన్నాయా అనే విషయాన్ని కూడా క్షేత్రస్థాయిలో సరిచూసుకోవాలని తెలిపారు. సాగునీటి చెరువులు, రహదారులు, కుంటలు, ఇతర అభివృద్ధి పనుల కోసం గతంలో భూసేకరణ చేసిన భూములకు సంబంధించిన సర్వే నంబర్లలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రీసర్వే ప్రక్రియలో ఎలాంటి సమస్యలు పెండింగ్‌లో ఉండకుండా అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. రీసర్వేలో ఏ అధికారి అయినా అక్రమాలకు, అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, సస్పెన్షన్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మంత్రి హెచ్చరించారు. ప్రజలకు భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా, రీసర్వే ప్రక్రియను నాణ్యతతో, పారదర్శకంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓ లు రవీందర్, ప్రభాకర్, తాసిల్దార్లు సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

